అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సోమవారం 8-1-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 08 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



జమిలి ఎన్నికలు

అప్రజాస్వామికం

ఫెడరలిజం సూత్రాలను ఉల్లంఘిస్తాయి

జమిలి ప్రతిపాదనపై ఉన్నతస్థాయి కమిటీకి సీపీఐ(ఎం) లేఖ

న్యూఢిల్లీ : దేశంపై జమిలి ఎన్నికలను రుద్దేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సీపీఐ(ఎం) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విధానం పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆరోపించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక'పై కేంద్రం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి ఈ మేరకు ఆదివారం ఓ లేఖ రాసింది. కమిటీ కార్యదర్శిని ఉద్దేశిస్తూ రాసిన లేఖలో పలు అంశాలను ప్రస్తావించింది. జమిలి ఎన్నికలపై సీపీఐ(ఎం) సూచనలు కోరుతూ గత సంవత్సరం అక్టోబర్ 18న కమిటీ లేఖ రాసిన విషయం తెలిసిందే.

'ఒకే దేశం...ఒకే ఎన్నిక' విధానాన్ని రుద్దేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై మేము తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాము. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని ఉన్నత స్థాయి కమిటీకి ఇచ్చిన సూచనలు స్పష్టం చేస్తున్నాయి. దాని అమలు పైనే ఇప్పుడు సూచనలు స్వీకరిస్తున్నారు. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం న్యాయపరమైన, పాలనాపరమైన వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అవసరమైన సూచనలు చేయడానికి మాత్రమే కమిటీ పరిమితమైందన్న విషయం అక్టోబర్ 18న మీరు రాసిన లేఖ ద్వారా స్పష్టమైంది. జమిలి ఎన్నికల అంశాన్ని పరిశీలించి, దేశంలో వాటిని నిర్వహించేందుకు సూచనలు చేయడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు న్యాయ శాఖ 2023 సెప్టెంబర్ 2న ఓ తీర్మానం ద్వారా తెలియజేసింది. కమిటీ ఏర్పాటుపై సీపీఐ(ఎం) తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. ఎందుకంటే దాని అజెండాను, గమ్యాన్ని ముందే నిర్ణయించారు' అని ఆ ప్రకటనలో సీపీఐ(ఎం) తెలిపింది.

లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదన వచ్చినప్పటి నుండి సీపీఐ(ఎం) తన వ్యతిరేకతను, ఆందోళనను వ్యక్తం చేస్తూనే ఉన్నదని ఆ లేఖలో పార్టీ గుర్తు చేసింది. 'ఇదే అంశంపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు కోరుతూ లా కమిషన్ రాసిన లేఖపై సీపీఐ(ఎం) 2018 జూలై 4న ఒక నోట్ సమర్పించింది. అందులో వ్యక్తం చేసిన అభిప్రాయానికే మేము ఇప్పటికీ కట్టుబడి ఉన్నాము. అదే పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తోంది. మీ పరిశీలన కోసం ఆ నోట్‌ను ఈ లేఖకు జత చేస్తున్నాము. మా అభిప్రాయం ప్రకారం జమిలి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. భారత రాజ్యాంగం ప్రజల అభీష్టానికి సంబంధించిన ప్రాధాన్యతను నిర్వచించింది. అందులో ఏముందంటే...భారతదేశ ప్రజలమైన మేము ఈ రాజ్యాంగాన్ని అంగీకరిస్తున్నాం. దీనికే కట్టుబడి ఉన్నాము. ప్రజలు తాము ఎన్నుకున్న ప్రతినిధుల ద్వారా తమ సార్వభౌమత్వాన్ని ...13లో



అసమానతల భారతం

- విలాస వస్తువుల కొనుగోలులో సంపన్నులు బిజీ
- కుటుంబ భారాన్ని మోయలేక చతికిలపడుతున్న బడుగులు
- దాన్నే అభివృద్ధి అంటూ మోడీ సర్కారు ప్రగల్భాలు

దేశంలో అత్యంత ఖరీదైన, విలాసవంతమైన గడియారాలను విక్రయించే ఎథోస్ కంపెనీ అమ్మకాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక కాలంలో 44శాతం పెరిగాయి. దాని నికర లాభం ఏకంగా 262శాతంపెరిగిందని బిజినెస్ స్టాండర్డ్ పత్రిక ఇటీవల తెలిపింది. ఈ కంపెనీ ఒమేగా, లికల్టర్, పనెరాయ్, లాంగినెస్, బార్న్ అండ్ మెర్సియర్, టిస్సోట్, రేమండ్ వెయిల్ వంటి గడియారాలను ఉత్పత్తి చేస్తుంది. వీటి ధర ఒక్కోటి లక్షల రూపాయలు పలుకుతుంది. అయితే ఇది నాణానికి ఓ వైపు కన్పిస్తున్న దృశ్యం. మరోవైపు చూస్తే తొలి త్రైమాసిక కాలంలోనే దేశంలో అండర్‌వేర్ అమ్మకాలు పడిపోయాయి. ద్విచక్ర వాహనాల అమ్మకాలు సైతం తగ్గి 2012 స్థాయికి చేరాయి. మరోవైపు బీఎండబ్ల్యూ కార్ల అమ్మకాలు 2022లో 37శాతం పెరిగాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న ప్రపంచ అసమానతల నివేదిక-2022 మన దేశాన్ని 'పేద, అత్యంత అసమానతలున్న దేశం'గా అభివర్ణించింది.

న్యూఢిల్లీ : ఎగువ మధ్య తరగతి ప్రజలు, సంపన్నులు కోవిడ్ కష్టకాలంలో దాచుకున్న సొమ్మును ఇప్పుడు విలాసవంతమైన వస్తువుల కొనుగోలుకు ఖర్చు చేస్తున్నారు. అదే సమయంలో జనాభాలో అత్యధిక భాగం ప్రజలు కోవిడ్ సమయంలో ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. చిన్నా చితకా ఉద్యోగాలు చేసినా చాలీచాలని వేతనాలతో బతుకు భారమైంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం తోడవడంతో వారి జీవితాలు దుర్భరంగా మారాయి. విలాసాల మాట అటుంచి కనీస అవసరాలు సైతం తీర్చుకోలేని దుస్థితిలో మగ్గిపోతున్నారు. దేశంలో పెరిగిపోతున్న అసమాతనతలకు ఈ పరిణామాలు అద్దం పడుతున్నాయి.

ఏ కోణంలో చూసినా...

కోవిడ్ నుండి దేశం ఇంకా పూర్తిగా కోలుకోలేదని చెప్పడానికి అనేక కోణాలు కన్పిస్తాయి. కోవిడ్ అనంతరం స్టాక్ మార్కెట్ లాభాల బాట పట్టింది. అయితే ఆర్థిక వ్యవస్థ కూనారిల్లిపోతోంది. కొద్ది మంది మాత్రం స్టాక్ మార్కెట్‌లోనూ, బాండ్లలోనూ పెట్టుబడి పెట్టి లాభపడ్డారు. ఇక రెండో

పెరుగుతున్న పేదలు

కోణం...లిస్టెడ్ కంపెనీల లాభాలు ఏడేళ్ల గరిష్ట స్థాయికి చేరాయి. మరోవైపు వేతనాలు తగ్గిపోయాయి. ఉద్యోగాల కల్పన కూడా పడిపోయింది. మూడో కోణం... సంఘటిత రంగం, ప్రభుత్వ పర్యవేక్షణలో నడిచే వ్యాపార, ఆర్థిక కార్యకలాపాలు కొద్ది కాలం మినహా మంచి పనితీరు కనబరిచాయి. మరి అసంఘటిత రంగం? వరుస దెబ్బలతో సతమతమై పోయింది. ఒక దాని తర్వాత మరొకటిగా ప్రభుత్వం అవలంబించిన విధానపరమైన తప్పిదాలు ఆ రంగం పాలిట శాపంగా మారాయి. పెద్ద నోట్ల రద్దు, 2017 జూలైలో వస్తువులు-సేవలపై పన్ను యోచన, దేశవ్యాప్తంగా 600 కంటే తక్కువ కోవిడ్ కేసులు నమోదైన సమయంలో కేవలం నాలుగు గంటల సమయం ఇచ్చి లాక్‌డౌన్ విధింపు వంటి తప్పుడు విధానపరమైన నిర్ణయాలతో అసంఘటిత రంగం కుదేలైంది. వరుస దెబ్బలతో ఈ రంగంతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా రంగాలు కోలుకోవడానికి చాలా కాలం పట్టింది. అందుకే నిరుద్యోగం 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది. 2020లో దేశంలో నాలుగున్నర కోట్ల మంది ప్రజలు వ్యవసాయ రంగంలో ...13లో



ఆ ఐదుగురికే లాభాల పంట

ఆర్థికేతర రంగాల మొత్తం ఆస్తులలో దేశంలోని ఐదు అతి పెద్ద సంస్థల వాటా 10శాతం (2018) నుండి 18శాతానికి (2021) పెరిగింది. అయితే తర్వాతి స్థానంలో ఉన్న ఐదు వ్యాపార సంస్థల వాటా 18శాతం (1992) నుండి 9శాతానికి పడిపోయింది. మరో విధంగా చెప్పాలంటే చిన్న సంస్థలతో పాటు 6-10 స్థానాలలో ఉన్న సంస్థల ప్రయోజనాలను సైతం ఫణంగా పెట్టి పెద్ద సంస్థలు ప్రయోజనం పొందాయి. ఆ విధంగా ప్రయోజనం పొందిన సంస్థలలో ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్, టాటా గ్రూప్, ఆదిత్య బిర్లా గ్రూప్, అదానీ గ్రూప్, భారతీ టెలికం ఉన్నాయని ఆర్‌బీఐ మాజీ డిప్యూటీ గవర్నర్ విరల్ ఆచార్య తెలిపారు.

తేరుకోని భారత్

దేశంలో ఎస్‌యూవీ అమ్మ కాలు పెరగ్గా ఎంట్రీ లెవల్ కార్లు, ద్విచక్ర వాహనాల అమ్మకాలు పడిపో యాయి. కోవిడ్‌కు ముందు కాలం తో పోలిస్తే వీటి అమ్మకాలు ఇప్పుడు మరీ తగ్గిపోవడం గమనార్హం. ఈ గణాంకాలన్నీ మనల్ని ఆశ్చర్యంలో ముంచేస్తున్నాయి కదూ! కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రజలను నమ్మించేందుకు ఓ మాట చెబుతూ ఉంటుంది. కోవిడ్ దెబ్బ నుండి దేశం కోలుకున్నదని, ప్రపంచంలోనే వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తోందని డాంబికాలు పలుకుతోంది. అయితే ప్రభుత్వంతో సంబంధం లేని ఆర్థికవేత్తలు మాత్రం ఈ వాదనలో నిజం లేదని, వాస్తవానికి దేశం ఇంకా కోవిడ్ షాక్ నుండి కోలుకోలేదని చెబుతున్నారు. బ్రిటన్‌ను అధిగమించి ప్రపంచంలో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఆవిర్భవించిందన్న వాస్తవాన్ని ఈ తరహా గణాంకాలు నిరూపిస్తున్నాయా?

సంకెళ్లు తెంచి...స్వేచ్ఛను పంచాం

నెలరోజుల పాలనపై సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి, జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన నెల రోజుల ప్రభుత్వ ప్రస్థానం తృప్తినిచ్చిందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ, పాలనను ప్రజలకు చేరువ చేస్తూ, అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ, సాగిన ఈ నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చిందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. పేదల గొంతుక వింటూ, యువత భవితకు దారులు వేస్తూ, మహాలక్ష్మిలు మన ఆడబిడ్డల మొఖంలో ఆనందాలు చూస్తూ, రైతుకు భరోసా ఇస్తూ సాగిన నెల రోజుల నడక ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోందని చెప్పారు. పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామంటూ, పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తూ, నగరాల అభివృద్ధికి నగిషీలు చెక్కుతూ, మత్తులేని చైతన్య తెలంగాణ కోసం గట్టి పట్టుదలతో నెల రోజుల పాలన బాధ్యతగా సాగిందన్నారు. రేవంతన్నగా నన్ను గుండెల్లో పెట్టుకుని, తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్‌ను ముగించారు.

హామీలు ఎగ్గొట్టేందుకే అప్పుల బూచి

బీఆర్ఎస్ ఓడినందుకు జనం బాధపడుతున్నారు

- నెల రోజుల్లోనే కాంగ్రెస్‌పై భారీ వ్యతిరేకత
- సిట్టింగులను మారిస్తే ఫలితం మరోలా ఉండేది
- పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు మావే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అలవి గాని హామీలిచ్చి అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ, వాటిని వదిలించుకునేందుకు అప్పుల బూచిని చూపించి పబ్బం గడుపుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఆపార్టీకి ...3లో

చాంద్రాయణగుట్ట కేంద్రంగా ఎయిర్‌పోర్టు మెట్రో

క్షేత్రస్థాయి అధ్యయనం చేయాలని ఆదేశం

- సమగ్ర డీపీఆర్ రూపొందించాలి
- మెట్రో ఉన్నతాధికారులతో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

చాంద్రాయణగుట్ట కేంద్రంగా ఎయిర్‌పోర్టు మెట్రో విస్తరణ సాధ్యసాధ్యాలపై మెట్రో అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులపై అధ్యయనం చేయాలని నిర్ణయించడంతో పాటు సమగ్ర డీపీఆర్‌లు రూపొందించాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సంబంధిత ...13లో

'సీతారామ' కాల్వలు పూర్తిచేయండి

సత్తుపల్లి, పాలేరు టన్నెల్ కూడా...



- మే నెలాఖరుకు పూర్తయితే ఈ ఏడాదే 1.50 లక్షల ఎకరాలకు నీళ్లు
- సమీక్షా సమావేశంలో అధికారులకు మంత్రుల ఆదేశాలు

వివరాలు 13లో..



ప్రధాని పీఠం

మళ్లీ షేక్ హసీనాకే

225 స్థానాల ఫలితాల వెల్లడి

- అవామీలీగ్‌కు 172
- 40 శాతం ఓటింగ్
- 14 పోలింగ్ స్టేషన్లు, రెండు స్కూళ్లకు నిప్పు
- ఎన్నికలు బహిష్కరించిన బీఎన్‌పీ

ఢాకా : బంగ్లాదేశ్‌లో 12వ సాధారణ ఎన్నికల్లో ఊహించినట్టుగానే ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీలీగ్ వరుసగా నాలుగోసారి ఘనవిజయం సాధించింది. ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఎన్నికలను బహిష్కరించటంతోపాటు బంద్‌కు పిలుపునివ్వడంతో 40 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. కడపటి సమాచారం అందేటప్పటికి మొత్తం 300 స్థానాలకుగాను 225 స్థానాలకు ఫలితాలను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ప్రభుత్వ ఏర్పాటుకు 151 స్థానాలు రావాల్సి ఉండగా, అంతకంటే ఎక్కువగానే 172 స్థానాలు అధికార అవామీలీగ్ ఇప్పటికే దక్కించుకోవడం గమనార్హం. అవామీలీగ్ మిత్రపక్షం జతియా పార్టీకి 8, ఇండిపెండెంట్లకు 46, ఇతరులకు 1 వచ్చినట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగాయని అమెరికా పరిశీలకులు తెలిపారు. పోలింగ్ రోజు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు, అభ్యర్థుల ...13లో

ప్రజారోగ్యం పట్టని బీజేపీ సర్కార్

నివారించదగ్గ జబ్బులను పట్టించుకోని వైనం

- పూర్తిస్థాయి వ్యాక్సిన్లకు నోచుకోని పేద పిల్లలు
- జీవితకాలం రోగాల బారిన పడుతున్న ప్రజలు
- గర్భాశయ క్యాన్సర్‌తో ఎనిమిది నిమిషాలకో మహిళ మరణం
- నిపుణుల మాటలను పెడచెవిన పెట్టిన కేంద్రం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సబ్ కా సాత్ ... సబ్ కా వికాస్ వినడానికి చెవులకు ఇంపుగా వినిపించే నినాదం. కానీ అమల్లో మాత్రం అందరితో...అందరి వికాసం వట్టి మాటగా తేలిపోతున్నది. పిల్లలకు భవిష్యత్తులో రోగాలు రాకుండా కాపాడే వ్యాక్సిన్లను కూడా పూర్తిగా జాతీయ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో చేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. భారతదేశాన్ని అగ్రగామి దేశంగా మారుస్తున్నామని పదే పదే ప్రగల్భాలు పలికే నేతలు కనీసం దేశంలోని చిన్నారులంతా వ్యాక్సిన్లను వేసుకునే దిశగా కూడా అడుగులు వేయడం లేదు. దేశంలో పేద పిల్లలు, ప్రజలు తరచూ నివారించదగ్గ జబ్బుల బారిన పడి యాతనకు గురవుతున్నారు. అలాంటి జబ్బులను కూడా సకాలంలో గుర్తించి చికిత్స అందించకుండా ఆలస్యం చేస్తే అకాల మరణాలు తప్పవు. ఉదాహరణకు నివారించదగ్గ జబ్బు అయిన గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిన పడి దేశంలో ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ ప్రాణాలు విడుస్తున్నది. అభివృద్ధి చెందిన దేశాలు, సోషలిస్టు దేశాలు తమ జాతీయ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో అన్ని వ్యాక్సిన్లను చేర్చడం ద్వారా మరణాలను తగ్గించిన అనుభవాలు కళ్లెదుట కనిపిస్తున్నా... కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు అది ప్రాధాన్యతాంశంగా కనిపించడం లేదు. దేశంలోని పీడియాట్రిషియన్లు (చిన్న పిల్లల వైద్యనిపుణులు), ప్రజారోగ్య ఉద్యమకారులు పదే పదే మొత్తుకుంటున్నా కేంద్రం చెవికెక్కడం లేదు. కేంద్ర సర్కార్ ఏ మాత్రం సహకరించకపోవడంతో తరచూ వస్తున్న జబ్బులను గుర్తిస్తూ ఆయా ...13లో

నేడు ప్రజాపాలన దరఖాస్తులపై సీఎం సమీక్ష

- ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులపై సోమవారం ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వతేదీ వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1 కోటి 25 లక్షల 84 వేల 383 దరఖాస్తులు అందిన విషయం తెలిసిందే. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఆయా శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేకంగా నియమించిన నోడల్ అధికారులు, సి.జి.జి డైరెక్టర్ జనరల్, జీహెచ్ఎంసీ కమీషనర్ తదితరులు పాల్గొననున్నారు. అలాగే ఈ సమావేశంలోనే ప్రజాపాలనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ prajapalana.telangaana.gov.inను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు.

దరఖాస్తుల వెల్లువ

ప్రజాపాలనా జరిగిన పదిరోజుల్లో మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు రాగా, ఇతర అంశాలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలోని 16,392 గ్రామ పంచాయితీలు, 710 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. వీటిలో 1,11,46,293 మంది పాల్గొన్నారు. 3,714 అధికార బృందాలు పాల్గొన్నాయి. దరఖాస్తుల స్వీకరణకు 44,568 కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ దరఖాస్తులన్నింటినీ జనవరి 17వ తేదీ లోగా డేటాఎంట్రీ పూర్తి చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

జిల్లాల వారీగా అందిన దరఖాస్తులు ఇవీ... (లక్షల్లో)

హైదరాబాద్	- 13.7	కామారెడ్డి	- 3.1
రంగారెడ్డి	- 10.2	హనుమకొండ	- 2.93
మేడ్చల్ మల్కాజిగిరి	- 9.2	మంచిర్యాల	- 2.83
నల్గొండ	- 6.1	నిర్మల్	- 2.80
నిజామాబాద్	- 5.9	మెదక్	- 2.73
ఖమ్మం	- 5.5	పెద్దపల్లి	- 2.69
సంగారెడ్డి	- 4.4	యాదాద్రి భువనగిరి	- 2.54
సిద్ధిపేట	- 3.8	ఆసిఫాబాద్	- 2.20
సూర్యాపేట	- 4.2	రాజన్న సిరిసిల్ల	- 2.15
జగిత్యాల	- 3.9	నారాయణపేట్	- 2.09
భద్రాద్రి కొత్తగూడెం	- 3.7	నాగర్ కర్నూల్	- 2.03
కరీంనగర్	- 3.5	జోగులాంబ గద్వాల్	- 1.95
వరంగల్	- 3.3	కొమురంభీం ఆసిఫాబాద్	- 1.82
మహబూబ్ నగర్	- 3.2	జయశంకర్ భూపాల్‌పల్లి	- 1.46
వికారాబాద్	- 3.1	ములుగు	- 1.10
మహబూబాబాద్	- 3.1		

'యానిమల్' వంటి సినిమాలు ప్రమాదకరం : జావేద్ అక్తర్



ముంబయి : 'యానిమల్' వంటి సినిమాలు సమాజానికి చాలా ప్రమాదకరమని బాలీవుడ్ సీనియర్ లిరిక్ రైటర్ జావేద్ అక్తర్ వ్యాఖ్యానించారు. ఔరంగాబాద్‌లో ఇటీవల జరిగిన 'అజంతా ఎల్లోరా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌'లో పాల్గొన్న ఆయన ప్రస్తుత సినిమా పరిస్థితుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సినిమాలు భారీ విజయాన్ని నమోదు చేయడం ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ సినిమాలో ఒక సీన్‌లో హీరో తన ప్రేమను నిరూపించుకోవడానికి హీరోయిన్‌ను బూట్లు నాకాలని అనడం, మరో సీన్‌లో మహిళలను చెంపదెబ్బ కొట్టడం సరైనదేనని చెప్పడం వంటి సన్నివేశాలు ఉన్నాయని, అయినప్పటికీ ఇలాంటి చిత్రాలను ప్రేక్షకులు ఎలా హిట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని జావేద్ అక్తర్ అన్నారు. సమాజానికి ఇది ఎంతో ప్రమాదకరమని చెప్పారు. సమాజం మెచ్చుకునేలా పాత్రలను రూపొదించాలనుకునే ఈనాటి యువ చిత్ర నిర్మాతలకు ఇది పరీక్షా సమయమని తాను భావిస్తున్నానని అన్నారు. మన సినిమాల్లో నైతిక విలువలు ఉండాలని స్పష్టం చేశారు. ఎలాంటి సినిమాలు చూడాలి అనేది ప్రేక్షకులే నిర్ణయించుకోవాలని, ప్రస్తుతం బంతి ప్రేక్షకుల కోర్టులో ఉందని అన్నారు. తెరపై హీరో పాత్రను ప్రెజెంట్ చేయడం రచయితలకు పెద్ద సవాలుగా మారిందన్నారు. సమాజంలో ఏది ఒప్పు, ఏది తప్పు అనే దానిపై స్పష్టంగా ఉన్నప్పుడు గొప్ప పాత్రలు వస్తాయని, కానీ ప్రస్తుతం సమాజంలోనే గందరగోళం నెలకొందని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- పీఆర్టీయూ తెలంగాణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని పీఆర్టీయూ కోరింది. ఈ మేరకు పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.చెన్నయ్య, సుంకరి భిక్షం గౌడ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కారణంగా కొత్త ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశించిన మెజార్టీ ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతునిచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా తెచ్చిన జీవో 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు వెంటనే బదిలీ ద్వారా తీసుకురావాలని కోరారు. జిల్లాలే మారి వారి కుటుంబ సభ్యులకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేసేందుకు చర్యలు చేపట్టి హామీ నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో పని చేయకుండా పర్యవేక్షణ పేరుతో ఎస్సీఈఆర్టీలో తిష్ట వేసిన వారిని తిరిగి పాఠశాలలకు పంపించి సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

బోరబండ ఇబ్రహీం ఇంటికి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తన ఇంటికి వచ్చి ఆతిథ్యం స్వీకరించాలని కోరిన బోరబండకు చెందిన ఇబ్రహీం ఖాన్ ఇంటికి ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జనవరి 2న ఆయన కేటీఆర్‌కు ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. గత పది సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఆధ్వర్యంలో పగలు రాత్రి అనే తేడా లేకుండా రాష్ట్ర అభివద్ధి కోసం అద్భుతమైన పని చేశారనీ, దురదష్టవశాత్తు ఎన్నికల్లో గెలవలేదనిపేర్కొన్నారు. పదేండ్ల పాటు రాష్ట్రానికి అందించిన సేవలకు ప్రతిగా తన ఇంట్లో ఆతిథ్యం స్వీకరించాలని ఆయన కోరారు. ఇచ్చిన హామీ మేరకు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఈ సందర్భంగా భోజనం చేశారు. ఇబ్రహీం ఖాన్ పిల్లలకు చెవుడుకు అవసరమైన చికిత్స ఖర్చులు అందించేందుకు కేటీఆర్ ముందుకొచ్చారు. ఒక సాధారణ పౌరుడు తమ ప్రభుత్వ సేవలకు గుర్తింపుగా ఇంటికి ఆహ్వానించడం తనకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. ప్రజా జీవితంలో ఇలాంటి సంఘటనలు మరింత నిబద్ధతతో ప్రజల కోసం కష్టపడేలా స్ఫూర్తినిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. కేటీఆర్ వెంట స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

రుణ సాయంపైనా కోత

- కేరళ పట్ల కత్తిగట్టిన కేంద్రం : ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ విమర్శ



తిరువనంతపురం : ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రాష్ట్రం తీసుకునే రుణం మొత్తాన్ని భారీగా తగ్గించేసి కేరళను కేంద్ర ప్రభుత్వం ఊపిరాడకుండా చేస్తోందని కేరళ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వం పట్ల కేంద్ర ప్రభుత్వ శత్రుపూరిత వైఖరికి ఇదొక నిదర్శనమని ఆయన అన్నారు. కనీసం ఏడు వేల కోట్ల రూపాయలు వస్తాయని భావించగా, రూ.1838 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అనుమతించారు. కేంద్ర ప్రభుత్వం తీరు ఆందోళనకరంగా ఉందని, సంక్షోభాన్ని అధిగమిం చేందుకు రాష్ట్రం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈచర్య కేరళ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని బాలగోపాల్ పేర్కొన్నారు. ఏటా చివరి త్రైమాసికంలో ఎక్కువ డబ్బు అవసరమయ్యే సమయం. ఒక్క మార్చిలోనే రూ.20 వేల కోట్లు కావాలి. రాజ్యాంగం ప్రకారం, ఫైనాన్స్ కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రానికి రావాల్సిన మొత్తంలో కోత విధించారు. ట్రెజరీతో సహా పబ్లిక్ ఖాతా పేరుతో తగ్గింపులు జరుగుతాయి. పబ్లిక్ ఖాతాలో డబ్బు లేదు, ఇంకా కట్ చేయబడింది. ఇది రాష్ట్రం యొక్క అన్ని ఆర్థిక గణనలను ప్రభావితం చేస్తుంది. జీతం, పెన్షన్, వైద్య సహాయం, సామాజిక పెన్షన్, నిర్మాణ పనులతో సహా రోజువారీ విషయాల కోసం కేరళ కష్టపడుతోంది. తగిన మొత్తంలో రుణం తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మళ్లీ కేంద్రాన్ని సిఎం, ఆర్థిక మంత్రి ఆశ్రయించనున్నారు. కేంద్ర ప్రభుత్వం విరోధభావంతో వ్యవహ రించ కూడదు. పన్నులో సరైన వాటా కూడా చెల్లించడం లేదు. దీన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రపంచంలోని ఇతర రాష్ట్రాలు, దేశాల ముందు కేరళ ఆదర్శప్రాయమైన విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతోంది. రాష్ట్రం ఒక్కటే ఇంత చేయలేం. రాష్ట్రాలు మొత్తం వ్యయంలో 65 శాతం భరించాలి. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను సులభతరం చేసేందుకు కృషి చేయాలని ఆర్థిక మంత్రి అన్నారు.

జీటీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కాసం ప్రభాకర్, మేరోజు బ్రహ్మాచారి

నవతెలంగామ బ్యూరో - హైదరాబాద్

జీటీఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కాసం ప్రభాకర్, మేరోజు బ్రహ్మాచారి ఎన్నికయ్యారు. శనివారం మౌలాలిలో అన్ని జిల్లాల బాధ్యులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా విశ్వనాథం గుప్త, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అద్దంకి బుచ్చి రాములు, రాష్ట్ర కోశాధికారిగా సపావట్ నర్సింహ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సక్రునాయక్ ఎన్నికయ్యారు.

కోమటిరెడ్డికి సీఎం పరామర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అనారోగ్యంతో హైటెక్ సిటీ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవలే రోబోటిక్ టెక్నాలజీ ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వైద్యులు 'థైమెక్టమీ' చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

కాబూల్‌లో భారీ పేలుడు.. ఐదుగురు మృతి

- మరో 15మందికి గాయాలు

కాబుల్ : కాబూల్ పశ్చిమ ప్రాంతంలోని దష్త్-ఎ-బర్చి ప్రాంతంలో కోస్టర్ మోడల్‌గా గుర్తించబడిన మినీ బస్సులో శనివారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా, 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తున్నట్లు ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ ప్రకటించింది. 2021 ఆగస్టులో తాలిబన్లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సున్నీలకు ప్రాతినిధ్యం వహించే ఇస్లామిక్ స్టేట్ తీవ్రవాద సంస్థ కాబూల్, ఉత్తర ప్రావిన్స్‌లలో షియాలే లక్ష్యంగా దాడులు చేస్తోంది

ఢిల్లీలో తీవ్రమైన పొగమంచు.. సెలవుల పొడిగింపు

న్యూఢిల్లీ : ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. ఆదివారం ఉదయం కనిష్ట ఉష్ణోగ్రత 8.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఈ సీజన్ సగటు కంటే ఓ డిగ్రీ ఎక్కువ. సీజన్ సగటు కంటే ఎక్కువ పొగమంచు వ్యాపించినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. ఉదయం 8.30 గంటలకు తేమ శాతం 79 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. మరికొన్ని రోజుల పాటు ఇదే వాతావరణం కొనసాగుతుందని వెల్లడించింది. దీంతో పాఠశాలలకు సెలవులను పొడిగించింది

ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి బీజేపీకి నిధుల వరద

2022-23లో 70 శాతానికి పైగా విరాళాలు

- రూ.259 కోట్లకు పైగా సమకూరిన వైనం
- బీఆర్ఎస్‌కు 24 శాతానికి పైగానే
- ఏడీఆర్ నివేదిక

న్యూఢిల్లీ : బీజేపీకి ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి నిధులు వరదలా పారాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎలక్టోరల్ ట్రస్టులు అందించిన మొత్తం విరాళాలలో బీజేపీకి 70.6 శాతానికి పైగా లభించింది. ఈ విషయాన్ని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) నివేదిక వెల్లడించింది.

కార్పొరేట్ గ్రూపులు, వ్యక్తుల ద్వారా రాజకీయ పార్టీలకు విరాళాలు అందించటానికి కాంగ్రెస్ నేతృత్వంలోని అప్పటి యూపీఏ-2 ప్రభుత్వం 2013లో ఎలక్టోరల్ ట్రస్టుల పథకాన్ని ప్రవేశపెట్టింది. అనామకంగా ఉన్న ఎలక్టోరల్ బాండ్ల లాగా కాకుండా, ఎలక్టోరల్ ట్రస్టులు తమ విరాళాల నివేదికలను ప్రతి సంవత్సరం ఎన్నికల కమిషన్‌కు ప్రకటించాల్సి ఉంటుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్(సీబీడీటీ)లో నమోదైన 18 ఎలక్టోరల్ ట్రస్ట్‌లలో 13.. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి తమ కాంట్రిబ్యూషన్ వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాయి. వీటిలో ఐదు ట్రస్ట్‌లు మాత్రమే ఆ కాలంలో విరాళాలు అందుకున్నట్టు ప్రకటించాయి. ఇందులో ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్, సమాజ్ ఎలక్టోరల్ ట్రస్ట్ అసోసియేషన్, పారిబర్తన్ ఎలక్టోరల్ ట్రస్ట్, ట్రయంఫ్ ఎలక్టోరల్ ట్రస్ట్, ఎయింజిగార్టిగ్ ఎలక్టోరల్ ట్రస్ట్‌లు ఉన్నాయి. ఎలక్టోరల్ ట్రస్ట్‌లు ఆర్థిక సంవత్సరంలో అవి స్వీకరించే మొత్తం విరాళాలలో కనీసం 95 శాతం పంపిణీ చేయాలి.

2022-23లో ఈ ఐదు ఎలక్టోరల్ ట్రస్ట్‌లు రూ.366.495 కోట్లను విరాళంగా అందుకున్నట్టు ఏడీఆర్, ఎన్నికల నిఘా సంస్థ విశ్లేషణలో తేలింది. ఆ తర్వాత ఐదు ట్రస్టులు వివిధ రాజకీయ పార్టీలకు రూ.366.48 కోట్లు విరాళంగా అందించాయి.

2022-2023లో ఐదు ఎలక్టోరల్ ట్రస్టులు విరాళంగా ఇచ్చిన మొత్తంలో బీజేపీకి రూ.259.08 కోట్లు రావటం గమనార్హం. ఒక్క ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ బీజేపీకి రూ.256.25 కోట్లు విరాళంగా ఇచ్చింది. సమాజ్ ఎలక్టోరల్ ట్రస్ట్ అసోసియేషన్ కాషాయ పార్టీకి రూ.1.5 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.50 లక్షలు విరాళంగా అందించింది.

'మెఘా ఇంజినీరింగ్' నుంచి 'ప్రుడెంట్'కు రూ. 87 కోట్లు

టాప్ 10 కార్పొరేట్ దాతలు ఎలక్టోరల్ ట్రస్టులకు రూ.332.26 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఇది 2022-23లో ట్రస్టులు అందుకున్న మొత్తం విరాళాలలో 90.66 శాతం కావటం గమనార్హం. మెఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్.. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్‌కు అత్యధికంగా రూ. 87 కోట్ల విరాళాన్ని అందించగా, సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా రూ. 50.25 కోట్లు విరాళంగా అందించింది. ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్, అభినంద్ వెంచర్స్ రూ. 50 కోట్ల చొప్పున విరాళంగా ఇచ్చాయి.

ప్రస్తుతం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నది. దీంతో, కార్పొరేటు గ్రూపులు,వ్యక్తుల ద్వారా ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి బీజేపీకి పరోక్షంగా పెద్ద ఎత్తున నిధులు అందుతున్నాయి. కార్పొరేటు సంస్థలు బీజేపీ నుంచి 'ప్రతిఫలం' ఆశించే ఇంత పెద్ద ఎత్తున నిధులు అందిస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు.



బీఆర్ఎస్‌కు రూ.90 కోట్లు

తెలంగాణలో ఇటీవలే అధికారాన్ని కోల్పోయి, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్‌కు రూ.90 కోట్లు అంటే మొత్తం విరాళాల్లో 24.56 శాతం ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి రావటం గమనార్హం. ఏపీలోని అధికార వైసీపీ, ఢిల్లీలోని అధికార ఆప్, కాంగ్రెస్‌లు కలిసి మొత్తం రూ.17.4 కోట్లు అందుకున్నాయి.

'ఉపాధి' రక్షణ కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

ఆధార్‌కార్డు అనుసంధాన చెల్లింపుల విధానాన్ని రద్దు చేయాలి

- వ్యవసాయానికి ఉపాధి పనులను అనుసంధానించొద్దు
- ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలేసుకున్న వారికి ఇంటి జాగా, రూ.5 లక్షల సాయమివ్వాలి : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయబోతున్నట్టు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య ప్రకటించారు. ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, జాబుకార్డు అనుసంధానం ద్వారా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పని పర్యవేక్షణను డ్రోన్ల ద్వారా ఫొటోలు తీయాలనే నిర్ణయం దుర్మార్గమని పేర్కొన్నారు. తెలంగాణలో ఉపాధి పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలనే నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టానికి మోడీ ప్రభుత్వం ఏటేటా నిధులను తగ్గిస్తున్న తీరును వివరించారు. పనిప్రదేశాల్లో ఉదయం, సాయంత్రం ఫొటోలు దింపి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తేనే వేతనాలు చెల్లింపులు చేయడం సరిగాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌సౌకర్యం లేక ఫొటోలు అప్‌లోడ్ కావడం లేదనీ, దీంతో కూలీల వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని వాపోయారు. ఆధార్, బ్యాంక్ అకౌంట్, జాబుకార్డుల అనుసంధానం పూర్తి కాకపోవడం వల్ల ఏడు కోట్ల జాబుకార్డుల్లోని సభ్యులు పనులకు దూరమయ్యే ప్రమాదం తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ ఆడిట్ కమిటీలను పక్కనపడేసి డ్రోన్‌యంత్రాలతో పనుల పర్యవేక్షణ అనేది సరిగాదన్నారు.

అర్బన్ ప్రాంతాల్లో 'ఉపాధి' పనులు, పనిదినాలు 150 రోజులకు పెంపు, రోజు కూలి రూ.300, భూమి లేని పేదలకు రూ.12వేల ఆర్థిక సాయం తదితర హామీలను నెరవేర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. వ్యవసాయ కార్మికుల సమస్యలపై పనిచేస్తున్న సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒక సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. కౌలు రైతులను గ్రామస్థాయిలోనే గుర్తించాలనీ, వారికి తక్షణమే గుర్తింపు కార్డులివ్వాలని కోరారు. ఆ కార్డుల ఆధారంగా రైతు భరోసా కింద రూ.15 వేల రూపాయలు ఇవ్వాలనీ, బ్యాంకు రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల జాగా ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని కోరారు. గుడిసె వాసులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో ఉన్న అసైన్డ్‌మెంట్, ప్రభుత్వ భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులను జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, పొన్నం వెంకటేశ్వరరావు, మచ్చ వెంకటేశ్వర్లు, కొండమడుగు నరసింహ, బొప్పని పద్మ రాష్ట్ర సహాయ కార్యదర్శి జగన్ ఆవుల వీరన్న, సాంబశివ, ఆంజనేయులు ములకలపల్లి రాములు, వెంకటయ్య, పెద్ది వెంకట్రాములు, నరసింహులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు



సీపీఐ(ఎం) అనకాపల్లి జిల్లా నాయకులు

బాలకృష్ణ కన్నుమూత

ఏఎంసీకి భౌతికకాయం అప్పగింత

అనకాపల్లి : సీపీఐ(ఎం) ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నాయకులు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి అంగులూరి బాలకృష్ణ (65) అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం వేకువజామున కన్ను మూశారు. ఆయన భౌతికకాయాన్ని అనకాపల్లిలోని దాసరిగెడ్డ రోడ్డు గవరపాలెంలో ఉన్న స్వగృహానికి తరలించారు. అక్కడి నుంచి సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయానికి ర్యాలీగా తీసుకొచ్చారు. ప్రజలు, పార్టీ కార్యకర్తల సందర్శనార్థం విశాఖపట్నం జగదాంబ సమీపంలోని సీపీఐ(ఎం) కార్యాలయానికి తీసుకొచ్చి కొద్దిసేపు ఉంచారు. ఆ తర్వాత ఆంధ్రా మెడికల్ కాలేజీకి భౌతికకాయాన్ని అప్పగించారు. ఆయనకు భార్య వరలక్ష్మి, కుమారుడు వెంకట సత్యప్రసాద్ (కౌశిక్) ఉన్నారు.

పాలకుల విధానాల మార్పు కోసం

ఐక్య ఉద్యమాలు

- సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత
- హైదరాబాద్‌లో పవర్ గ్రిడ్ వర్కర్స్ యూనియన్ మహాసభ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని పాలకులు అవలంబిస్తున్న విధానాలు మారకుండా కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావనీ, విధానాల్లో మార్పు కోసం పవర్ గ్రిడ్ కార్మికులు ఐక్య ఉద్యమాలను నిర్మించాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పవర్ గ్రిడ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) అధ్యక్షులు ఇ.తాతారావు అధ్యక్షతన సదరన్ రీజనల్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు శక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నదని విమర్శించారు. కోడ్‌లపేరుతో కార్మికుల హక్కులను హరిస్తున్న తీరును వివరించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో పవర్ గ్రిడ్‌ను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ విధానాలపై పోరాడకుండా కార్మికుల మధ్య విభజనను తీసుకొచ్చి ఉద్యమాలను చీల్చే ప్రయత్నం చేస్తున్న తీరును ఎండగట్టారు. సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు స్వదేశీ దేవరాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలనీ, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కూడా పర్మినెంట్ కార్మికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు మాట్లాడుతూ.. హక్కుల కోసం ఐక్య పోరాటాలే శరణ్యమన్నారు. మహాసభలో ఆ యూనియన్ జాతీయ నాయకులు రాఘవేంద్ర, సిద్ధప్ప, పవర్ గ్రిడ్ వర్కర్స్ యూనియన్ ఎస్.ఆర్ -1 కార్యదర్శి షేక్ బాజీ, నాయకులు బి శ్రీను నాయక్, సి హెచ్ సురేష్, పి నారాయణస్వామి, ఎండి అబ్దుల్లా, బి శివ, కే అశోక్, శివకుమార్, ఎం రమణ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యరంగం అవకాశాలపై అవగాహన పెంచాలి

పద్మశ్రీ డాక్టర్ విజయ్ గుప్తా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్యరంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక విధానాలపై సాంప్రదాయ మత్స్యకారుల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేయాల్సిన అవసరముందని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రపంచ ప్రఖ్యాత మత్స్యరంగ నిపుణులు డాక్టర్ మోదడుగు విజయ్ గుప్తా తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మెన్ పిట్టల రవీందర్ అధ్యక్షతన తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ఆవిర్భావ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ్ గుప్తా మాట్లాడుతూ ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాల ద్వారా చేపల ఉత్పత్తి ఉత్పాదకతలలో ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని సాంప్రదాయ మత్స్యకారులకు నిరంతర శిక్షణ సదుపాయాలను కల్పించడం ద్వారా మత్స్య రంగంలో గణనీయమైన మార్పులకు అవకాశం కలుగుతుందని చెప్పారు. బంగ్లాదేశ్‌లోని మత్స్య రంగంలో మహిళల సాధికారికతను సాధించిన పద్ధతిలోనే రాష్ట్రంలో కూడా మత్స్య రంగంలో మహిళల ఆదాయ వనరులను పెంచేందుకు అవకాశాలున్నాయన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మత్స్యరంగం ఒక ఆధునిక పరిశ్రమగా అభివృద్ధి చెందిందనీ, ఆ రంగం అంటే కేవలం చేపలు పెంచడం, చేపలు పట్టడం మాత్రమే కాదనీ, దానికి అనుబంధంగా "ఫిష్ ప్రాసెసింగ్", "వాల్యూ ఆడిషన్" తదితర అనేక అనుబంధ రంగాలు కూడా ఎంతో అభివృద్ధిని సాధించాయన్నారు. వాటిని అందిపుచ్చుకోవడానికి రాష్ట్రంలో కూడా సాంప్రదాయ మత్స్యకారులకు నిరంతర శిక్షణా సదుపాయాలను కలుగజేయాలని చెప్పారు. రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో "తెలంగాణ ఫిషరీస్ సొసైటీ" కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు "తెలంగాణ ఫిషరీస్ సొసైటీ" జిల్లాస్థాయి కన్వీనర్లకు ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ గుప్తా, పిట్టల రవీందర్ ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేశారు.

హామీలు ఎగ్గొట్టేందుకే అప్పుల బూచి

(మొదటి పేజీ తరువాయి)

ఓట్లు వేసిన వారు కూడా కేసీఆర్ సీఎం కానందుకు బాధ పడుతున్నారనీ, ఇప్పటికి ఆయనపై ఉన్న అభిమానం చెక్కుచెదరలేదని అన్నారు. నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందనీ, ఆ పార్టీ ఎమ్మెల్యేలను అప్పుడే ప్రజా క్షేత్రంలో నిలదీస్తున్నారని గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో త్రిముఖ పోటీ అనివార్యమనీ, అన్నింటా బీఆర్ఎస్‌కే పరిస్థితులు అనుకూలంగా ఉంటాయని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్‌లను మార్చి ఉంటే బాగుండేదనే అభిప్రాయం బలంగా ఉందనీ, పార్లమెంటు ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగనివ్వబోమని తేల్చిచెప్పారు. సంస్థాగతంగా పార్టీ బలంగా లేనప్పుడు 2014 లో ఒంటరిగా పోటీ చేస్తే ప్రజలు దీవించారనీ, తాజా ఎన్నికల్లో 119 సీట్లలో 39 సీట్లు గెలిచామని అన్నారు. దళిత బంధు పార్టీకి తీవ్రంగా నష్టం చేసిందనీ, ఒక వర్గానికి ఇస్తే మరో వర్గం ఓట్లు వేయలేదని చెప్పారు.

పార్టీ అన్నపుడు ఎత్తు, పల్లాలు తప్పవని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లి ఒత్తిడి పెంచాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లాల సంఖ్య తగ్గిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని కేటీఆర్ తప్పు పట్టారు. మాజీ మంత్రి టి.హరీశ్ రావు మాట్లాడుతూ విభజన సమస్యలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయనీ, రాష్ట్రానికి న్యాయం చేయడం కాంగ్రెస్, బీజేపీల వల్ల కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణకు బీజేపీ మొండి చెయ్యి చూపిస్తే, కాంగ్రెస్ తొండి చూపిస్తుందని విమర్శించారు. మన హక్కులు మనం ఢిల్లీలో సాధించుకోవాలంటే తెలంగాణ గడ్డ మీద పుట్టిన బీఆర్ఎస్ పార్లమెంటు ఎన్నికల్లో గెలిచేందుకు కార్యకర్తలు కష్టపడాలని పిలుపునిచ్చారు.



బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కేంద్రంతో సఖ్యతగా లేమని సీఎం అనడాన్ని తప్పుపట్టారు. పీసీసీ అధ్యక్షులుగా ఉన్నపుడు కేంద్రంలో ఎవరిని కలిసినా బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణలు చేశారని గుర్తు చేశారు.

దేశంలోనే వినూత్నంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమని విమర్శించారు. స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ పేదల పొట్టగొట్టొద్దని హితవు చెప్పారు.

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో సంఖ్యాపరంగా కాంగ్రెస్ గెలిచినా, నైతికంగా బీఆర్ఎస్ గెలిచిందని గుర్తు చేశారు. గ్రూపు తగాదాలకు స్వస్తి పలికి పార్టీ విజయానికి పాటుపడాలని కార్యకర్తలకు ఉద్బోధించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరంలో చేయాల్సిన పనులను కేసీఆర్ ప్రభుత్వం ఒక నెలలో చేసిందని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు చారిత్రక అవసరమనీ, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ నరసింహన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ దంపతులు పరామర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తిస్థాయిలో కోలుకోవాలని నరసింహన్ ఆకాంక్షించారు. నూతన రాష్ట్రంలో జరిగిన అభివద్ధి, గవర్నర్ హెూదాలో నాడు అందించిన సహకారం పరస్పరం గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ కసరత్తు

యువ ఓటర్ల ఆకర్షణకు ప్రత్యేక కార్యాచరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో గతం కంటే ఎక్కువ సీట్లు గెలిచేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించింది. పార్లమెంట్ ఎన్నికల్లో ముందుకెళ్లేందుకు ప్రత్యేకంగా కమిటీలనూ నియమిస్తోంది. అందులో భాగంగానే బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సమావేశాలను ప్రారంభించింది. కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన వివిధ కమిటీలతో బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జులు తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్ భేటీ అయ్యారు.

పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేకంగా చర్చించినట్టు తెలిసింది.యూత్ ఓట్లను ఆకర్షించేందుకు నవ యువ ఓటర్ల కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధానంగా బూత్‌ల వారీగా యువ ఓటర్లు ఎంత మంది ఉన్నారు? వారిలో తొలిసారి ఎంపీ అభ్యర్థులకు ఓటు వేయబోతున్నారు? వారికి ఎలా చేరువ కావాలి? అనే అంశాలపై ఈ కమిటీ పనిచేయనున్నది. లోక్‌సభ ఎన్నికల్లో రామమందిర నిర్మాణం ద్వారా లబ్ది పొందటం, హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లటం కోసం రామ మందిర దర్శన కమిటీని కూడా నియమించింది. కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకుగానూ వికసిత్ భారత్ కమిటీని కూడా వేసినట్టు తెలిసింది. ఇప్పటి వరకూ బీజేపీకి దూరంగా ఉన్న ఓటర్లను ఆకర్షించేందుకుగానూ గ్రామాల్లో, బస్తీల్లో పనిచేసేందుకు కూడా రెండు కమిటీలను వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ డిజిట్ టార్గెట్‌తో పనిచేయాలని సునీల్ బన్సల్ దిశానిర్దేశనం చేసినట్టు తెలిసింది. ఈ సమావేశాల్లో బీజేపీ పార్లమెంట్‌బోర్డు సభ్యులు, ఎంపీ కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్, తెలంగాణ రాష్ట్ర సహ ఇన్‌చార్జి, బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, ఈటలరాజేందర్, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త ఆందోళన

- బీజేపీ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి: సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ సర్కారు వల్ల దేశంలో ఆకలిచావులు, నిరుద్యోగ సమస్య, దారిద్ర్యం, ఆత్మహత్యలు రోజురోజుకీ పెరిగిపోవడాన్నీ, కార్పొరేట్, కమ్యూనల్ కలగలిసి ముందుకెళ్తూ కార్మిక, కర్షక ఐక్యతను దెబ్బతీయడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయనున్నట్టు సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత ప్రకటించారు. మోడీ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థం చేయించేందుకు జిల్లాల్లో, మండలాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సీఐటీయూ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గ పరిస్థితిలు రోజురోజుకు దిగజారుతున్నాయన్నారు. దాని ఫలితంగా పోరాటాలు ఉధృతం అవుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో అంగన్వాడీ ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎస్మా జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలు ఇలా చేయడం సరిగాదన్నారు. బీజేపీ మతోన్మాద ప్రమాదాన్ని నివారించి మోడీని గద్దె దించడానికి కార్మిక వర్గం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలి

మంత్రికి తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్, చేనేత కార్మిక సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని 350 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం, తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది.

ఈ మేరకు ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళి తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.

11 ఏండ్ల నుంచి ఎన్నికలు నిర్వహించని విషయాన్ని మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. సహకార సంస్థలకు మాతృ సంస్థ అయిన టెస్కోకు పాలకవర్గాలు లేక సంఘాల్లోని కార్మికులకు ఉపాధి కల్పించలేదనీ, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి అందించలేకపోయాయని వాపోయారు. సహకార సంఘాల ద్వారా



ఆర్డర్లతో ఉత్పత్తి చేసిన వస్త్రాలకు రాష్ట్ర సర్కారు నిధులు విడుదల చేయలేదన్నారు. దీంతో సహకార సంఘాలు క్యాష్ క్రెడిట్ ద్వారా తెచ్చిన రుణాలకు వడ్డీలు పెరిగిపోయి నష్టాల్లోకి కూరుకుపోయాయని తెలిపారు. సహకార సంఘాల్లో కోట్లాది రూపాయల వస్త్ర నిల్వలు పేరుకుపోయిన విషయాన్ని ప్రస్తావించారు. వస్త్ర నిలువలను కొనుగోలు చేయాలని మంత్రిని కోరారు. కార్పొరేషన్ స్థానంలో అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను చేనేత కార్మికుల చేత ఉత్పత్తి చేయించాలనీ, వారికి మెరుగైన ఆదాయం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సొసైటీలకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామనీ, బకాయిలను చెల్లించి, వస్త్రాలను కొనుగోలు చేస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటుకు, నిధుల కేటాయింపు అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి హామీనిచ్చారని వారు తెలిపారు.

అలిశెట్టి స్వరం కవితా భాస్వరం

"తెల్లారింది లెగండోయ్ కొక్కరోకో..." అంటాడు ఓ కవి. నిద్రామత్తులో జోగుతున్న సమాజాన్ని మేల్కొల్పడానికి దండోరా చేతపట్టుకొని లేదా డమరుకం చేతపట్టుకొని గొంతు చించుకొని లేలేత ప్రభాత కిరణాలు మీ కోసం వేచి చూస్తున్నాయి లేవండి ఆస్వాదించండి, మీ మీ కర్తవ్య నిర్వహణలో నిమగ్నం కండి అంటూ సమాజాన్ని తట్టిలేపే ప్రయత్నం చేస్తుంటారు కొందరు. అలాంటి వారిలో ముందు వరసలో ఉంటారు కవులు. ఆ కోవకు చెందిన వారిలో అలిశెట్టి ప్రభాకర్ (12.1.1954 - 12.1.1993) కవిత్వం ముందు వరుసలో ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

బతికింది కొద్దికాలమే అయిన సమాజం అనే విశాలమైన 'కాన్వాస్' పై బలమైన సాహిత్య ముద్రను వేసి 'తాను మరణించి జనులకి కవితనందించి' అన్నట్లుగా జీవితకాలంలో తను చూసిన పరిస్థితులను, అనుభవించిన పేదరికాన్ని సమాజంలోని వైరుధ్యాలను చూస్తూ ఓ వైపు వ్యాధి (క్షయ) ముదిరి చావుకి దగ్గరౌతున్నా అదరక చెదరక బెదరక కలాన్ని ముందుకు నడిపి కవితాసేద్యం చేసిన కవికర్షకుడు అలిశెట్టి ప్రభాకర్. ఎర్ర పావురాలు (1978), మంటల జెండాలు, చురకలు (1979), రక్తరేఖ (1985), ఎన్నికల ఎండమావి (1989), సంక్షోభగీతం (1990), సిటీలైఫ్ (1992) మొదలైన కవిత్వ సంకలనాలు అచ్చువేసి తెలుగు సాహిత్యంపై తనదైన ముద్రను వేశాడు.

"ఒక నక్క/ ప్రమాణస్వీకారం చేసిందట/ ఇంకెవర్నీ మోసగించనని/ ఒక పులి/ పశ్చాత్తాపం ప్రకటించిందట/ తోటి జంతువుల్ని సంహరించినందుకు/ ఈ కట్టుకథ విని/ గొర్రెలింకా/ పుర్రెలూపుతూనే ఉన్నాయ్"

నేటి రాజకీయ నాయకులకు వర్తించే అక్షర సత్యాలు పై వాక్యాలు అమాయకత్వం, అజ్ఞానం వున్నచోట తెలివి కలవాడే అజమాయిషీ చేస్తాడు అనేదానికి నిదర్శనంగా ఈ కవితను ఉదాహరణగా చెప్పవచ్చు.



ప్రముఖ రాజనీతి తత్త్వవేత్త హెర్బర్ట్ స్పెన్సర్ 'బలవంతుడిదే రాజ్యం' అన్నట్లుగా బలహీనుడు ఎప్పుడు బలవంతుడి చెప్పు చేతల్లోనే అనిగిమనిగి ఉండడం, అధికారం మరియు అంగబలం ధనవంతులకే అనుకూలంగా ఉండటం వాస్తవమే కదా! ఎన్నికల తంతు వస్తే చాలు లేనిపోని హామీలు వాగ్దానాలు గుమ్మరించి ప్రజల్ని 'గొర్రెల్ని' చేసి అధికారంలోకి వచ్చాక, ఇచ్చిన హామీలు తుంగలో తొక్కటం అమాయకులైన ప్రజలు ఇంకా పాలకులపై ఆశలు పెట్టుకోవడం వారి అవివేకానికి నిదర్శనం. ఈ వాక్యాలు నేటి రాజకీయ నాయకులకు, దేశంలోని ప్రస్తుత పరిస్థితులకు ప్రతిబింబాలు.

"బలవంతంగా/ విద్యార్థుల్ని/ పుస్తకాలకి/ శిలువేసి/ సంవత్సరాల/ మేకులు/ దిగేసి/ వొదిలేస్తే/ ఈ విద్యా వ్యాపార వ్యవస్థలో/ నెత్తురోడుతూ/ యింకెందరు నిరుద్యోగ క్రీస్తులో"

నేటి నిరుద్యోగ వ్యవస్థకు సజీవ సాక్ష్యాలు. విద్యా వ్యవస్థ వ్యాపారమైన తర్వాత విద్యా విలువలు పూర్తిగా నశింపబడ్డాయి అనడానికి ఈ వాక్యాలను కోట్ చేయవచ్చు ఎవరైనా. ఈ కాలం పిల్లలకు పుస్తక జ్ఞానం తప్ప, లోక జ్ఞానం, ప్రాపంచిక విషయాలపట్ల అవగాహన అంతంత మాత్రమే కలిగి ఉంటున్నారనేది నా అభిప్రాయం. అందుకే కేవలం పుస్తక జ్ఞానము మాత్రమే ఉపాధి కల్పించలేదు. ఇతర పరిజ్ఞానం కూడా అవసరానికి పనికి వస్తుందనేది ఇక్కడ ప్రస్తావించాల్సిన విషయం. పిల్లల్ని కేవలం పుస్తకాల పురుగులుగా తయారుచేసి సమాజానికి పనికిరాని వస్తువులుగా మిగల్చడం అనేది బాధ కల్గించే విషయమే. ఈ కాలపు చదువులు దేనికి ఉపయోగపడుతున్నాయనేది అసలైన ప్రశ్న. చదువుతున్న విద్యార్థి నిరంతర ప్రవాహం వలె చైతన్యశీలిగా ఉండాలి. అలానే గోడకు కొట్టిన మేకులా కాకుండా సామాజిక స్పృహ, సామాజిక స్పందన కూడా కల్గి ఉండాలి.

"ఓ ఆడదాని కళ్ళు తవ్వేశా/ కన్నీటి శిథిలాలు బయల్పడ్డాయి/ ఓ దౌర్భాగ్యుడి పొట్టలో ప్రవేశించా/ పేగులు నాగుబాముల్లా బుసలు కొట్టాయి/ ఓ చిన్నారి హృదయాన్ని స్పృశించా/ వాని తల్లి శిలావిగ్రహమే బద్దలైంది/"

ప్రస్తుత వర్తమాన సమాజానికి దర్పణం ఈ వాక్యాలు. ప్రస్తుతం దేశంలో నలుదిక్కులా మహిళలపై జరుగుతున్న లైంగికపరమైన హింస రోజురోజుకి మితిమీరిపోతుంది. స్త్రీని దేవతగా పూజించిన సంస్కృతి మనది. అలాంటి ఆచార సాంప్రదాయాలు పాటించే మన సంస్కృతిలో స్త్రీలను వేధించటం నిత్యం చూస్తున్న తంతే. ఇక ప్రస్తుతం డెబ్బై ఐదు సంవత్సరాల "ఆజాదికా అమృత్ మహోత్సవ్" ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ఈ డెబ్బై ఐదు సంవత్సరాలలో నిర్మూలించిన పేదరికపు శాతం ఎంత? ఇంకా మిగిలిన పేదవారి శాతం ఎంత అనేది నేటికీ ప్రామాణికమైన ఆధారాలు లేవు. అన్నపూర్ణగా పిలువబడుతున్న దేశంలో నేటికీ మూడు పూటలా తిండి దొరకని వారి శాతం సుమారు 12% మంది ఉన్నట్లు ఆర్థిక గణాంకాలు చెపుతున్నాయి. వీరు ఎప్పుడు పేదరికపు జాబితా నుండి విముక్తిపొంది ఆర్థిక స్వాతంత్ర్యం పొందుతారనేది ప్రశ్న!.

అలిశెట్టి ప్రభాకర్ ఎనభైలలోనే కవిత్వం రాసినప్పటికి, అప్పటి పరిస్థితులు ఇప్పటి సామాజిక పరిస్థితులలో పెద్దగా మార్పులేనట్లుగానే భావించాలి.



- డా॥ మహ్మద్ హసన్,
9908059234
సాహిత్య విమర్శకులు

పాలకులు మారుతున్నా కొద్దిమంది జీవితాల్లో మార్పు పెద్దగా లేదనేది కాదనలేని వాస్తవం. ఇంతటి పదునైన భావజాలం కేవలం విప్లవ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, స్త్రీవాద సాహిత్యం, మైనార్టీవాద, దిగంబర సాహిత్యాలలో చూడవచ్చు. ఏ వాదాలకు, ఏ వివాదాలకు లొంగక తనదైన శైలిలో సాహిత్యాన్ని సుసంపన్నం చేసి నేటికి విమర్శకులకు, పరిశోధకులకు కొత్త ప్రశ్నలు వేశాడు అలిశెట్టి ప్రభాకర్.

తనను వేధిస్తున్న క్షయ వ్యాధి శరీరాన్ని అగ్నిలా దహించి వేస్తున్నా తను 'వేశ్య' గూర్చి రాసిన మాటల్లో 'తను పుండై మరొకరికి పండై' అన్నట్లుగా రోజురోజుకి శరీరంలో వ్యాపిస్తున్న క్షయవ్యాధి వల్ల ఆరోగ్యం క్షీణిస్తున్నా కవిత్వానికి పెద్దపీట వేసి 'ఖడ్గం' లాంటి పదునైన ప్రశ్నలు పాలకులపై, సమాజంపై వేసి తాను మరణించి జనులకు కవిత్వమందించి చిరంజీవిగా అందరి మనసులల్లో సుస్థిర స్థానం సంపాదించుకొన్నాడు. జాషువా అన్నట్లుగా "సుకవి జీవించు ప్రజల నాలుకల యందు", నేటికీ కవిత్వ రూపంలో జీవించే ఉన్నాడు అలిశెట్టి ప్రభాకర్. తెలుగు సాహిత్య చరిత్రలో జయంతి, వర్ధంతి ఒకే తేదీన జనవరి 12 ఉన్న వ్యక్తి బహుశా అలిశెట్టి ప్రభాకర్ ఒక్కడే కావచ్చు. "మరణం నా చివరి చరణం కాదు మనోహరాకాశంలో విలపించే చంద్రబింబం నా అశ్రు కణం కాదు. పీడుతుడే నా అస్త్రం - అఙ్యాస్త్రం. శత్రువు నా పాదధూళి" అనే వాక్యాల్లో శ్రీ శ్రీ, దాశరధి తరువాత పదునైన కవిత్వం ద్వారా సమాజాన్ని తట్టిలేపే సాహిత్యాన్ని అందించిన గొప్ప వ్యక్తి అలిశెట్టి ప్రభాకర్.

(జనవరి 12 అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా)

నిశ్శబ్ద రహస్యం


శబ్దమెప్పుడూ
భయానికి పుట్టినిల్లే
అది విధ్వంసానికి, విజయానికి
కాలం భరించ లేని నిర్వచనం కావచ్చు
భూమీ ఆకాశం మధ్యలో గాలిమోటారుపై
గర్వంగా రోషాన్ని మెలేయడం కొంచెం సేపే
ఒడలు మరచి కడలి అలల పై
ఊయల లూగేదీ కొంచెం సేపే.
కానీ నిశ్శబ్దం
మండుతున్న గాయానికి
కన్నీటి మందు పూస్తూ
నిన్ను మర్లి మర్లి చూస్తుంది
కొమ్మనుంచి అచానక్ గా
పండు నేల రాలినట్లు
నిన్ను మంచం పై నుంచి
కిందపడగొడుతుంది
అది నీ నిరంకుశంత్వాన్ని
కొంచెం కొంచెం కొరుక్కు తింటుంది
నీకు దినమూ రాత్రీ దక్కకుండా చేస్తుంది
పదిమందిలో నిన్ను
ముక్కు భూమికి రాయిస్తుంది
వాగులో ముంచి గుడి చుట్టూ
ప్రమాణం చేయిస్తుంది.
అది నువ్వున్నచోటే
ఉరికంబం నీ మీద వంగి
చెవిలో చావుగీతం పాడుతుంది
వేటాడిన మగాన్ని సింహం పీక్కు తిన్నట్లు
నీ గొంతును ఇనుప పాదమై నలిచేస్తుంది
జనం చెమటా నెత్తురుతో మెరుసున్న
నీ రాజసం నీమీదే
పెళ పెళ మని విరిగి పడేట్లు చేస్తుంది .
న్యాయస్థానం ముందు నేరస్తుడు
తలవంచి నిల్చున్నట్లు చేస్తుంది
చివరికి కారడవిలో కనబడనిగుహలో
నువ్వు తల దాచుకునేట్లు చేస్తుంది.
మొదటి దెబ్బకే మృత్యువును తప్పించుకున్న పాము నిశ్శబ్దం
వేటకుముందుపదును పెట్టినగొడ్డలినిశ్శబ్దం
కారిన దు:ఖ ధారలన్నీ
రాలిన కలలన్నీ, తెగిన ఆశలన్నీ
ఒక చోట చేరి శబ్దం చేసే
సుదీర్ఘ రిహాల్సలే
అసలు నిశ్శబ్దమంటే.



- డా॥ ఉదారి నారాయణ, 9441413666

కొత్తేడాది...

గోడకు కొత్తరంగేసినట్లు కొత్త క్యాలెండర్ తెచ్చి మొలకేసుడే మాకు తెల్సిన కొత్తేడాది...
సంవత్సరాలు మారినా సంపాదన ఎక్కిరిస్తూనే ఉంది..
తారీకు మారినా మా తలరాతలు తలుపు సందుల్లోంచి తొంగి చూస్తూనే ఉన్నాయి.....
ఉన్నోడికి పన్నెండు నెలలూ పండగైతే...
లేనోడికి లెక్కకు రానన్ని పస్తులున్న రోజులు.....
ఒక్క రాత్రి నిషా కోసం
సీసాలు ఖాళీ చేసుడే మీ కొత్త సంవత్సరమైతే.....
ఏండ్ల సంది ఒడ్వని దు:ఖం మా దుప్పట్లో దూరి
మమ్మల్ని 'జో' కొడుతూనే ఉంది....
ఉన్నోడు నాలుగ్గంటల కోసం పెట్టే ఖర్చు ..
పేదోడు రెండు నెలల బతుకును ఇగ్గుకస్తడు...
అయినా మన సదువు సంపాదననిచ్చిందని
సంస్కారాన్ని ఇవ్వలేదు కదా...
ఆకలి కడుపులు రోడ్డెక్కి అడుక్కుటాంటే....
కొత్త సంవత్సరం ఈలలు వేస్తూ వారిని ఆహ్వానిస్తుంది...
అంకెలు, సంకెలు మారుడు కాదు కొత్త సంవత్సరమంటే...
నిచ్చెనెక్కిన అవినీతిని నేలకు దింపాలి...
రాజకీయపు మాటలతో అటకెక్కిన అబద్దాల మూటలకు నిప్పు పెట్టి...
నిజాలను పేదోడి ఆకిట్ల రంగులతో నింపాలి.....
తొమ్మిది నెలల మోసి తల్లి బిడ్డకి జన్మనిచ్చినట్లు...
కాలం పన్నెండు నెలలు మోసి కొత్తేడాదికి తొవ్వ సూప్తే...
ఆ తొవ్వల మన ఆశల ఇత్తనాలు సల్లుకొని కట్టాన్ని కళ్ళద్దుకొని...
ఫలితాన్ని ఈ 'యాడాది' కి వదిలేద్దాం.....



- తుమ్మల కల్పనరెడ్డి, 9640462142

పూల కిరీటం !

పువ్వులను తెంపకండి !
బోడబోడగా శిలాజ దృశ్యం
విషాద కాండం !

చెట్ల పై పూలుంటేనే



పూర్తి చెట్టు విశ్వరూపం !
చిత్రకారుడు చిత్రించినా
ఫొటో గ్రాఫర్ క్లిక్ మనిపించినా
సంపూర్ణ వర్ణవర్ణంగా చెట్టు
భూమికే పూల కిరీటంలా అనిపిస్తుంది!

- కందాళై రాఘవాచార్య,
8790593638

సబ్బని తెలంగాణ సర్వస్వం



- ఏనుగు నరసింహారెడ్డి,
8978869183

కాలాన్ని ఆశ్రయించి, ప్రాంతాన్ని ఆశ్రయించి కవి ఆలోచనలు ఉంటాయి. ఎవరైనా వసుధైక కుటుంబం ఆలోచన చేశారంటే వారు స్థానికతను మరిచారని అర్థం ఎంత మాత్రం కాదు. ప్రాంతదర్శి కానివాడు ప్రాంత దర్శి కాదన్నాడు అమ్మంగి వేణుగోపాల్. తెలంగాణ కవికి ఆధునిక కాలంలో నిరంతర జాగరూకుడుగా ఉండాల్సినటువంటి చారిత్రక సందర్భాలు ఎదురయ్యాయి. కాకతీయ సామ్రాజ్యం పతనమైనప్పటి నుండి, సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యే నాటికి మధ్య అనేక సంఘర్షణలను ఎదుర్కొందీ రాష్ట్రం. దక్షిణాపథంలోని ఇతర రాష్ట్రాలకూ ఈ నేపథ్యం కొంత ఉన్నప్పటికీ 20వ శతాబ్దం ఆరంభం నాటికి ఒక్క హైదరాబాద్ సంస్థానంలో మినహా మన చుట్టూ ఉన్న ప్రాంతాలన్నింటిని బ్రిటిష్ వాళ్ళ పాలిస్తూ ఉన్నారు. ఒక్క హైదరాబాదును మాత్రం అసఫ్జాహీలు పాలించడం వల్ల బ్రిటిష్ ఇండియాలో వచ్చిన మార్పులన్నీ హైదరాబాదులో రాలేదు. ఇందువల్ల తెలుగు వాళ్లలో సంస్కృతిక, విద్యాపరమైన వ్యత్యాసం ఏర్పడింది. ఈ వ్యత్యాసాన్ని తొలగించుకోవడం కోసమే రాచరిక పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం నడిచింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటును ఇక్కడి సమాజం వ్యతిరేకించింది. పెద్దమనుషుల ఒప్పందాన్ని నమ్మి సమైక్యాంధ్రలో చేరినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఆరంభంలోనే పెద్దమనుషుల ఒప్పందం ఉల్లంఘనలకి గురైనందున ముల్కీ ఉద్యమం తలెత్తింది. తర్వాత కాలంలో 1969 జై తెలంగాణ ఉద్యమం వచ్చింది. 2000 సంవత్సరం తర్వాత మలిదశ ఉద్యమం వచ్చి రాష్ట్ర ఆవిర్భావాన్ని సాకారం చేసింది. ఇన్ని సంఘర్షణలతో కూడిన సమాజంలో ఉన్న కవి ఈ వస్తువు మీద రాయకుండా ఉండలేడు. డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ ఈ పనిలో మరింత ముందు ఉన్నారు.

గత 30 సంవత్సరాలుగా సాహిత్య రంగంలోని వివిధ ప్రక్రియలలో సృజన చేస్తున్న డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ గారు మలిదశ ఉద్యమ కాలంలో కేంద్రీకరించి ఉద్యమ కవిత్వం, గేయాలు, ఉద్యమ వ్యాసాలు రాయలనుకోవడం తెలంగాణ పౌరుడిగా ప్రత్యేకించి



బాధ్యతాయుతమైన కవిగా తన బాధ్యతను నిర్వర్తించడమే. కవులను అనధికారిక శాసనకర్తలు అన్న మాట తెలంగాణ మలిదశ ఉద్యమానికి నూరుపాళ్ళు సరిపోతుంది. విభిన్న భావజాలాలు ఉన్న కవులు కూడా తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ముక్తకంఠంతో సమర్థించారు. 2000 సంవత్సరం నుండి రాష్ట్రం సిద్ధించే వరకు సుమారుగా 11 రచనలను వెలువరించారు. ఇందులో వచన కవిత, గేయ కవిత, మినీ కవిత, వ్యాసాలు ఉన్నాయి. ఇవి 2010 నుండి 15 వరకు వివిధ సందర్భాలలో ప్రచురించబడి పాఠకులకు చేరాయి. ఉద్యమం సఫలీకతమై రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ముక్కలు ముక్కలుగా ఉన్న సబ్బని తెలంగాణ సాహిత్యమంతా ఒక్కచోట చేరితే బాగుంటుందని ఆలోచనతో సబ్బని సమగ్ర తెలంగాణ సాహిత్యం ప్రచురించబడింది. ఇందులో సబ్బని గారు రాసిన 11 గ్రంథాలు వారి శ్రీమతి శ్యామల గారు రాసిన బతుకమ్మ పాటలు కలిపి డజను పుస్తకాల బహత్ సంకలనం ఇది.

'తెలంగాణ ఒక సత్యం' 2010లో ప్రచురించబడిన వచన కవితా సంపుటి. 39 కవితలున్న ఈ సంపుటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ కు గల కారణాలను కవితాత్మకంగా వ్యక్తీకరించింది. ఒకవేళ తెలంగాణ రాష్ట్రం ఇవ్వక తప్పని పరిస్థితి వస్తే హైదరాబాదును మాత్రం రెండు రాష్ట్రాల ఉమ్మడి ఆస్తిగా ఉండాలని, లేకపోతే యూనియన్ టెరిటరీగా ప్రకటించాలని చేసిన వాదనను ఎండగడుతూ రాసిన దీర్ఘ కవిత 'హైదరాబాద్ ఓ హైదరాబాద్'.

తెలంగాణ వైభవాన్ని చిత్రించే పాటల సంకలనం 'చారిత్రక తెలంగాణ'. నిజానికి దీన్ని సంకలనం అనడం కంటే ఒక దీర్ఘ గేయం అనడం కరెక్ట్. తెలంగాణ వాదాన్ని సమర్థిస్తూ రాసిన చిన్న కవితల సంపుటాలు తెలంగాణ హైకూలు, తెలంగాణ నానోలు, తెలంగాణ రెక్కలు, తెలంగాణ నానీలు, తెలంగాణ పదాలు. ఈ నాలుగు మినీ కవితా సంపుటులలో విభిన్నమైన పద్ధతిలో రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెప్పారు కవి. తెలంగాణ వైభవ గీతాలు మరొక విలక్షణమైన కావ్యం ఇవి పాటలు కాబట్టి పాటల రూపంలో ప్రచురణలో ఉండడమే కాకుండా క్యాసెట్లుగా, సీడీలుగా కూడా మారి ప్రజల నాలుకల మీదికి ఎక్కాయి. లక్షకు పైగా శ్రోతలు యూట్యూబ్ లో ఈ పాటలను అక్కున చేర్చుకున్నారు. ఈ సంకలనంలో భిన్నమైన గ్రంథం 'తెలంగాణ కొన్ని వాస్తవాలు'. తెలంగాణ చరిత్ర గురించి, అభివద్ధి గురించి, రాజరికంలో కనిపించకుండా పోయిన వికాస రేఖల గురించి రాసిన వ్యాసాల సమాహారం ఇది. తెలంగాణ మార్చ్ 2015 లో రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ప్రచురించబడిన వచన కవితా సంపుటి. ఈ 11 సంపుటాలతో పాటు సబ్బని లక్ష్మీనారాయణ గారి జీవిత భాగస్వామి శ్రీమతి సబ్బని శారద రాసిన తెలంగాణ బతుకమ్మ పాట కూడా ఇందులో చేర్చబడి సబ్బని కుటుంబం ఉద్యమస్ఫూర్తికి చేసిన కృషిని ఒకచోట చేర్చినట్లు అయింది. ఆమె రాసిన బతుకమ్మ పాట ప్రజల నుండి పుట్టిన రూపాన్ని ఇతర ప్రజాకవులు అందరిలాగానే కొత్త వస్తువుతో జోడించారు.

'మంజీర మానేర్లు ఉయ్యాలో/ మన మధ్య నుండగా ఉయ్యాలో/ మూసీలు మున్నేర్లు ఉయ్యాలో/ ముచ్చటగ పారే ఉయ్యాలో/ గోదారి కష్ణలు ఉయ్యాలో/ గొప్పగాను పారె ఉయ్యాలో/ సింగరేణి గడ్డ ఉయ్యాలో/ సిరులు ఉన్న గడ్డ ఉయ్యాలో/ నల్ల బంగారము ఉయ్యాలో/నాణ్యమైన బొగ్గు ఉయ్యాలో/ షాబాదు రాళ్లలో ఉయ్యాలో/ చక్కని ఈ సీమ ఉయ్యాలో/ పాడిపంటలందు ఉయ్యాలో/ పాటైన నేలరా ఉయ్యాలో/ వనరులన్నీ ఉన్న ఉయ్యాలో/ వజ్రాల గడ్డరా ఉయ్యాలో/ అన్ని ఉన్ననేమి ఉయ్యాలో/ అంతటా కరువాయె ఉయ్యాలో/ కాల మహిమ చూడు ఉయ్యాలో/ కష్ట కాలమచ్చె ఉయ్యాలో' అంటూ కొనసాగించారు.

ఈ 12 కవితా సంపుటాల సమాహారం ఏకబిగిన చదివిన వారికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కవిత్వం చేసిన కృషి, ప్రత్యేకంగా సబ్బని లక్ష్మీనారాయణ గారు చేసిన కృషి సోదాహరణంగా తెలియ వస్తుంది. ఇదంతా ఒకే చోట లభించడం వల్ల తెలంగాణ ఉద్యమ సాహిత్యాన్ని అధ్యయనం చేసే పరిశోధక విద్యార్థులకు ఒక సౌకర్యంగా కూడా ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ పుస్తకం కస్తూరి విజయం ప్రచురణల ద్వారా పాఠకులను ప్రింట్ ఆన్ డిమాండ్ బుక్ గా అందుబాటులో ఉంది.

సాహితీ వార్తలు

12న అలిశెట్టి పురస్కార ప్రధాన సభ

తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యాన జనవరి 12న అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్ర స్థాయి పురస్కార సభ కరీంనగర్ ఫిల్మ్ భవన్ లో సాయంత్రం 5 గంటలకు జరుగనుంది. ఈ సంవత్సరం పురస్కారం కవయిత్రి తోట నిర్మలారాణికి ప్రదానం జరుగుతుంది. పురస్కార జ్ఞాపిక, నగదు బహుమతి ఉంటుంది. **- సి.వి.కుమార్-కరీంనగర్**

చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక సాహిత్య పురస్కారం

శ్రీలేఖ సాహితి, వరంగల్లు వారు 2023 సంవత్సరానికి విశిష్టాద్వైత సాహిత్యమునకు "చెన్నమనేని రంగనాయకమ్మ గారి స్మారక సాహిత్య పురస్కారమును" ఇవ్వనున్నారు. విశిష్టాద్వైత సాహిత్యగ్రంథాలు (పద్యకావ్యాలు, వ్యాససంపుటాలు) 2019 - 2023 సంవత్సరాల్లో ప్రచురించబడి ఉండాలి. పురస్కారం క్రింద రూ.5000/-, శాలువా, మెమొంటోతో సత్కరిస్తారు. పరిశీలన నిమిత్తం నాలుగు ప్రతులు 29 ఫిబ్రవరి 2024 లోగా డాక్టర్ టి. శ్రీరంగస్వామి, అధ్యక్షులు, శ్రీలేఖసాహితి, ఇం.నం. 27-14-53, లిటిల్ సోల్జర్స్ స్కూల్ లేన్, మండల కార్యాలయము ఎదురుగ, హసన్ పర్తి 506371, హన్మకొండ వరంగల్ తెలంగాణ, ఫోన్ నం. 99498 57955.

ఉగాది బాలల కథల పోటీ -2024

ఉగాది సందర్భంగా బాలల్లో సాహిత్య అభిరుచి పెంపొందించి, తద్వారా వారిలో దాగివున్న సజనాత్మకతను వెలికితీయాలనే ఉదేశ్యంతో సిద్దిపేట జిల్లా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థుల నుండి కథలను ఆహ్వానిస్తున్నారు. ప్రథమ (1500/-), రెండు ద్వితీయ బహుమతులు (1000/-), మూడు తతీయ బహుమతులు (500/-), 12 ప్రత్యేక బహుమతుల (300/-)ను ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు మర్పడగ చెన్నకష్టారెడ్డి అందిస్తున్నారు. హామీ పత్రంతో పాటు విద్యార్థులు రాసిన కథలను "కన్వీనర్, ఉగాది కథల పోటీ,ప్రతిభ డిగ్రీ కళాశాల, మెదక్ రోడ్ సిద్దిపేట-502103 చిరునామా కు 2024 జనవరి, 31వ తేదీలోగా పంపగలరు. వివరాలకు 9959007914 నంబర్ లో సంప్రదించవచ్చు.

పోస్టు కార్డు కథల పోటీ


సాహితీ కిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి 83వ జన్మదినం సందర్భంగా సాహితీకిరణం ఆధ్వర్యంలో పోస్టుకార్డుల కథల పోటీ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో 5 బహుమతులు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున వుంటుంది. కథ పోస్టు కార్డుపైనే సామాజిక అంశంతో రాయాలి. ఎంపికైన 83 కథలతో కథా సంకలనం ప్రచురిస్తారు. రచయితలు కథలను ఫిబ్రవరి 29 లోపు 'ఎడిటర్, సాహితీకిరణం, 11-13-154, రోడ్ నెం.3, అలకాపురి, హైదరాబాద్ - 500102 చిరునామాకు పంపాలి. వివరాలకు : 9849882783 నెంబరును సంప్రదించవచ్చు.

రజనీశ్రీ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారానికి నవలల ఆహ్వానం

ప్రముఖ నటులు, కవి, నాటక రచయిత, నాట్యాచార్యులు రజనీశ్రీ రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారం జాతీయ సాహిత్య పరిషత్- కరీంనగర్ నవలలను ఆహ్వానిస్తుంది. జనవరి1, 2014 నుండి 31 డిసెంబర్ 2023 లోగా ముద్రించబడిన స్వంత నవలలు (అనువాదాలు వద్దు) నాలుగు ప్రతులను 'గాజుల రవీందర్, ఇ.నం. 8-3-255/1, రామచంద్రాపూర్ కాలనీ, రోడ్ నంబర్ 12, భగత్ నగర్, కరీంనగర్ -505001' చిరునామాకు ఫిబ్రవరి 10, 2024 లోపు పంపాలి. వివరాలకు గాజుల రవీందర్, 9848255525.

చెలిమెలు

నేనేమో
అన్నం ఉడికిందో లేదోనని
ఓ మెతుకును పట్టి చూసాను
రైతుకు చక్కిలిగింతలు పెట్టినట్లనిపించి
గిన్నె నిండా తెల్లగా నవ్వుతున్నాడు
భలే పెళ్ళిళ్ళు
అక్షింతలు వేసేదగ్గర
పేద్ద లైను
ఉడికిన అక్షింతలు తినే దగ్గర
పొడవైన నైలు
అన్నం తినకుండా
బడికొచ్చిన పిల్లాడికి
పుటాకార కటకం గురించి
టీచర్
ఎంత చెప్పినా అర్థం కావటం లేదు
చివరికి
నీ పొట్ట చూసుకోరా నాయనా
అదే గొప్ప ఉదాహరణ అన్నాడు
మన భవిష్యత్ భద్రత కోసం
తాత ముత్తాతలు



అన్ని దిక్కుల్లో
బందోబస్తుగా నిలిపిన
రక్షకభటులు
ఈ వృక్షాలు
కీచురాళ్ళది
మాంఛి అంపైరింగ్
నోట్లో విజిళ్ళతో
నైటంతా ఊదుతూనే
చీకటిని ఆటలాడిస్తున్నాయి

- నలిమెల భాస్కర్,
9704374081

శ్రీరామ జ్యోతుల పేరుతో మరో కుట్ర

- మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు మోడీ కుయుక్తులు
- ఆరుగ్యారంటీలను తక్షణం అమలు చేయాలి
- కేరళ తరహాలో రేషన్ కింద 14 రకాల వస్తువులివ్వాలి
- ఐద్వా వర్క్ షాప్‌లో : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేందుకు రాజకీయాలకు మతం రంగు పులముతోందని అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. ప్రతి ఇంటా శ్రీరామ జ్యోతులను వెలిగించి మరో దీపావళి పండుగలాగా చేయాలనే పిలుపు వెనుక బీజేపీ అధికారవాంఛ, కుట్రపూరిత వైఖరి దాగుందన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు బండి పద్మ అధ్యక్షతన ఖమ్మంలోని ఓ మామిడి తోటలో ఆదివారం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో మల్లు లక్ష్మి ప్రసంగించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అన్ని గ్రామాలకు బస్సులను నడిపి మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కేరళ తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్‌ను.. జనగణన అనంతరం చేస్తామని బీజేపీ ప్రకటించడం మహిళలను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం, పేదరికం, రైతుల ఆత్మహత్యలు, మహిళలపై హింస, వేతన వ్యత్యాసాలు నిర్మూలించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉండాలని కోరారు. మహిళా సాధికారత సాధన, నిర్ణయాధికారం, ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వాములను చేయాలన్నారు. ఇవన్నీ అమలు చేయకపోతే మహిళలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గవీటి సరళ, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి, మనువాదాన్ని ముందుకు తీసుకొచ్చేందుకు పూనుకుందన్నారు. డార్విన్ పరిణామ క్రమాన్ని, చరిత్ర పాఠ్యాంశాలను, సైన్స్‌లోని పలు అంశాలను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం యత్నించడం సబబు కాదని తెలిపారు. స్థానిక మహిళా సమస్యలను తెలుసుకొని, వాటి ప్రాతిపదికన అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వర్క్‌షాప్‌లో జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు రమణ, మెహరున్నీసా బేగం, పత్తిపాక నాగ సులోచన, పయ్యావుల ప్రభావతి, టి. కృష్ణవేణి, అమరావతి, అజిత, విజయ, బేబీ, కుమారి, బెల్లం లక్ష్మి, పకీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పీఎంఓ అధికారిపై సీబీఐ చార్జిషీట్

న్యూఢిల్లీ : పీఎంఓ అధికారిగా మోసం, పీఎంఓ పేరును దుర్వినియోగం చేసిన కేసులో అహ్మదాబాద్‌కు చెందిన మయాంక్ తివారీపై సీబీఐ చార్జిషీట్ నమోదు చేసింది. మయాంక్ తివారీ పిఎంఓలో ఒక ఉన్నతస్థాయి అధికారిగా పనిచేస్తున్నట్టు నటిస్తూ డాక్టర్ అగర్వాల్స్ సంస్థ ప్రమోటర్లను బెదిరిస్తున్న కేసులో సుమారు మూడు నెలల పాటు విచారణ జరిపిన సీబీఐ తాజాగా న్యూఢిల్లీలోని ప్రత్యేక కోర్టులో చార్జిషీటు నమోదు చేసింది. చార్జిషీటులోని వివరాల ప్రకారం కంటి ఆసుపత్రులను నిర్వహించే డాక్టర్ అగర్వాల్స్ సంస్థ ఫ్రాంఛైజీ కోసం ఇండోర్‌లో ఆసుపత్రి నిర్వహిస్తున్న ఇద్దరు డాక్టర్లతో ఒప్పందం కుదుర్చుకుంది. వారికి సుమారు రూ.16 కోట్లను చెల్లించింది. ఒప్పందంలోని నిబంధనలను ఇండోర్‌లోని వైద్యులు ఉల్లంఘించడంతో, తమ రూ.16 కోట్లను తిరిగి ఇవ్వాలని ఇండోర్‌లోని వైద్యులను కోరింది. ఈ వివాదం హైకోర్టుకు వెళ్లగా, ఒక మధ్యవర్తిని నియమించింది. ఆ మధ్యవర్తి తన మధ్యంతర ఉత్తర్వుల్లో నాలుగు వారాల్లోగా రూ.16.43 కోట్లు చెల్లించాలని ఇండోర్ వైద్యులను ఆదేశించారు. ఇదే సమయంలో మయాంక్ తివారీ పిఎంఓ అధికారిగా నటిస్తూ డాక్టర్ అగర్వాల్స్ ప్రమోటర్లపై బెదిరింపులకు దిగాడు. రూ.16 కోట్లను మరిచిపోవాలని, ఇండోర్ వైద్యులతో సమస్యను పరిష్కరించుకోవాలని బెదిరించసాగాడు. ఈ విషయం తెలిసిన పీఎంఓ సీబీఐకి ఫిర్యాదు చేసింది. విచారణ ప్రారంభించిన సీబీఐ అహ్మదాబాద్, ఇండోర్‌లలో సోదాలు నిర్వహించి, పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుంది.

భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు..

ముగ్గురు మాల్దీవుల మంత్రులపై వేటు

న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవలి లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వీటిపై భారత్‌తోపాటు అంతర్జాతీయంగానూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో దిద్దుబాటు చర్యలకు దిగిన మాల్దీవుల ప్రభుత్వం.. ముగ్గురు మంత్రులపై వేటు వేసింది. సామాజిక మాధ్యమాల్లో వివాదాస్పద పోస్టులు పెట్టిన వారిని పదవి నుంచి తప్పించినట్టు మాల్దీవుల విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే, ఎవరిపై చర్యలు తీసుకున్నారనేది మాత్రం వెల్లడించలేదు. మాల్దీవుల స్థానిక మీడియా ప్రకారం, మరియం షియునా, మాల్షాతోపాటు మరో మంత్రి హసన్ జిహాన్‌లను మంత్రి పదవుల నుంచి తప్పించినట్లు సమాచారం.

రాజస్థాన్‌తో విద్యుత్ ఒప్పందంపై శ్వేతపత్రం విడుదలకు

నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్



శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్ రాష్ట్ర విద్యుత్ అభివృద్ధి కార్పొరేషన్ (జేకేఎస్‌పీడీసీ)కు, రాజస్థాన్ ఊర్జ వికాస్ అండ్ ఐటీ సర్వీసెస్ లిమిటెడ్‌కు మధ్య కుదిరిన విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని నేషనల్ కాన్ఫరెన్స్ తెలిపింది. ఈ ఒప్పందం విషయంలో వ్యక్తమవుతున్న అనుమానాలను నివృత్తి చేయాలని, ఇది జమ్మూకాశ్మీర్ ప్రజలకు ఏ విధంగా ప్రయోజనం చేకూరుస్తుందో వివరిస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

'సాధారణంగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాల కాలపరిమితి గరిష్టంగా 20 సంవత్సరాలు ఉంటుంది. అయితే ఈ ఒప్పందం 40 సంవత్సరాల పాటు అమలులో ఉండేలా సంతకాలు చేశారు. ముందుగా నిర్ణయించిన ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తారు. అయితే ఆ ధర ఎంతో తెలియదు. ఈ ఒప్పందం ద్వారా తమ వనరులను కొల్లగొడతారేమోనని కాశ్మీర్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు' అని ఆ ప్రకటనలో వివరించారు. ఈ నెల 3వ తేదీన రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ రాజస్థాన్ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకుంది. జమ్మూకాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఉన్న రాటిల్ జల విద్యుత్ ప్రాజెక్ట్ నుండి విద్యుత్ కొనుగోలుకు ఈ ఒప్పందాన్ని ఉద్దేశించారు. రాష్ట్రం తీవ్రమైన విద్యుత్ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను విక్రయిస్తోందని నేషనల్ కాన్ఫరెన్స్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

సుదూర కలగా సర్కారీ కొలువు

నిరుద్యోగులకు కష్టంగా మారిన ప్రభుత్వ ఉద్యోగాలు

- అవకతవకలు, రిజర్వేషన్ల గొడవ, కోర్టుల్లో కేసులు పెండింగ్
- మధ్యప్రదేశ్‌లో ఈ ఏడాదీ ఉద్యోగాల భర్తీ అనుమానమే
- ఆందోళనలో నిరుద్యోగ యువత

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు పొందటం అక్కడి నిరుద్యోగులకు కష్టతరంగా మారింది. సర్కారీ కొలువు కోసం ఏండ్లుగా కష్టపడుతున్న యువతీ, యువకులకు ఈ ఏడాదిలోనూ వారి కలలు సాకారమయ్యే పరిస్థితులు కనబడటం లేవు. రిజర్వేషన్ల అంశం, నియామకాల్లో అవకతవకలు, కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉండటం వంటివి వీటికి కారణాలుగా కనబడుతున్నాయి.

మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీపీఎస్సీ) 2024లో 60 మంది సెకండ్-గ్రేడ్ ఆఫీసర్లు (గ్రూప్ బీ)ను నియమించుకోవటానికి గతేడాది డిసెంబర్ 31న ఒక ప్రకటనను ప్రచురించింది. ఇది దశాబ్ద కాలంలో అత్యల్పమైనది. ఇందులో డిప్యూటీ కలెక్టర్లు 15, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పోస్టులు 22 కలిపి ఏడు విభాగాలకు మాత్రమే పోస్టుల భర్తీకి కమిషన్ ప్రకటన చేసింది. 2024 క్యాలెండర్ ఇయర్ లాగా, గత ఐదేండ్లలో 2019 నుంచి 2023 మధ్య, సెకండ్ గ్రేడ్ ఆఫీసర్ల కోసం 1808 ఖాళీలకు మాత్రమే కమిషన్ నోటిఫికేషన్‌లు జారీ చేసింది. అయినప్పటికీ, 2019, 2020 సంవత్సరాల్లో రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తి కాలేదని నిరుద్యోగులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

పోటీ పరీక్షల్లో అవినీతి, అవకతవకల ఆరోపణలతో పాటు, 27 శాతం ఓబీసీ రిజర్వేషన్‌పై వివాదం, పెరుగుతున్న కోర్టు వ్యాజ్యాలు, పట్వారీ పరీక్షపై ఇటీవలి వివాదం రాష్ట్రంలో రిక్రూట్‌మెంట్‌ను దాదాపుగా నిలిపివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందు, అంటే గతేడాది జులైలో 6,000 మంది పట్వారీల రిక్రూట్‌మెంట్‌లో 'ఫౌల్ ప్లే' అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తింది. ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి రాజేంద్ర కుమార్ వర్మ నేతృత్వంలో విచారణకు ఆదేశించారు. కానీ దర్యాప్తు బృందం అనేక పొడిగింపులను ఇచ్చింది. ఆరు నెలల తర్వాత కూడా అది ఇంకా కొనసాగుతుండటం గమనార్హం.

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులను నియమించేందుకు రెండు ఏజెన్సీలు ఉన్నాయి. అవి, మధ్యప్రదేశ్ ఉద్యోగుల ఎంపిక బోర్డు (ఎంపీఈఎస్‌బీ), మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీపీఎస్సీ). ఎంపీపీఎస్సీ రెండో గ్రేడ్ అధికారులను నియమించే బాధ్యతను కలిగి ఉంటుంది. అయితే ఎంపీఈఎస్‌బీ గ్రేడ్-3, కొంతమంది గ్రేడ్-4 ఉద్యోగులను నియమిస్తుంది. ఎంపీఈఎస్‌బీని గతంలో వ్యాపమ్ అని పిలిచేవారు. ఇది వ్యాపమ్ స్కామ్‌గా అపఖ్యాతి పాలైన తర్వాత మూడుసార్లు పేరు మార్చబడటం గమనార్హం. "పట్వారీ పరీక్ష వివాదం నుంచి 27 శాతం ఓబీసీ రిజర్వేషన్‌పై కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు అన్ని నియామక ప్రక్రియలను నిలిపివేసాయి" అని ఎంప్లాయీ సెలక్షన్ బోర్డ్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. "అంతేకాకుండా, విచారణ కారణంగా ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహించడానికి బోర్డు నియమించిన బెంగళూరుకు చెందిన ప్రయివేట్ కంపెనీ ఎడ్యుక్విటీ కెరీర్ టెక్నో ప్రయివేట్ లిమిటెడ్‌కు వారి ప్రమేయం ఉన్నందున డిపార్ట్‌మెంట్ కొత్త ప్రాజెక్ట్‌లను కేటాయించలేదు" అని చెప్పారు.మధ్యప్రదేశ్ ప్రొఫెషనల్ ఎగ్జామినేషన్ బోర్డ్ (ఎంపీపీఈబీ)గా పిలువబడే ఎంప్లాయీ సెలక్షన్ బోర్డ్ (ఈఎస్‌బీ) ఫిబ్రవరి 2021లో 862 పోస్టులకు అగ్రికల్చర్ ఆఫీసర్ల రిక్రూట్‌మెంట్ ఫలితాలను ప్రకటించింది. అయితే, ఇందులో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చిన తర్వాత ప్రభుత్వం విచారణ ప్రారంభించి, పరీక్షను రద్దు చేసింది.



వివిధ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో ఫౌల్ ప్లే ఆరోపణల కారణంగా ఆశావహులు హైకోర్టుల జోక్యాన్ని కోరవలసి వచ్చింది. మధ్యప్రదేశ్ హైకోర్టులోని మూడు బెంచ్‌ల ముందు 223 కేసులు, సుప్రీంకోర్టులో నాలుగు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కమల్‌నాథ్ నేతృత్వంలోని మధ్యప్రదేశ్ ప్రభుత్వం 2019, మార్చ్‌లో రాష్ట్రంలో 14 శాతం ఉన్న ఓబీసీ కోటాను 27 శాతానికి పెంచింది. దీనిపై నిర్ణయం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నది.

రాష్ట్రంలో 41.87 లక్షల మంది నిరుద్యోగ యువకులు ఉన్నట్టు సమాచారం. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగ అంశం కీలకంగా మారింది. ఇందులో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భోపాల్‌లోని లాల్ పరేడ్ గ్రౌండ్‌లో 2022 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఒక సంవత్సరంలో 1.17 లక్షల ప్రభుత్వ పోస్టులను భర్తీ చేస్తానని ప్రకటించారు.

అయితే, కాంట్రాక్టు, జాతీయ ఆరోగ్య మిషన్ సిబ్బందితో సహా సీ, డీ గ్రేడ్‌లకు 58,631 మందిని మాత్రమే నియమించుకున్నట్టు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. పట్వారీ రిక్రూట్‌మెంట్ పరీక్ష వివాదాన్ని రేకెత్తించిన తర్వాత దాదాపు 35,000 పోస్టుల ఫలితాలు పెండింగ్‌లో ఉన్నాయి. రెండు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఇంకా మిగిలిన పోస్టుల కోసం ప్రకటనలను ప్రచురించాల్సి ఉంది.

వచ్చే ఐదేండ్లలో ఖాళీగా ఉన్న 2.5 లక్షల పోస్టులను భర్తీ చేస్తామని బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. 27 శాతం ఓబీసీ రిజర్వేషన్ అంశం, కోర్టు వ్యాజ్యాలే అతిపెద్ద సమస్య అని అధికారులు చెప్తున్నారు. అయితే, బీజేపీ సర్కారు మళ్లీ అధికారంలోకి వచ్చినందున ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

కక్ష సాధింపు చర్యలు ఆపండి

- హర్యానా ప్రభుత్వానికి విద్యావేత్తల డిమాండ్
- మహిళా ప్రొఫెసర్‌కు సంఘీభావం

న్యూఢిల్లీ : దుండగుల ట్రోలింగ్, పోలీసుల ఎఫ్ఐఆర్‌తో మానసిక క్షోభను అనుభవిస్తున్న జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సమీనా దల్వాయ్‌కు ఐదు వందల మందికి పైగా విద్యావేత్తలు సంఘీభావం ప్రకటించారు. మీ వెనుక మేమున్నామంటూ మద్దతు తెలిపారు. దల్వాయ్‌కి వ్యతిరేకంగా ఇటీవల ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున దుష్ప్రచారం జరిగింది. ఆమెను లక్ష్యంగా చేసుకొని దారుణంగా ట్రోలింగ్ చేశారు. ఏ తప్పూ చేయకపోయినా ప్రొఫెసర్‌పై ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. దల్వాయ్ తన తరగతి గదిలో డేటింగ్ యాప్ 'బంబుల్'ను బోధనా సాధనంగా ఉపయోగించడమే ఆమె చేసిన నేరం. దీనిపై విద్యార్థులు ఎవరూ ఫిర్యాదు చేయకపోయినప్పటికీ కక్ష సాధింపు చర్యలు మొదలయ్యాయి. దల్వాయ్‌పై విషం చిమ్మేందుకు ఆమె మైనారిటీ గుర్తింపు, రాజకీయ విశ్వాసాలపై దాడి చేశారు. తరగతి గదిలో లైంగికత్వం, రాజకీయాలపై చర్చించడం మహిళల గౌరవానికి భంగకరంగా, విద్యార్థులపై వివక్ష చూపినట్లుగా భావించరాదని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రామచంద్ర గుహ, నందితా నారాయణ్, అచిన్ వనైక్, నందినీ సుందర్, తనికా సర్కార్, హర్బన్స్ ముఖియా తదితర విద్యావేత్తలు ఓ ప్రకటన విడుదల చేశారు.

గత కొద్ది వారాలుగా సమీనా దల్వాయ్ ఎదుర్కొంటున్న అగ్ని పరీక్షపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రజాస్వామ్య స్ఫూర్తికి విద్య కీలకమైనది. భారతీయ విశ్వవిద్యాలయాలపై జరుగుతున్న దాడుల పర్వంలో ప్రొఫెసర్ సమీనా దల్వాయ్‌పై జరిగినది తాజా దాడి. నవంబర్ 7న పాలస్తీనా అంశంపై యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఈ-మెయిల్‌లో అభిప్రాయాలు ఇచ్చిపుచ్చుకోవడం జరిగింది. ఇది ట్రోల్ చేసే వారికి లీక్ అయింది. దీంతో వారంతా దల్వాయ్‌పై హిందూ ఫోబియా కలిగిన వ్యక్తిగా ముద్ర వేశారు. పది రోజుల తర్వాత దల్వాయ్ తరగతిలో బోధిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రత్యక్షమయ్యాయి. ఆమె డేటింగ్ యాప్ బంబుల్‌పై విద్యార్థులతో చర్చించారు. అయితే అది ఓ బోధనాంశం.

న్యాయ శాస్త్రాన్ని అభ్యసిస్తున్న మూడో సంవత్సరం విద్యార్థులకు ఆమె బోధిస్తున్నారు. ఆ సందర్భంగా డేటింగ్ యాప్‌ను ఓ బోధనా సాధనంగా ఆమె ఉపయోగించారు. కొందరు దుండగులు తరగతి గదిలో దీనిని రికార్డు చేసి సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేశారు. దీనిపై హర్యానా మహిళా కమిషన్ దర్యాప్తు జరిపింది. దల్వాయ్ తప్పు చేశారని తేల్చింది. జరిగిన ఉదంతంపై వివరణ ఇచ్చే అవకాశం కూడా లేకుండా ఆమెకు యూనివర్సిటీ అధికారులు షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఆ తర్వాత హెచ్చరిక జారీ చేశారు. రాజకీయ ఒత్తిడులే దీనికి కారణం' అని విద్యావేత్తలు ఆ ప్రకటనలో వివరించారు. దల్వాయ్‌పై కక్ష సాధింపు చర్యలకు వెంటనే స్వస్తి చెప్పాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మోడీ స్కూల్‌కు విద్యార్థుల అధ్యయన యాత్రలు

- ఇందుకోసం విద్యా మంత్రిత్వ శాఖ ప్రత్యేక పోర్టల్ ప్రారంభం
- ఏడాది పాటు కార్యక్రమం విద్యార్థుల్లో మోడీకి ప్రచారం కల్పించే యత్నం
- కేంద్రం తీరుపై సామాజికవేత్తలు, ప్రతిపక్ష పార్టీ నాయకుల ఆందోళన

న్యూఢిల్లీ: గుజరాత్‌లోని వాద్నాగర్‌లోని ప్రధాని మోడీ చదువుకున్న పాఠశాలను దేశవ్యాప్తంగా విద్యార్థులు సందర్శించే కార్యక్రమం వివరాలతో కూడిన పోర్టల్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. ప్రేరణ అనే ప్రోగ్రామ్‌లో పాల్గొనటానికి 9-12 తరగతి విద్యార్థులు పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. దరఖాస్తుదారులు మూడు దశల ఎంపిక ప్రక్రియ ద్వారా వెళ్తారు. ఇందులో చిన్న వీడియోను రికార్డ్ చేయడం, వ్యాసాలు లేదా కవితలు లేదా కథలు రాయటం, 'ప్రేరణ కోసం



నన్ను ఎందుకు ఎంచుకోవాలి' లేదా ' 2047పై నా విజన్ ఆఫ్' వంటి అంశాలపై సృజనాత్మక వ్యక్తీకరణలు రాయటం వంటి కార్యకలాపాలు ఉంటాయి.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రకారం.. కనీసం ఒక సంవత్సరం పాటు కొనసాగే కార్యక్రమంలో పాల్గొనటానికి ప్రతి జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులతో 20 మందితో కూడిన బ్యాచ్‌లు(10 మంది బాలికలు 10 మంది అబ్బాయిలు) ఎంపిక చేయబడతాయి. యువతను మార్పునకు ఉత్ప్రేరకాలుగా మార్చటం కోసం ప్రేరేపించడానికి ప్రేరణను ప్రారంభించాలని ప్రభుత్వం తన ప్రణాళికను 2022, జూన్‌లో ప్రకటించింది.

ప్రధాని మోడీ 1956లో 1వ తరగతిలో చేరిన ఈ ప్రాథమిక పాఠశాల 1888లో స్థాపించబడింది. ఈ ప్రాథమిక పాఠశాలలో వారం రోజుల పాటు అధ్యయన యాత్ర నిర్వహించబడుతుంది. ఇందులో పలు అంశాలు, కార్యక్రమాలు ఉన్నాయి. ది వాద్నగర్ కుమార్ శాల నెం.1 2018 వరకు పని చేసింది. దీనిని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) పునరుద్ధరించింది. ఇప్పుడు ఇది 'ప్రేరణ' స్కూల్‌గా పిలవబడుతుంది.

విద్యార్థుల అధ్యయన యాత్ర కోసం గుజరాత్‌లో మోడీ చదువుకున్న పాఠశాలను ఎంచుకోవటం వెనకున్న ఉద్దేశం ఏమిటనీ సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇందు కోసం స్వాతంత్ర్య సమరయోధులు విద్యనభ్యసించిన ప్రదేశాలు, విద్యా సంస్థలు వంటివి ఉపయోగిస్తే విద్యార్థులకు అసలైన ప్రేరణగా ఉంటుందని వారు సూచిస్తున్నారు. విద్యార్థుల మెదళ్లలో మోడీని గొప్ప నాయకుడిగా చిత్రీకరించటానికే కేంద్రంలోని అధికార బీజేపీ సర్కారు యత్నిస్తున్నదని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇందుకు అధికారాన్ని సైతం దుర్వినియోగం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

నవయుగపై ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు

- సిల్క్యారా సొరంగ ప్రమాదంపై ఆర్‌టీఐ సమాధానం

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో నిర్మాణంలో ఉన్న సిల్క్యారా సొరంగంలో చోటుచేసుకున్న ప్రమాదంలో టన్నెల్‌లో చిక్కుబడిపోయిన 41 మంది కార్మికులు 17 రోజుల పాటు క్షణమొక యుగంలా గడిపి చివరికి సురక్షితంగా బయటపడిన సంగతి తెలిసిందే. అయితే ప్రమాదానికి గురైన అండర్‌పాస్ నిర్మాణాన్ని చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థ నవయుగపై ఇప్పటి వరకూ కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు జాతీయ రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఐడీసీఎల్) ఇచ్చిన సమాధానం ఇది. ఈ కార్పొరేషన్ కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అధీనంలో ఉంటుంది. నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ ఈ సొరంగ నిర్మాణాన్ని చేపట్టింది.

ఆర్‌టీఐ కింద అజయ్ బోస్ అడిగిన ప్రశ్నకు ఎన్‌హెచ్ఐడీసీఎల్ (బార్‌కోట్) జనరల్ మేనేజర్ కల్నల్ ప్రదీప్ పాటిల్ సమాధానం ఇస్తూ ప్రమాదంపై జరిగిన విచారణకు సంబంధించి నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. విచారణ కమిటీ గత నెల 13-15 తేదీల మధ్య ఘటనా స్థలాన్ని సందర్శించిందని, అయితే కమిటీ నివేదికను ఇంకా ప్రచురించలేదని



వివరించారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో నాగపూర్-ముంబయి సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై జరిగిన ప్రమాదంలో 20 మంది కార్మికులు, ఇంజినీర్లు మరణించిన ఘటనను మరువక ముందే మూడు నెలల తర్వాత సిల్క్యారా సొరంగంలో ప్రమాదం చోటుచేసుకుంది. దాని ప్రధాన కాంట్రాక్టర్ కూడా నవయుగ సంస్థే. అయితే సబ్-కాంట్రాక్టర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. ఎక్స్‌ప్రెస్‌వేలో కొంత భాగాన్ని నిర్మించేందుకు సబ్-కాంట్రాక్ట్ ఇచ్చారు. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పటికీ చార్‌ధామ్‌ను సందర్శించేందుకు వీలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం సిల్క్యారా సొరంగ నిర్మాణాన్ని చేపట్టిన విషయం తెలిసిందే.

దళిత యువకుడు, ముస్లిం యువతిపై కర్నాటకలో మూకదాడి

- తొమ్మిదిమంది అరెస్టు

బెంగళూరు : బహిరంగ ప్రదేశంలో కూర్చొని మాట్లాడుకుంటున్న దళిత యువకుడు, ముస్లిం యువతిపై దాడి చేసి, వారిని నిర్బంధించి ప్లాస్టిక్ పైపులు, ఇనుప రాడ్లతో తీవ్రంగా కొట్టారు. కర్నాటకలోని బెళగావిలో శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. సిఎం యువ నిధి పథకానికి దరకాస్తు చేసేందుకు 18 ఏళ్ల దళిత యువకుడు సచిన్ లమాని, 22 ఏళ్ల ముస్లిం యువతి ముస్కాన్ పటేల్ శనివారం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లారు. భోజన విరామ సమయం కావడంతో ఆ తర్వాత రావాలని అక్కడి సిబ్బంది తెలిపారు. దీంతో వారిద్దరూ బెళగావిలోని కిల్లా సరస్సు వద్దకు చేరుకుని అక్కడ కూర్చొన్నారు. కొందరు ఆకతాయిలు సచిన్, ముస్కాన్ వద్దకు వచ్చి, మీరెవరంటూ ప్రశ్నించారు. ఆ మహిళ తన బంధువని సచిన్ చెప్పగా, ఇద్దరి పేర్లు అడిగారు. ముస్లిం మహిళతో కలిసి ఎందుకు ఉన్నావంటూ సచిన్‌ను ప్రశ్నించి వేధించారు. ఇంతలో మరో 13 మంది అక్కడకు చేరుకున్నారు. వారిద్దరిని అక్కడి నుంచి తీసుకెళ్లి గదిలో నిర్బంధించారు.

తిట్టడంతోపాటు ప్లాస్టిక్ పైపులు, ఐరన్ రాడ్లతో సచిన్‌ను కొట్టారు. అతడి గొంతు నొక్కారు. ముస్కాన్‌పై కూడా దాడి చేశారు. బలవంతంగా మొబైల్ ఫోన్స్, వారి వద్ద ఉన్న రూ.7,000 నగదు లాక్కున్నారు. శనివారం సాయంత్రం వరకు వారిద్దరిని వేధించారు. ఆ తర్వాత బెదిరించి వారిని విడిచిపెట్టారు. అనంతరం బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తొమ్మిది మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

అబద్ధాలు ప్రచారం చేసి

రాజకీయ పబ్బం సరికాదు

- బ్యాంకులను దోచిన నీరవ్‌మోడీ ప్రధానికి బంధువైనట్టేనా?
- నా ఇంటి పేరున్న వ్యక్తి ఉంటే మా బంధువేనా?
- 20ఏండ్ల రాజకీయజీవితంలో ఒక్క తప్పు చేయలేదు
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు : బోయినపల్లి వినోద్ కుమార్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి
నిజం గడపదాటక ముందే అబద్ధం ఊరంతా తిరిగి వస్తుంది' అన్న రీతిలోనే తనపై వచ్చిన తప్పుడు వార్తలు, ఆరోపణలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయని, ఇంత అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడం సరికాదని కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. బ్యాంకులను దోచి విదేశాలకు పారిపోయిన నీరవ్‌మోడీ అనే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీకి బంధువు అవుతారా అంటూ ప్రశ్నించారు. తన 20ఏండ్ల రాజకీయ జీవితంలో ఒక్క తప్పు కూడా చేయలేదని, విలువలతో కూడిన రాజకీయమే చేశానని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రతిమా హోటల్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జెన్ కోలో సీఎండీ ప్రభాకర్‌రావు అదే శాఖలో బోయినిపల్లి సరితరావుకు ఉద్యోగం ఇచ్చారని, నెలకు రూ.1.50లక్షల జీతభత్యాలు ఇస్తున్నారని, ఆ యువతి తన బంధువు అని మాట్లాడటంతోపాటు సోషల్‌మీడియాలో ప్రచారం చేశారని తెలిపారు. తీన్మార్ మల్లన్న తన ఛానెల్‌లో కూడా ప్రసారం చేశారన్నారు. 'కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు' బీజేపీ, కాంగ్రెస్ వాళ్లతో సహా కొందరు సోషల్ మీడియా వాళ్ళు కూడా దుష్పచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తన మిత్రులు, బంధువులు ఫోన్లు చేశారని తెలిపారు. కనీసం సరితారావు అనే పేరుతో తన బంధువుల్లో కూడా ఎవరూ లేరని, ఈ విషయాన్ని నిర్ధారించుకోకుండా, తన వివరణ తీసుకోకుండా తప్పుడు ప్రసారాలు చేయడం దారుణమన్నారు. దీనిపై బండి సంజయ్.. బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రత్యర్థులు ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని, బండి సంజయ్, అతడి అనుచరులు ఇలాంటి దిక్కుమాలిన వ్యవహారం చేయడం సరికాదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ సర్దార్ రవిందర్ సింగ్, మేయర్ సునీల్ రావు, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మెన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఐఎఎఫ్ మరో ఘనత

- రాత్రి వేళ కార్గిల్ ఎయిర్‌స్ట్రిప్‌పై విమానం ల్యాండింగ్

శ్రీనగర్ : కార్గిల్ ఎయిర్‌స్ట్రిప్‌లో నైట్ ల్యాండింగ్ మిషన్‌తో భారత వైమానిక దళం (ఐఎఎఫ్) మరో మైలురాయి సాధించింది. 8,800 అడుగుల ఎత్తులో హిమాలయ పర్వతాలపై ఉన్న జమ్ముకశ్మీర్‌లోని కార్గిల్ ఎయిర్‌స్ట్రిప్‌పై రాత్రి సమయంలో సి-130జె విమానాన్ని తొలిసారి ల్యాండ్ చేసినట్లు ఐఎఎఫ్ ఆదివారం ప్రకటించింది. సవాళ్లతో కూడిన అననుకూల వాతావరణం, ఎత్తైన కొండ ప్రాంతాలు వంటి పరిస్థితుల్లో టెర్రైన్ మాస్కింగ్ టెక్నిక్‌ల ద్వారా ఆదివారం తెల్లవారుజామున ఐఎఎఫ్ సామర్థ్యాలను ప్రదర్శించినట్లు పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది. మిషన్‌కు సంబంధించిన వీడియో క్లిప్‌ను ఐఎఎఫ్ షేర్ చేసింది. గరుడ్ కమాండోల శిక్షణలో భాగంగా ఈ విన్యాసం చేసినట్లు తెలిపింది. ఐఎఎఫ్ సి -130 జె విమానానికి నాలుగు టర్బోప్రాప్ ఇంజిన్లు ఉంటాయి. భద్రతా బలగాలు, యుద్ధ సామాగ్రి తరలింపులో ఈ విమానాలు ముఖ్యపాత్ర పోషిస్తుంటాయి. ఐఎఎఫ్‌లో సి-130జె విమానాలు 12 ఉన్నాయి.

టీఎంసీ నాయకుడి కాల్చివేత

కోల్‌కతా : తృణమూల్ కాంగ్రెస్ నాయకుడిని పశ్చిమ బెంగాల్‌లో ఆదివారం దుండగులు కాల్చి చంపారు. ముర్షిదాబాద్‌కు చెందిన టిఎంసి ప్రధాన కార్యదర్శి సత్యన్ చౌధురిపై బహరంపూర్‌లో బైక్‌పై వచ్చిన దుండగులు ఆదివారం కాల్చివేశారు. స్థానికులు అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు ధ్రువీకరించారు. బైక్‌లపై వచ్చిన కొందరు వ్యక్తులు చౌధురిని చుట్టుముట్టి దగ్గరి నుంచి కాల్పులు జరిపారని స్థానిక టిఎంసి నాయకుడు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గతంలో కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌధురితో సన్నిహితంగా మెలిగిన చౌధురి ఆపై పాలక టిఎంసిలో చేరారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు



నవతెలంగాణ మియాపూర్

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సురేందర్ కిడ్నాప్ కేసును రాయదుర్గం పోలీసులు 48 గంటల్లో ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్ రావు మీడియాకు వెల్లడించారు. కాయగూడాలో ఒక వ్యక్తి కిడ్నాప్ అయినట్టు డైలీ హండ్రెడ్ ద్వారా పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నారు. అక్కడ ఉన్న వారు బాధితుడి కజిన్ నిఖితతో వచ్చిన వారే కిడ్నాప్ చేసినట్టు అనుమానించారు. దాంతో పోలీసులు నిఖితను విచారించారు. ఆమె ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఆరు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కిడ్నాపర్లు సురేందర్ భార్యకు ఫోన్ చేసి రూ. రెండు కోట్లు డిమాండ్ చేశారు. పోలీసులు వెంటపడుతున్నారని తెలిసి కిడ్నాప్ అయిన సురేందర్‌తో తానే వారితో వెళుతున్నట్టు చెప్పించారు. ఆమనగల్ వెళ్లే సమయంలో వారి కార్ బ్రేక్‌డౌన్ కావడంతో నిఖిత ఇంకో కారు ఏర్పాటు చేసింది. సురేందర్‌ని కిడ్నాప్ చేసి తీసుకెళ్తున్న సమయంలో కర్తాల్ వద్ద ఫారెస్ట్ అధికారులు కారును ఆపారు. ఫారెస్ట్ అధికారులను చూసి కిడ్నాపర్లు పారిపోయారు. పోలీసులు సురేందర్‌ను సేవ్ చేశారు. ఈ కిడ్నాప్‌లో సురేందర్ బంధువు నిఖితతోపాటు వెంకటకృష్ణ, సురేష్ కీలకంగా వ్యవహరించినట్టు డీసీపీ తెలిపారు. నిఖితకు సురేందర్ చుట్టం కావడంతో వారి ఆర్థిక పరిస్థితులపై అవగాహన ఉండటం వల్ల కిడ్నాప్‌కు ప్లాన్ చేశారు. ఈ కిడ్నాప్ చేసిన వ్యక్తులపై గతంలో కూడా కేసులు ఉన్నాయి. నిందితులపై చట్టం ప్రకారం పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న కల్యాణం

- పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మంత్రులు
- భారీగా హాజరైన సందర్శకులు



నవ తెలంగాణ కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఆలయ గర్భగుడిలో మూలవిరాట్‌కు కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకీలో ఊరేగించారు. మేళతాళాలతో తోట బావి వద్ద నున్న మల్లన్న కల్యాణ మంటపంలోకి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు. వీరశైవ ఆగమ శాస్త్ర సంప్రదాయం ప్రకారం మహాదేవుని, పడిగన్న గారి వంశస్తుల నుంచి మల్లన్న స్వామివారికి బలిజ మేడలమ్మ గొల కేతమ్మ, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు, ముత్యాల తలంబ్రాలు, ఒడిబియ్యంతో ఊరేగింపుగా మేళతాళాలతో వేదిక వద్దకు చేర్చారు. అనంతరం మల్లన్న కల్యాణ వేడుకలు మొదలయ్యాయి. మల్లికార్జున స్వామి కల్యాణాన్ని మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని పీఠాధిపతి జగద్గురు.. వెయ్యి ఎనిమిది సిద్ధ లింగ రాజదేశి కేంద్ర శివాచార్య మహాస్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల 28 నిమిషాలకు మల్లికార్జున స్వామి, బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మల కల్యాణం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, డీపీఓ దేవకి దేవి, ఆర్డీవోలు, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

పార్లమెంటు నియోజకవర్గాలకు సమన్వయకర్తలు : నియమించిన ఏఐసీసీ

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికలకు ఏఐసీసీ సిద్ధమవుతున్నది. 28 రాష్ట్రాల్లోని ఎంపీ స్థానాలకు సమన్వయకర్తలను నియమించింది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు మంత్రులకు బాధ్యతలు అప్పగించింది. మహబూబ్‌నగర్, చేవెళ్ల స్థానాల బాధ్యతలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ఇచ్చింది. హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమన్వయం చేయనున్నారు.

ఎంపీ స్థానాలు	- సమన్వయకర్తలు వీరే...
ఆదిలాబాద్	- సీతక్క
పెద్దపల్లి	- శ్రీధర్‌బాబు,
కరీంనగర్	- పొన్నం ప్రభాకర్
నిజామాబాద్	- జీవన్‌రెడ్డి
జహీరాబాద్	- సుదర్శన్‌రెడ్డి
మెదక్	- దామోదర రాజనర్సింహ
మల్కాజ్‌గిరి	- తుమ్మల నాగేశ్వరరావు
నాగర్‌కర్నూల్	- జూపల్లి కృష్ణారావు
నల్లగొండ	- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,
భువనగిరి	- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
వరంగల్	- కొండా సురేఖ
మహబూబాబాద్,ఖమ్మం	- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
మహబూబ్‌నగర్,చేవెళ్ల	-రేవంత్‌రెడ్డి
హైదరాబాద్, సికింద్రాబాద్	- భట్టి విక్రమార్క

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కోఠి మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ బిజినెస్ అవార్డులను అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యూడల్ భావజాలం కల్గిన పురుషాధిక్య సమాజంలో ఎదురవుతున్న అవమానాలను తట్టుకుని ఎదగాలని సూచించారు. అంది వచ్చిన అవకాశాలతో, ఆకాశమే హద్దుగా తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు కష్టపడాలని అన్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫిక్కీ మహిళా విభాగం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తోందని కొనియాడారు. భవిష్యత్‌లో మరింతగా ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సోషల్ ఎంటర్ ప్రైజ్, దాతృత్వం, సుస్థిరత, విద్య, తయారీ, ఆరోగ్య సంరక్షణ తదితర 10 విభాగాల్లో సేవలు అందించిన 25 మంది మహిళలకు అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ఫిక్కీ లేడిస్ ఆర్గనైజేషన్ మాజీ జాతీయ చైర్ పర్సన్ పింకి రెడ్డి, తెలంగాణ చాప్టర్ చైర్‌పర్సన్ రీతూషా తదితరులు పాల్గొన్నారు.

సందిగ్ధం..!



- పల్లె పోరుపై ఆశావహుల్లో ఉత్కంఠ
- పంచాయతీ రిజర్వేషన్లపై స్పష్టతనివ్వని ప్రభుత్వం
- ఈ నెల 31తో ముగియనున్న పాలకవర్గాల గడువు
- ప్రత్యేకాధికారుల పాలనకు అవకాశం..!

నవతెలంగాణ–సిటీబ్యూరో

పల్లె పోరుపై సందిగ్ధం నెలకొంది. నెల రోజుల క్రితమే అసెంబ్లీ ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మరోసారి ఎన్నికలకు సమయం రానేవచ్చింది. గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు సమీపిస్తుండటంతో ఆశావహులు ఇప్పటి నుంచే పోటీకి ఉవ్విళ్లూరుతూ ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నద్ధమవుతున్నారు. అయితే ఇది వరకు ఉన్న రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలు జరుగుతాయా.. లేక కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు వాటిని ఏమైనా మారుస్తుందా.. అనే సందిగ్ధం నెలకొంది. అంతేకాదు, పంచాయతీ ఎన్నికలు సమయానికి జరుగుతాయా.. లేదా అనే సందేహాలు మొదలయ్యాయి. అయితే ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు ప్రారంభించాలని ఎన్నికల సంఘం కలెక్టర్లను ఆదేశించింది. ఆశావహులు మాత్రం ఈసారి రిజర్వేషన్లు తమకు అనుకూలంగానే ఉంటాయనే ఉద్దేశంతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనులు మొదలు పెట్టారు.

31తో ముగియనున్న సర్పంచుల పదవీకాలం

గ్రామ పంచాయతీ పాలకవర్గాలకు ప్రభుత్వం 2019లో ఎన్నికలు నిర్వహించింది. అయితే పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలైన పంచాయతీలు, జిల్లా, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీలకు కేటాయించిన రిజర్వేషన్లు పదేండ్లపాటు కొనసాగించేలా తీర్మానిస్తూ చట్టాన్ని రూపొందించింది. ఈ మేరకు 30 మార్చి 2018న ప్రభుత్వం దీనిపై ఉత్తర్వులు జారీ చేసింది. సవరించిన పీఆర్ యాక్ట్ రిజర్వేషన్ల ప్రకారం గ్రామ పంచాయతీ ఎన్నికలను 2019 జనవరి 7, 14, 25 తేదీల్లో మూడు విడతలుగా నిర్వహించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఫిబ్రవరి 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 31వ తేదీతో వారి పదవీకాలం ముగియనుంది. దీంతో ఎన్నికల నిర్వహణ అవశ్యకంగా ఏర్పడింది. ఆ దిశగానే ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొంటూ గత నెల 5వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలకనుగుణంగా అధికారులు పోలింగ్, సిబ్బంది వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఈ వివరాలను వెబ్‌సైట్‌లో సైతం నమోదు చేయనున్నారు.

ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా..?

మరో 24 రోజుల్లో ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుండటంతో ఆ లోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా.. అనే ప్రశ్న తలెత్తుతుంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో క్షేత్రస్థాయిలోనూ ఎన్నికల కసరత్తు ముందుకు సాగడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఆదేశాలు జారీ చేసినా ఎన్నికల నిర్వహణ నిర్ణీత గడువులోగా సాధ్యమయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాతనే జరిగే అవకాశముందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇదే జరిగితే జీపీల్లో ప్రత్యేకాధికారుల పాలన వచ్చే అవకాశం కన్పిస్తోంది. ఇది ఎంపీ ఎన్నికల వరకు కొనసాగే అవకాశముంటుందని అధికారులు చెబుతున్నారు.

ఇదిలా ఉంటే మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల పదవీకాలం గడువు వచ్చే ఏడాదితో ముగియనుంది. వీటికి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో పంచాయతీ ఎన్నికలతో కలిపే వాటిని నిర్వహిస్తారనే చర్చ కూడా మొదలైంది. అందుకోసం కొత్త ప్రభుత్వం సర్పంచులతోపాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీలతో పాటు జెడ్పీ చైర్మెన్ పదవుల రిజర్వేషన్లు సైతం మారుస్తుందనే ఊహాగానాల నేపథ్యంలో ఆశావహులు ఇప్పటి నుంచే తమ ప్రయత్నాలు ప్రారంభించారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరిస్తూ వారికి అవసరమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

నిర్మాణంలో ఉన్న చర్చి కూలడంతో.. ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

- ఏడుగురికి స్వల్ప గాయాలు
- సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో ఘటన



నవతెలంగాణ–కోహిర్

నిర్మాణంలో ఉన్న చర్చి కూలడంతో ఓ యువకుడు మృతి చెందగా.. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నది. ఇంకో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. జహీరాబాద్ సీఐ రాజు, కోహిర్ ఎస్ఐ విఠల్ తెలిపిన వివరాల ప్రకారం.. కోహిర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మెథడిస్ట్ చర్చికి.. ఆదివారం స్లాబ్ వేస్తుండగా.. కింది భాగంలోని చెక్కలు ఒక్కసారిగా కూలాయి. దాంతో స్లాబ్ కూడా కూలడంతో అక్కడే కూలీలుగా పనిచేస్తున్న తొమ్మిది మందికి గాయాలయ్యాయి. వారిలో ఖాసీం మొల్ల(20), రాజుకు తీవ్ర గాయాలవ్వడంతో సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఖాసీం మొల్ల మృతి చెందాడు. రాజు పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. స్వల్ప గాయాలైన మరో ఏడు మంది జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మయన్మార్‌కు చెందిన ఖాసీం మొల్ల, నేపాల్‌కు చెందిన రాజు తమ కుటుంబ సభ్యులతో కలిసి కొంత కాలంగా మండల కేంద్రమైన కోహిర్‌లో నివాసముంటూ.. మెథడిస్ట్ చర్చి నిర్మాణ పనులు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, జహీరాబాద్ డీఎస్పీ రఘు, సీఐ రాజుతో కలిసి ఘటనాస్థలాన్ని సందర్శించారు. ప్రమాదం ఎలా జరిగింది.. ఎంతమందికి గాయలయ్యాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సోనియా గాంధీ పోటీ చేస్తే ఏకగ్రీవానికి సహకరించండి

- కాళేశ్వరం బీఆర్ఎస్‌కు ఏటీఎంగా పని చేసింది
- కేంద్రానికి ఈ విషయం ముందే తెలుసు..!
- అయినా చర్యలు శూన్యం
- బీజేపీ వాగ్దానాలు బూటకం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




నవతెలంగాణ–వైరా

తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ నుంచి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తే ఏకగ్రీవానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా వైరా మండలంలోని ఆయన స్వగ్రామం స్నానాల లక్ష్మీ పురం వచ్చిన సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని తీర్చుకునేందుకు తెలంగాణ నుంచి ఆమెను పార్లమెంటుకు పోటీ చేయాలని టీపీసీసీ కోరినట్టు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ఏటీఎంగా మారిందని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్ షా పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారని, బహుశ కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇచ్చిన సమాచారం ప్రకారమే వారు మాట్లాడి ఉండవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర దర్యాప్తు సంస్థల వద్ద కాళేశ్వరం ప్రాజెక్ట్ దోపిడీ వివరాలు ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల రాజకీయ కుమ్మక్కు వల్లనే కేంద్రం ఉదాసీనంగా ఉంటుందని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీ లాగా అబద్దాలతో కాలం గడపదని స్పష్టం చేశారు. చిన్నాభిన్నమైన రాష్ట్ర పాలనను గాడిలో పెడుతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన మొదటి నెలలోనే 4వ తేదీ లోపు రాష్ట్ర ఉద్యోగులు జీతాలు తీసుకున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక అరాచకంపై శ్వేత పత్రం విడుదల చేయవలసిన అవసరం తమ ప్రభుత్వానికి ఏర్పడిందని, ప్రజలకు నిజాలు తెలియాలనే ఉద్దేశ్యమే శ్వేత పత్రం విడుదల అని తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన వాటన్నింటినీ అమలు చేస్తామని, అందుకు 100 రోజుల వ్యవధి ఉండాలని కూడా ముందే చెప్పామని, కానీ బీఆర్ఎస్ నెల గడవక ముందే అవాకులు చవాకులు పేలటం వారి విజ్ఞతకు వదిలేస్తమన్నారు. తమ ప్రభుత్వం అన్ని రంగాల్లో పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నాయకులు రాయల నాగేశ్వరరావు, శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ రావు, దొడ్డా పుల్లయ్య, పగడాల మంజుల, మున్సిపల్ చైర్మెన్ ఎస్.జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

జహీరాబాద్ పట్టణంలోని రంజోల్‌లో ఘటన



నవతెలంగాణ–జహీరాబాద్

ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని రంజోల్ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ గురుకులంలో జరిగింది. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ప్రసాద్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపిన వివరాల ప్రకారం.. తూముకుంట గ్రామానికి చెందిన స్వప్న(16).. సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ గురుకుల కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నది. అయితే ఆదివారం మధ్యాహ్నం భోజనానంతరం స్టడీ అవర్స్‌లో విద్యార్థులంతా చదువుకుంటుండగా.. స్వప్న తన ఇంగ్లీష్ పుస్తకాన్ని తీసుకువస్తానని హాస్టల్ గదికి వెళ్ళింది. తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన విద్యార్థినులు.. గదికి వెళ్లి పరిశీలించారు. గది లోపల నుంచి గడి పెట్టుకుని.. ఫ్యాన్‌కు ఉరేసుకుని స్వప్న కనిపించింది. దాంతో వెంటనే కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణితో పాటు అధ్యాపకులకు సమాచారం అందించారు. వారు ఆమెను కిందికి దింపి స్థానిక కమ్యూనిటీ వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికే స్వప్న మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ సమాచారం అందించారు. దాంతో ఆమె తల్లిదండ్రులతోపాటు తూముకుంట గ్రామస్తులు, పలు పార్టీల, సంఘాల నాయకులు పెద్ద ఎత్తున కమ్యూనిటీ వైద్యశాలకు చేరుకున్నారు. కాగా డీఎస్పీ వి.రఘు ఆస్పత్రికి చేరుకోగా.. మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు అయన్ను అడ్డుకొని వెంటనే విచారణ చేపట్టాలని, అప్పటివరకు పోస్టుమార్టం నిర్వహించేది లేదని అడ్డుకున్నారు. దాంతో డీఎస్పీ ఆధ్వర్యంలో రెవెన్యూ, వివిధ శాఖల అధికారుల బృందం కళాశాలకు వెళ్లి విచారణ చేపట్టారు.

కాగా, ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ.. కళాశాలలోనే స్వప్న చాలా చురుకైన విద్యార్థిని అని చెప్పారు. చదువులో కూడా బాగా రాణిస్తుందని, ఇలా ఎందుకు చేసుకుందో అర్థం కావడం లేదన్నారు. అనంతరం స్వప్న తండ్రి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. తమ కూతురు చావుకు కారణాలు తెలియాలని పట్టుబట్టారు. చిన్నపాటి జ్వరం వచ్చినా తక్షణమే విద్యార్థులను తీసుకెళ్లాలని కళాశాల నుంచి ఫోన్ చేసేవారన్నారు. అలాంటిది తన కూతురు ఆత్మహత్య చేసుకుంటే కనీసం చెప్పకుండా.. ఎలా కిందికి దించుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని హాస్టల్‌కు తరలించి, విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఒకచేత్తో వేతనం..మరోచేత్తో లాక్కోవడం

అగమ్యగోచరంగా ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల జీవితాలు

- రాజకీయ నాయకుల చేతుల్లో విద్యావ్యవస్థ బంధీ
- 15 మంది చేతుల్లోనే మెజార్టీ ఇంజినీరింగ్ కాలేజీలు
- టీఎస్‌టీసీఈఏ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో నిబంధనల మేరకు వేతనాలు అకౌంట్లలో వేసి తిరిగి లెక్చరర్ల నుంచి యాజమాన్యాలు వెనక్కి తీసుకుంటున్నాయనీ, ఈ విషయంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్నదని పలువురు వక్తలు ఆరోపించారు. ఫలితంగా పీహెచ్‌డీ చేసినోళ్లు కూడా రూ.20 వేలకు, రూ.30 వేలకు పనిచేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. తెలంగాణలో విద్యావ్యవస్థ రాజకీయ నాయకుల చేతుల్లో బంధీ అయిందనీ, 15 మంది నేతల చేతుల్లోనే మెజార్టీ ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయని విమర్శించారు. దీన్ని పర్యవేక్షించాల్సిన పాలకులు యాజమాన్యాలకే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. లెక్చరర్లు, టీచర్ల వేతనాల కోసం ప్రత్యేకంగా అధ్యాపకుల బోర్డు ఏర్పాటు చేసే దాకా ప్రభుత్వంపై పోరాడుతామని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ టీచర్స్, టెక్నికల్ కాలేజీస్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌టీసీఈఏ) క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెఎన్టీయూ జేఏసీ చైర్మెన్ కరుణాకర్‌రెడ్డి, టీఎస్‌టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీనివాస్, బి.అనంతరామ్, ప్రయివేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, టీపీఎల్ఎఫ్ అధ్యక్షులు తిరుమల్, టీఎస్‌టీసీఈఏ నేతలు కె.రాజుగుప్తా, సుగుణాకర్, పీవై రమేశ్, కె.రవి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల జీవితాలు గుమాస్తాల మాదిరిగా తయారయ్యాయని వాపోయారు. పీహెచ్‌డీలు చేసిన తాము పిల్లలకు మంచి చదువు చెప్పించలేని దుర్భరస్థితిలో బతుకుతున్నామన్నారు. ఏ కాలేజీలోనూ నిబంధనల మేరకు సిబ్బంది లేరని చెప్పారు. నిబంధనల ప్రకారం వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జీతాలు వేసి తిరిగి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. టీచర్లు, లెక్చరర్లకు ఉద్యోగభద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, గ్రూపు యాక్సిడెంట్ పాలసీని అమలు చేసేలా యాజమాన్యాలపై ఒత్తిడి తెస్తామన్నారు. మహిళా ఉద్యోగులకు మెటర్నిటీ లీవులను చాలా కాలేజీలు ఇవ్వడం లేదనీ, ప్రెగ్నెన్సీ అయిన లెక్చరర్లకు సెలవులు ఇవ్వకుండా ఉద్యోగం లోంచి తీసేయడం దారుణమన్నారు.



ఏపీ అంగన్‌వాడీలపై ఎస్మాను ఎత్తేయాలి

- సమ్మెకు సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో ఐసీడీఎస్ శాఖలో పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, టీచర్లపై విధించిన ఎస్మాను వెంటనే ఎత్తేయాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వేతనాల పెంపు, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ ప్రభుత్వానికి సూచించింది. అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడాన్ని నిరసిస్తూ ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ భూపాల్, జె.వెంకటేష్, ఎస్.రమ, పి.జయలక్ష్మీ, వంగూరు రాములు, వీఎస్.రావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, బి.మధు, ఎ.ముత్యంరావు, బి.మల్లేష్, కె.గోపాలస్వామి, పద్మశ్రీ, కూరపాటి రమేష్, ఎం.వెంకటేష్, కె.ఈశ్వర్‌రావు, జె.మల్లికార్జున్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సాయిబాబు, చుక్కరాములు, పాలడుగు భాస్కర్ మాట్లా డుతూ..అంగన్‌వాడీ డిమాండ్ల పట్ల ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ప్రభుత్వ మొండివైఖరి వల్లనే ఏపీలో అంగన్‌వాడీలు సమ్మె బాట పట్టారని తెలిపా రు. డిమాండ్లను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరిం చాల్సిన ప్రభుత్వం సమ్మెను అణచివేయడానికి ఎస్మాను ప్రయోగించడం దారుణమని విమర్శించారు. ఇది జగన్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని విమర్శిం చారు. ఎస్మాను తక్షణమే ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

మధ్యవర్తిత్వంతో సమస్యల పరిష్కారం

- 'రెరా' చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ



నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

మధ్యవర్తిత్వం ద్వారా బిల్డర్లు, కొనుగోలుదారుల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారయణ అన్నారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) లా కళాశాల సమావేశ మందిరంలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులకు రెరా చట్టంపై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని చెప్పారు. రెరా రిజిస్ట్రేషన్ లేకుండా రియల్ ఎస్టేట్ యాజమాన్యం ఎలాంటి వ్యాపార ప్రకటనలు, కార్యక్రమాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించి సేకరించిన నిధుల్లో 70 శాతం కచ్చితంగా అదే ప్రాజెక్టుకు వినియో గించాలనీ, 2/3 వంతు కొనుగోలుదారుల ఆమోదం లేనిదే ఎలాంటి మార్పులు చేయరాదని వివరించారు. బిల్డర్లు విధిగా వార్షిక, త్రైమాసిక ఆడిట్ నివేదికలు సమర్పించాలని చెప్పారు. కార్యక్రమంలో ఓయూ లా కళాశాలలో పిన్సిపల్, డీన్, హెచ్ఓడీగా పనిచేసి, ఉద్యోగ విరమణ పొందిన ప్రొఫెసర్ కృష్ణమాచార్యులు, రిటైర్డు ఐపీఎస్ అధికారి జనార్ధన్, లా కళాశాల ప్రిన్సిపల్ రాధిక, నిర్వాహకులు నాగార్జున, సురేష్, న్యాయవాది నంద్యాల దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి, జీపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతకుముందు ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులను ఘనంగా సత్కరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | జనవరి 08, 2024 | www.navatelangana.com

ఎల్లమ్మకు బోనాలు సమర్పించిన ఉప్పల



నవతెలంగాణ- నాగోలు

ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని హయత్‌నగర్ మండలం మర్పల్లిలోని సాయి శ్రీనివాస బాటిల్స్ కంపెనీలో ఎల్లమ్మ తల్లికి ఆదివారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్త బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న సకల జనులంతా చల్లంగా ఉండాలని ఎల్లమ్మ తల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీలో పనిచేసే కార్మికులు, ఐవీఎఫ్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నరేష్ గుప్తా, ఉప్పల సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా జానకి ధారావత్



నవతెలంగాణ - సంతోష్‌నగర్

సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా నియమితులైన జానకి ధరావత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మల్కాజిగిరి డీసీపీగా కొనసాగుతూ ఆమె ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడ బాధ్యతలు నిర్వర్తించిన బిరుదురాజు రోహిత్రాజు భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా వెళ్లిన విషయం తెలిసిందే. అనంతరం డీసీపీని పలువురు ఏసీపీలు, ఠాణాల ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది అభినందించారు. తర్వాత శు భాకాంక్షలు తెలియజేశారు.

'ఆర్యవైశ్య' ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చైతన్యపురి

కొత్తపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణను, మెడికల్ క్యాంపును ఆదివారం ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజయ్యగుప్త, జనరల్ సెక్రెటరీ వెంకటేశం, నేతి రాములు, చీకటిమల్ల అశోక్, సురేందర్ గుప్తా, ఎల్బీ కుమార్, రమణయ్య, నరేష్ గుప్తా, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

మాతృశ్రీ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ - సంతోష్‌నగర్

మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా నోవాటో ఫీస్టా 2కే 24 పేరిట నిర్వహించిన పోటీలు అందర్నీ ఆకట్టుకున్నాయి. తర్వాత మాతృశ్రీ మ్యూజిక్ బ్యాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంగీత కార్యక్రమం పలువురుని ఆకట్టుకుంది. ఇంకా మిస్ అండ్ మిస్టర్ కార్యక్రమం ప్రధానాకర్షణగా నిలిచింది. అనంతరం బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేపీ శ్రీనివాస్ రావు, సెక్రెటరీ ఎం. కృష్ణకుమార్, కోశాధికారి జూపూడి సుధాకర్, ఎంఈసీ ఎస్. ప్రిన్సిపల్ డాక్టర్ డి.హనుమంత రావు, హెచ్‌ఓడి టి. శేఖరం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అలాయి-బలాయి కార్యక్రమం



నవతెలంగాణ - సంతోష్‌నగర్

మనందరం ఐక్యతతో కలిసి ముందుకు వెళ్దామని మాజీ ఎంపీ గడ్డం వివేకానంద్ అన్నారు. హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ రోడ్డు మంద యాదవ రెడ్డి గార్డెన్‌లో జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాలల అలాయి-బలాయి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వ్యక్తుల మధ్య ప్రేమ, సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మనందరం కలిసి చిన్న చిన్న సభలు నిర్వహించడం వలన భవిష్యత్‌లో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై అవగాహన కల్పించడమే ఈ సమావేశం ముఖ్య కర్తవ్యం అని అన్నారు. మనల్ని మనం గౌరవించుకుంటూ, రాజకీయంగా సోదర భావంతో మందుకెళ్లాలని కోరారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రచురణలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జేఎంఐవి రాష్ట్ర అధ్యక్షులు కరణం కిషన్, డివిజన్ అధ్యక్షులు మన్నె రంగా, స్థానిక నాయకులు, అధికారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో అక్షింతల వితరణ కార్యక్రమం



నవతెలంగాణ -నాగోల్

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నాగోల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏడవ రోజు నాగోల్ డివిజన్‌లోని అరుణోదయ నగర్‌లో అయోధ్య రామ మందిరానికి సంబంధించిన రాముడి అక్షింతల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేంద్రనాథ్ యాదవ్, వస్పరీ మల్లేష్, డప్పు రాజు, శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్, మురళీ కృష్ణ, కుమార్ గౌడ్, జయ ప్రసాద్, ఆకుల నవీన్, అరవింద్, కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి





కేఎస్‌బీమల్టీ స్పెషాలిటీ క్లినిక్‌ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, వీరేంద్ర గౌడ్

నవతెలంగాణ-మహేశ్వరం

ధనార్జినే ధ్యేయంగా కాకుండా మెరుగైన వైద్యం అందించి హాస్పిటల్‌కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని హాస్పిటల్ యాజమా న్యానికి, వైద్య బృం దాన్ని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కాంటెస్టెడ్ కాం గ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, బిజెపి నాయకుడు తూళ్ళ వీరేందర్ గౌడ్ కోరారు. తుక్కుగూడ మున్సిపల్ కేంద్రంలోని కె. ఎస్. బి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను వారు ప్రారంభించారు. హాస్పిటల్ యాజమాన్యం వారిని శాలువాతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ చికిత్స కోసం హాస్పిటల్‌కి వచ్చే పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరలో వైద్యం అందించాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ - నాగోల్

సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కోరింది. బంజారాహిల్స్‌లోని మినిస్టర్ కాలనీలో ఉన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శనివారం రాత్రి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలు అందించాలన్నారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యం పొందిన విశ్రాంత ఉద్యోగులకు సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు నుండి నిమ్స్ ధరల ప్రకారంగా 40% కోత విధించకుండా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తిరుమలలోని పుష్పగిరి, భద్రాచలం దేవస్థానంలో ఉన్న వసతి గృహాలలో సింగరేణి ఉద్యోగులకు వసతి కల్పించినట్లుగా విశ్రాంత ఉద్యోగులకు కూడా కల్పించాలన్నారు. కోల్ మైంన్స్ పెన్షన్- 98 ప్రకారం కరువు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని, తెల్లరేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దండం రాజు రామచంద్రరావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆలందారు వేణుమాధవ్, సింగరేణి రిటైర్డ్ డివైజీఎంఆర్ సివి రాజు ఉన్నారు.

అనారోగ్యంతో యాచకుడి మృతి



నవతెలంగాణ - సంతోష్‌నగర్

అనారోగ్యంతో ఓ యాచకుడు మృతి చెందాడు. ఈ ఘటన మాదన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలోని చావణీ డివిజన్ ప్రాంతంలో శనివారం తెల్లవారు జామున వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...యాకుత్‌పురా నియోజకవర్గం రషీదియా ఫంక్షన్ హాల్ వద్ద 60 సంవత్సరాల ఓ వృద్ధుడు విఘాతజీవుడై పడి ఉన్నాడని స్థానికులు రయీజ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని ఉస్మానియా ఆసుపత్రి తరలించారు. మృతుడి పేరు రమేష్ అని, పదేళ్లుగా అదే ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవిస్తున్నట్టు తెలిసిందని పోలీసులు చెప్పారు. రమేష్ సంబంధీకులు ఉంటే మాదన్నపేట పోలీసులను సంప్రదించాలని సూచించారు.

డేటాను తప్పులు లేకుండా
ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులలోని డేటాను ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దొరిశెట్టి ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ హైదరాబాద్ జిల్లా పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయం, మలక్‌పేట్ నియోజకవర్గానికి సంబంధించి ఆజం నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తుల డేటా నమోదు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి.. ప్రజా పాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తుల డేటా నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు ప్రజాపాలన దరఖాస్తుల నమోదు సందర్భంగా ఆధార్, రేషన్ కార్డులు తప్పనిసరిగా నమోదయ్యేలా చూసుకోవాలన్నారు. అంతేగాక ప్రతి కాలమును క్షుణంగా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్డీవో రవికుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి



● రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి
● తుమ్మలూరు గ్రామంలో క్రికెట్ లీగ్ ప్రారంభం

నవతెలంగాణ-మహేశ్వరం

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని రం గారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి అన్నారు.

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్న మెంట్‌ను తుమ్మలూరు గ్రామంలో సీజన్ నైన్ (టిపిఎల్) ను రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యు వత క్రీడల పట్ల ఆసక్తిని పెంచు కోవాలన్నారు. కార్యక్ర మంలో తుమ్మ లూరు గ్రామ పెద్దలు యువకులు నాయ కులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ - సంతోష్ నగర్

కంచన్బాగ్ డివిజన్ పరిధిలో సావిత్రిబాయి పూలే జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలు మాలలు వేసి, ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా (టిపిఆర్‌పి) తాప్రా జనరల్ సెక్రెటరీ పి. కృష్ణమూర్తి, ఎల్. అరుణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. సోమయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అధ్యక్షులు పి. సురేష్ బాబు, జనరల్ సెక్రెటరీ శివలింగంలు హాజరయ్యారు. తర్వాత నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె జీవితం భావితరాలకు మార్గదర్శమని పేర్కొన్నారు. ఈనాడు మహిళలు చదువుకొని అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పనిచేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంఎంరెడ్డి, ప్రభాకర్ నాయక్, ఎం నరహరి, సి జి హెచ్ ఎస్ కంచన్బాగ్ కమిటీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే సబితమ్మ



నవతెలంగాణ - బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో రామిడి శూరకర్ణ రెడ్డి, గంట స్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ భక్తి భావం ఉండాలన్నారు. భక్తి భావం కల్గి ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు పేరాల శేఖర్ రావు, మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే శ్రీరాములు యాదవ్, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, చల్ల నరసింహారెడ్డి, కొలన్ శంకర్ రెడ్డి, ఎం, బంగారు సత్యనారాయణ, రామిడి స్వరూప భీంరెడ్డి, కార్పొరేటర్లు రామిడి మాధురి వీరకర్ణ రెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, రామిడి రాంరెడ్డి, స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు
స్పీకర్‌ను ఆహ్వానించిన ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆదివారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 24న నిర్వహించే డైరీ, క్యాలెండర్-2024 ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని ఆహ్వానం పత్రిక అందజేశారు. ఇందుకు గడ్డం ప్రసాద్ కుమార్ సానుకూలంగా స్పందించి వస్తానని చెప్పారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమంలో ఉద్యోగులు తమకు కేటాయించిన పని సమర్థవంతంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, ఖాలీద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, ముస్తఫా షరీఫ్ పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డిని నాచారం డివిజన్‌లోని గొల్ల ముత్యాల భాయ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, వెంకటేష్, విఠల్ యాదవ్, నరసింహ యాదవ్, కైలాష్, శ్రీనివాస్ యాదవ్, సాయిలు, మేకల ముత్యంరెడ్డి, దేవులపల్లి యాదగిరి, రామచందర్, రామకృష్ణ ఆషు, అంజి, దామోదర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

'యువ సాధికారత' అనే అంశంపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామిక వాడలోని న్యూక్లియానిక్స్ కంపెనీలో ఆదివారం 'యువ సాధికారత' అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో VBRIT ప్రొఫెసర్లు శ్రీనివాస్, నాగరాజు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. కంపెనీ ఉద్యోగులకు పనిలో నిపుణత, ఏకాగ్రత, ధ్యానం, నాయకత్వ లక్షణాలు, క్రీడలు, వికాసం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగంతో పాటు సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, మహిళల భద్రత, అడవుల సంరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పలు అంశాలను ప్రతిపాదించిన సంస్థ కార్మికులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధినేతలు జె. నిశాంత్‌రెడ్డి జె .ధీరజ్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

నాచారం రెడ్డి సంఘం క్యాలెండర్‌ను
ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

నాచారంలోని భవానీనగర్‌లో ఆదివారం నాచారం రెడ్డి సంఘం అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నమిలికొండ భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాచారం రెడ్డి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీజేపీ నాయకురాలు అంపాల అనిత పద్మారెడ్డిలు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం అభ్యున్నతికి తమ వంతు తోడ్పాటు అందిస్తామన్నారు. రెడ్డి సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమిష్టిగా పనిచేస్తూ, సమాజ శ్రేయస్సు కోసం బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన పేద మధ్యతరగతి రెడ్డిల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పోగుల వెంకటరమణారెడ్డి, కార్యనిర్వాక అధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు ఇమ్మడి రామచంద్రారెడ్డి, సలహాదారులు కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, యువజన కమిటీ అధ్యక్షుడు నమిలికొండ మధుసూదన్ రెడ్డి, మహిళా కమిటీ అధ్యక్షురాలు వరలక్ష్మి రెడ్డి, ప్రీతి రెడ్డి, హనుమంత్ రెడ్డి, అశ్వద్ధామరెడ్డి, రామ్‌రెడ్డి, చెంచారపు కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి , హరి కిషన్‌రెడ్డి, వీర ప్రతాప్‌రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, నవీన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, సందీప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సునీల్ రెడ్డి, గణేష్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం క్యాలెండర్‌ను
ఆవిష్కరించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ డా. బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిలు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలకు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, కర్రె శంకర్, గణేష్, చిక్క నర్సింహ, కృష్ణారెడ్డి, బాబు, సుదర్శన్, నిర్మల, నర్సింహ, జితేందర్, గణేష్, రఘు, బాబు పాల్గొన్నారు.

క్యానన్ ఆగ్రో ఫుడ్ వారి క్యాలెండర్ ఆవిష్కరించిన
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ పద్మశాలి టౌన్షిప్‌లోని క్యానన్ ఆగ్రో ఫుడ్ వారి 2024 క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, నిర్వాహకులు నరసింహ, ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావనీరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ సెక్రటరీలు కాసం మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, మహిళా ప్రెడిడెంట్ కైప శిరీషారెడ్డి, ఎస్.ఏ రహీమ్, యాకయ్య, కాలనీవాసులు, అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డిని సన్మానించిన
శ్రీసాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్ శ్రీ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, బీఆర్ఎస్ రాగిడి లక్ష్మారెడ్డిలను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఉప్పల్ ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించడంతో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీసాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ రహఫ్ ఎమ్మెల్యేను, రాగిడి లక్ష్మారెడ్డిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మధు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి రాజా, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, వేలన్ కుమార్, సుక్కల స్వామి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఐవరి స్మైల్ డెంటల్ కేర్‌ను
ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లోని ప్రశాంత్ నగర్, రోడ్డు నెంబర్1లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఐవరి స్మైల్ డెంటల్ కేర్ ఆస్పత్రిని కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దంత సంరక్షణ ఎంతో ముఖ్యమైనదన్నారు. ప్రతి వ్యక్తికీ అందమైన పళ్లు, పళ్లవరస ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కొందరు సరైన శ్రద్ధ తీసుకోకపోవడంతో పళ్లు పాడైపోవడం, పుచ్చిపోవడం జరుగుతుందని చెప్పారు. సరైన సమయంలో చికిత్స చేయించుకోక పోతే అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని పేర్కొన్నారు. ఉప్పల్‌లో ఐవరీ స్మైల్ డెంటల్ కేర్ ఆసుపత్రి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే, కార్పొరేటర్ అన్నారు. ఆస్పత్రిని ఏర్పాటు చేసిన డాక్టర్లు ఫణితేజ్, పద్మసోలాల, హరిత రాంబట్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డాక్టర్ చిత్తరంజన్, డాక్టర్ సీఎస్. శ్రీనివాస్, డాక్టర్ యుదిష్టర్, డాక్టర్ యూసఫ్ ఖురేషి, నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, బింగి శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మహమూద్, చేర్యాల శ్రీనివాస్ నేత, బాలకృష్ణ, ఎండీ. ఫార్కక్, బిల్డింగ్ యజమాని రాము, అజాద్, మాస శేఖర్, గోపాల్‌రెడ్డి, నవీన్ చారి, పాల్గొన్నారు.

ఫస్ట్ ఫ్యాషన్ క్యాలెండర్-2024 లాంచ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ సెలెబ్రిటీ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ షరీఫ్ నంద్యాల సూట్ చేసిన ఐ బౌటిక్, స్టూడియో లుక్స్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఫ్యాషన్ క్యాలెండర్-2024 లాంచ్ కార్యక్రమంలో సినీతారలు సందడి చేశారు. సినీనటులు నవీన్ చంద్ర, వెంకట్, చైతన్య రావు, కష్టుడు కామాక్షి భాస్కర్ల, ప్రణీత పట్నాయక్, అశ్విని, సౌమ్య, సాయి రోనక్ కలిసి ఐ బౌటిక్, స్టూడియో లుక్స్ ఫ్యాషన్ క్యాలెండర్ -2024 ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ షరీఫ్ నంద్యాల మాట్లాడుతూ ఈ క్యాలెండర్ సూట్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐ బౌటిక్ కొత్త కాన్సెప్ట్‌తో గాగుల్స్‌తో ఈ క్యాలెండర్ షూట్ చేసినట్టు తెలిపారు. క్యాలెండర్‌లో సినీనటులతో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ బౌటిక్ నిర్వహకులు డాక్టర్ జగదీష్‌రెడ్డి, డాక్టర్ ప్రణతిరెడ్డి బండి (సెలెబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్) పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై గిరియాదవ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం, బహుజనులకు రాజ్యాధికారం రావాలని నిరంతరం శ్రమించిన ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరి యాదవ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ కోరారు. ఆదివారం అమీర్‌పేట్‌లోని సితార హోటల్‌లో ఏర్పాటు చేసిన గిరి యాదవ్ సంతాప సభలో వారు పాల్గొని గిరి యాదవ్ చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గిరియాదవ్ నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచారన్నారు. నిరంతరం పేద ప్రజలు, బహుజనులు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుడాలని తన చివరి శ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు అన్నారు. కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా పేదవాళ్లతో సన్నిహితంగా ఉండేవారన్నారు. నేటి తరం నాయకులు గిరి యాదవ్‌ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గిరియాదవ్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంజియాదవ్, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, ఈశ్వర్, ప్రశాంత్, యాదవ్, రాజేష్, అరవింద్, గిరి యాదవ్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక స్థలంగా మౌలాలి రంగనాథ ఆలయం



నవతెలంగాణ-కాప్రా

మౌలాలి శ్రీరంగనాథ స్వామి దేవాల యాన్ని నగరంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా ముందుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం తిరుప్పావై ధనుర్మాసోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో గోశాల నిర్మాణం, సంబంధించిన పనులను సమీక్షించారు.

విరాహత్ అలీకి ఘనసన్మానం

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాత్రికేయులు విరాహత్ అలీని శ్రీరామానుజ సేవాట్రస్ట్ వారు సన్మానించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ.. సామాజికంగా, వైద్యపరంగా పేద ప్రజల కోసం శ్రీరామానుజ సేవా ట్రస్ట్ చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ట్రస్టు చైర్మెన్ డాక్టర్ ధనుంజయ పేదలకు వైద్య సహాయాన్ని అందిస్తూ ఖరీదైన ఆపరేషన్లను ఉచితంగా చేయించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పేద విద్యార్థులకు ఫీజులు, కోచింగ్, వసతి సౌకర్యాలను కల్పించి భరోసా కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విరాహత్ అలీ స్ఫూర్తిదాయక ప్రస్థానం గురించి సునీతా లక్ష్మారెడ్డి ప్రస్తావించారు.

బస్తీ దవాఖానను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ మర్రిగూడలోని బస్తీ దవాఖానను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డిలు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానాలో వసుతులను పరిశీలించారు. అనంతరం మర్రిగూడ బస్తీలో పర్యటించి రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మర్రిగూడ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరు శ్రీనివాస్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, కొత్త రామారావు, ప్రతాప్ రెడ్డి, బాల్ రెడ్డి, స్టార్ రెడ్డి, రాజేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుతుంది

- టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-ఆమనగల్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని ప్రజలు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి తీర్చుకున్నారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన నిలవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలతో సమానంగా సామాన్య ప్రజలకు ఇచ్చే గౌరవాన్ని పరిశీలిస్తే రాష్ట్రంలో నియంత పాలన పోయి ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని చెప్పడానికి ఇంతకన్నా ఋజువేం కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక విజన్‌తో ముందుకు సాగుతుందని ఆయన చెప్పుకొచ్చారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నియంతలా వ్యవహరించి ప్రజల ఆగ్రహానికి గురై అధికారం కోల్పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతారని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

వీఅర్ వన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- సర్పంచ్ సయ్యద్ నహీదా రావుఫ్
- ఎంపీటీసీ లట్టుపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-మంచాల

వీఅర్ వన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జపాల్ సర్పంచ్ సయ్యద్ నహీదా రావుఫ్, ఎంపీటీసీ లట్టుపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని జపాల్ గ్రామంలో వీఅర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కండ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామంలో వీ అర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వివిధ గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బకున మల్లప్ప, గ్రామ కో ఆప్షన్ సభ్యులు ఓరుగంటి భాస్కర్ గౌడ్, మాజీ వైస్ ఎం పిపి ఆవుల మల్లేష్, గ్రామస్తులు నోముల కృష్ణ, ఓరుగంటి మహేష్ గౌడ్, నోముల సంజీవ, మంథని పరమేష్, వి అర్ వన్ ఫౌండేషన్ ఆర్గనైజర్ ఆశ్వాల బాల్ రాజ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగిన పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. ఆమనగల్ పట్టణంలోని బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కండె సుమన్ చంద్రిక దంపతుల కూతురు మొదటి పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొని చిన్నారి కీర్తికను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కండె లింగయ్య గుప్తా, కండె భాస్కర్, కండె సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ కేశవులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెల్లమల్ల జగన్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, అవ్వారి శివలింగం, కేఎస్ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, కేఎస్ఆర్ యువ సేన జిల్లా నాయకులు విజయ్ రాథోడ్, సురేష్, నాజర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములవారి అక్షింతలను భక్తి శ్రద్ధలతో పూజించాలి

- కొండారెడ్డిపల్లి సర్పంచ్ స్వాతి బాలిశ్వర్

నవతెలంగాణ-కేశంపేట

అయోధ్య శ్రీరాములవారి అక్షింతలను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్దలతో పూజించాలని కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పల్లె స్వాతి బాలీశ్వర్ అన్నారు. ఆదివారం అయోధ్య శ్రీరాములవారి అక్షింతలను కొండారెడ్డిపల్లి గ్రామంలో గడపగడపకూ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ దంపతులు పాల్గొని శ్రీరాములవారి అక్షింతల పవిత్రత గురించి గ్రామస్తులకు వివరించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీరాములవారి అక్షితలను పూజించి వేడుకున్నారు. కార్యక్రమంలో పూజారి ప్రమోద్ గ్రామ పెద్దలు పామ్ శేఖర్‌రెడ్డి, సూరం శ్రీనివాస్, కృష్ణయ్య గౌడ్, ఏర్పుల లింగం, ఆకుల నాగయ్య, పట్నం భూపాల్ రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ గౌడ్, పల్లె యాదయ్య, పల్లె అంజయ్య, పల్లె వెంకటేశ్, నలవోలు శ్రీనివాస్ రెడ్డి, సూరం శేఖర్, పట్నం మహిపాల్ రెడ్డి, కొక్కల్ల కుమార్, పల్లె అశోక్, బుర్రి మల్లేష్ గౌడ్, కానం ఉదయ్ కుమార్ గౌడ్, త్రిపిశెట్టి రమేష్, శ్రీకాంత్‌గౌడ్, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | జనవరి 08, 2024 | www.navatelangana.com

కాలనీ సంఘాలకు నా మద్దతు ఉంటుంది



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125- గాజుల రామారం డివిజన్ వీనస్ రాక్స్ ఎంక్లేవ్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘము సభ్యుల పాత్ర కాలనీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్నారు. కాలనీ అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు వీ.సీ. వేమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే. మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే.రాజేష్, సలహాదారులు పి. శివ రామ ప్రసాద్, డి.శంకర్ రెడ్డి, బి. మధు తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లిలో సీసీ రోడ్డు ప్రారంభం



- కార్పొరేటర్ ముదం నరసింహ యాదవ్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి సర్కిల్ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని సిండికేట్ బ్యాంక్ ఆఫీసర్స్ కాలనీ, షేర్ గల్లీ రోడ్డు దుబాయ్ గేట్ కాలనీలోని నూతనంగా వేసిన సీసీ రోడ్డు పూర్తికావడంతో కాలనీ నివాసులు ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముదం నరసింహ యాదవ్‌ను ఆహ్వానించి ఆదివారం ఆయన చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శంకర్ శాస్త్రి, మాణిక్ రావు, సూర్యప్రకాష్, సుధాకర్, బాలాజీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెంటయ్య, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మీ అభిమానానికి సదా కృతజ్ఞుడను



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గత తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధిని బలపరుస్తూ రానున్న ఐదేండ్లలో జరిగే అభివృద్ధిని తెలియజేస్తూ ముందుకు సాగుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అఖండ మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలకు, ప్రజా నాయకుడు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కృతజ్ఞతలు తెలియజేశాడు. ఆయన తలపెట్టిన కృతజ్ఞత యాత్ర మొదటి రోజు 132 - జీడిమెట్ల డివిజన్ లోని అంగడి పేట, మీనాక్షీ ఎస్టేట్స్, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, జీడిమెట్ల విలేజ్, జయరాం నగర్, అయోధ్య నగర్ మీదుగా కుత్బుల్లాపూర్ గ్రామం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి ఆయా కాలనీల వాసులు, సంక్షేమ సంఘాల నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మునుపెన్నడూ లేని విధంగా అద్భుత విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి సదా కృతజ్ఞుడనై ఉంటూ ఎల్లవేళలా మీ సాధక, బాధకాల్లో పలుపంచుకుంటూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. "ఈ విజయం నా ఒక్కడి విజయం...కాదు ఇది కుత్బుల్లాపూర్ ప్రజల విజయం". అన్నారు. మీ అందరి మద్దతుతో నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేరు రాష్ట్ర స్థాయిలో చిరస్థాయిగా నిలిచేలా ఉండిపోనుందన్నారు. మీరు అందించిన ఈ విజయంతో రానున్న రోజుల్లో మరింత వేగంగా కుత్బుల్లాపూర్ నియోజవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుదామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట సిద్ది రాములు, నరేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఎల్లా గౌడ్, కాలే నగేష్, బాల మల్లేష్, కాలే గణేష్, జైపాల్ గౌడ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల కష్టానికి ప్రతిఫలమే
జీహెచ్ఎంసీకు జాతీయస్థాయి అవార్డు గుర్తింపు

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి





నవతెలంగాణ-ఓయూ

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో జీహెచ్ఎంసీ ప్రతి యేటా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు దక్కించుకుంటుంది. వివిధ విభాగాలలో ప్రతి ఏటా అవార్డు ను పొందుతున్నది స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో జాతీయ అవార్డుకు ఎంపిక కావడం హర్షణీయమని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. జనవరి 11వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర గృహ పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ ద్వారా జాతీయ స్థాయి అవార్డును ప్రకటించనున్న నేప థ్యంలో జీహెచ్ఎంసీకి ఇన్విటేషన్‌ను పంపించిందని ఆమె తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ - 2023 అవార్డు లో భాగంగా ఒక లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరానికి (అంతర్జాతీయ స్థానం), ఒక లక్ష కంటే తక్కువ ఉన్న జనాభా సిటీ (నగర, జోనల్ ర్యాంకింగ్)లో ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేస్తారు. జీహెచ్ఎంసి వాటర్ ప్లస (డ్రైయిన్స్ నుండి వేస్ట్ వాటర్ పర్యావరణానికి హాని కలిగిం చకుండా ఎస్‌టీపీల ద్వారా శు ద్ధి చేసి బయటకు పంపిస్తారు. ఇందుకు గాను గత రెండు సం వత్స రాల నుండి వాటర్ ప్లస్ సిటీగా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ సర్టిఫై చేసి త్రీ స్టార్ హోదాను కల్పిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షణ్ -2023 లో గార్బేజ్ ఫ్రీ సిటీలో ఇదివరకు త్రీ స్టార్ సిటీ ర్యాంకింగ్ జాబితాలో ఉండగా తాజాగా 5 స్టార్ రేటింగ్ పొందనున్నది. జీహెచ్ఎంసీ స్వచ్ఛ సర్వేక్షణ్ కింద 2015 నుండి 2022 వరకు 10 లక్షల జనాభా కంటే ఎక్కువ సిటీ జాబితాలో ర్యాంకింగ్ సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2018 లో గ్రేటర్ హైదరాబాద్ కు బెస్ట్ స్టేట్ క్యాపిటల్ అవార్డు పొందింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2019లో బెస్ట్ మెట్రో సిటీ అవార్డు, ఇదే సంవత్సరంలో ఓడీఎఫ్, 2019 సంవత్సరంలో జీహెచ్ఎంసీ స్వచ్ఛత ఎక్సలెన్సీ అవార్డు, స్వచ్ఛ సర్వేక్షణ్-2020 లో బెస్ట్ మెగా సిటీ, ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డు, 2021 సంవత్సరంలో బెస్ట్ సెల్ఫ్ సస్టైనబుల్ మెగాసిటీ అవార్డును పొందడం ద్వారా త్రీస్టార్ హోదాను పొందినట్లు ఆమె తెలిపారు. ఇదే సంవత్సరంలో వాటర్ ప్లస్ సర్టిఫికెట్‌ను మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్, హౌసింగ్ ద్వారా పొందినట్లు తెలిపారు. 2022 సంవత్సరంలో గార్బేజ్ ఫ్రీ సిటీ కింద త్రీ స్టార్ హోదాను పొందిందని, తిరిగి ఈ సంవత్సరం కూడా రీ-సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకుందని, జీహెచ్ఎంసీకు జాతీయ అవార్డు రావడం చాలా సంతోషకరమని, అలాగే పారిశుద్ధ కార్మికులు కష్టపడి నగరానికి పరిశుభ్రంగా ఉంచడం వారి కృషికి ప్రతిఫలమేనని, అందుకు ఈ అవార్డు జీహెచ్ఎంసీకు లభించిందని డిప్యూటీ మేయర్ హర్షం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ లో పనిచేసిన శానిటేషన్ సిబ్బందులందరికీ, అధికారులందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

డీఎస్‌పీ చేతులమీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్, పరిధి పంచశీల కాలనీకి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ,లయన్స్ క్లబ్ ఆఫ్ గాంధీనగర్ ఆర్య అధ్యక్షులు, సాహిత్య సేవకులు, లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి ఆదివారం పంచశీల కాలనీలో గల రాజ్య లక్ష్మి ఇండస్ట్రీస్ తన కార్యలయంలో ముఖ్య అతిథి మంగళ గిరి డి.ఎస్.పి. నాగేశ్వర్, వెంగలాస్ క్యాటరర్స్ అధినేత లయన్ డి.ఎల్లా సుబ్బారెడ్డి, ప్రముఖ కవి చిన్నతరహ పరిశ్రమల ప్రతినిధి, మానస టూల్ టెక్ అధినేత వాకిటి రామ్ రెడ్డిల చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ (2024) ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి.నాగేశ్వర్ మాట్లడుతూ నిష్కలంక హృదయులు, నిస్వార్థ సేవకులు సాహిత్య పోషకులుగా పారిశ్రామిక వెత్తగా, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న చిల్లా రాజశేఖర్ రెడ్డి సామాజిక సేవలను కొనియాడారు. ప్రముఖ కవి వాకిటి రామ్ రెడ్డి మాట్లడుతూ గత కొన్నేండ్లుగా తనకు తోచి నంతలో పేద ప్రజలకు, వికలాంగులకు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయుత నందిస్తూ చల్లని మనసున్న చిల్లా రాజశేఖర్ రెడ్డి సాహిత్య సంస్కార, సౌహృదయులని పాట రూపంలో పాడి ప్రశంసించారు. లయ న్స్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, రాజు, కార్మికులు పాల్గొన్నారు.

మాల మహానాడు రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా 'ఇందిర' నియామకం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ మాల మహానాడు మహిళా రాష్ట్ర కన్వీనర్‌గా నేరేడ్ మెట్‌కు చెందిన మాజీ కౌన్సిలర్, ఇందిరా చంద్రశేఖర్ నియమితులైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనకీ ఈ పదవీ బాధ్యతలు అప్పగించిన మాల మహానాడు జాతీయ కమిటీ అధ్యక్షుడు అద్దంకి దయాకర్‌కు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పెళ్లి సుధాకర్‌కు, జాతీయ ప్రధాన కార్యదర్శి బహిరి రమేష్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనను నమ్మి ఈ పదవి కట్ట పెట్టినందుకు వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర నలుమూలల తిరిగి మాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో మల్కాజి గిరి, గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిలో కూడా భాగ స్వామి అవుతానని ఆమె తెలిపారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-బాలానగర్

మద్యానికి బానిసై అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ కె.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం మే నెలలో ఫతేనగర్‌కు చెందిన తల్లిదండ్రులు లేని భగీరథ మధుసూదన్ (32), వినాయకనగర్ చెందిన అశోక్ కుమార్ కుమార్తె ప్రియాంకతో వివాహం జరిగింది. అప్పటి నుంచి వినాయకనగర్‌లోని అత్తామామల ఇంట్లోని మొదటి అంతస్తులో భార్యాభర్తలు నివసిస్తున్నారు. ప్రైవేటు ఉద్యోగం చేసే మధుసూదన్ మద్యానికి బానిసగా మారాడు. జీతం సరిపోకపోవడంతో తెలిసిన వారి వద్ద ఇష్టానుసారంగా అప్పులు చేస్తూ, లోన్ యాప్‌లోనూ స్థోమతకు మించి అప్పులు తీసుకున్నాడు. అప్పుల బాధలు పెరిగిపోవడంతో భార్య వద్ద మొరపెట్టుకోగా తన బంగారు ఆభరణాలు గిరిపెట్టి కొంత డబ్బు ఇచ్చింది. ఇంకా డబ్బులు కావాలని మధు సూదన్ భార్యను అడగ్గా తనవద్ద లేవని చెప్పడంతో మనస్తాపానికి గురైన మధుసుదన్ శనివారం ఇంట్లో భార్య లేని సమయంలో సీలింగ్ ప్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం ఇంటికొచ్చిన భార్య తలుపు కొట్టగా భర్త ఎంతకీ తీయకపోవడంతో తల్లిదండ్రులను పిలిచింది. వారొచ్చి కిటికీలోంచి చూడగా మధుసూదన్ ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. తలుపు పగులగొట్టి 108కి సమాచారం అందించారు. వారు వచ్చేసరికి అతను మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి మామ ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలి



- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నూతన సంవత్సరంలో (2024) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించు కొని ఆదివారం తన క్యాంప్ కార్యాలయ ంలో కుత్బుల్లా పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.సత్యం,స్థానిక అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు వెంకటేశం గౌడ్ లు కలిసి మెమెంటో అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్‌లోని పెండింగ్‌లో ఉన్నటువంటి సీసీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో పనులు ప్రారంభించి పూర్తి అయ్యేవిధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకురావాలని సంక్షేమ సంఘం సభ్యుల తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు జెల్ల హరి కుమార్, సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ప్రేమ్ యాదవ్, సీనియర్ నాయకులు చిప్ప రమేష్ ఇ. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ



- చెరుకుపల్లి భరత సింహారెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రతి పండుగలలో సంస్కృతితో పాటు శాస్త్రీయత దాగి ఉందని మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ,132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎం.ఎన్ రెడ్డి నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేసి, వారిని అభినందించారు. ముగ్గుల పోటీలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సంపత్ గౌడ్, నరసింహ రెడ్డి, చక్రి, శ్రీకాంత్, సెక్రెటరీ రవీంద్రగౌడ్ పరమేష్, వైస్ ప్రెసిడెంట్ విజయ్, బిక్షపతి, రమేష్, మునేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు అధ్యక్షుడిగా నీలం చిరంజీవి



నవతెలంగాణ-బాలానగర్

జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా నీలం చిరంజీవి ఎన్నికయ్యారు. శనివారం నాంపల్లిలో జరిగిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర విశ్రుత స్థాయి సమావేశంలో బాలానగర్‌కు చెందిన నీలం చిరంజీవి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా నియ మిస్తూ జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తనపై నమ్మక ంతో ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహి స్తానని, మాల మహా నాడు ఆశయాలకు అనుగుణంగా, మాలలకు ఎటు వంటి సమస్య తలెత్తినా తనవంతు సహకారం అందిం చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనను ఎన్నుకు న్నందుకు మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి.సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్, రాష్ట్రా కార్యదర్శులు ముద్దాపురం సత్యనారాయణ, రవి కాంత్, కోర్డినేటర్ రేఖ శ్రీరాములు, ఉపాధ్యక్షులు దార సత్యం, చిప్పల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రయినేజీ పనులను పరిశీలన



- చెరుకుపల్లి భరత సింహారెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ నగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రయినేజీ పనులను మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి ఆదివారం పరిశీలించారు. స్థానికులు, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించిన ఆయన కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. యూజీడి పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు త్వరితగలిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, కురుమూర్తి, బిక్షపతి, శేఖర్,ఆంజనేయులు,హనుమంతు చందు, సందీప్, నర్సింలు,శ్రీహరి, వీరం శెట్టి, నవీన్,దినకర్, భాగ్యలక్ష్మి, సిరి, పవన్, శ్రీకాంత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధి షిరిడి హిల్స్ కమిటీ హాల్ ప్రాంగణంలో హెూలీ స్టిక్ హాస్పిటల్ (నిజాంపేట్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలు పేదలకు ఎంతో దోహదపడతాయని అన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఆయన చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చుండూరు దాసు, బీసీ సెల్ అధ్యక్షులు విట్టల్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు బాలు, ధోపతి సంపత్ రెడ్డి, రాజు, రామకృష్ణ, వినోద్, స్టాలిన్, ఆదర్శ్, వైద్య నిపుణులు డాక్టర్ వెన్నెల, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని సూర్యనగర్‌లో శ్రీనివాస్ గౌడ్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప పడి పూజ కార్యక్రమం భక్తి, శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల శరణు ఘోషలతో ఈ ప్రాంతం మార్మోగింది. పెద్ద ఎత్తున గురుస్వాములు, కన్నెస్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప భజనలు, కీర్తనలు, భక్తి పాటలను ఆల పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హన్మంత రావు, స్వాములు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలకు తన్మయం చెందారు. బేబీ పాడిన పాటకు ఆయన సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, అనిల్ రాజ్, బలవంత రెడ్డి, సర్వేష్ యాదవ్‌తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



అనూప్ చక్రవర్తినీ సన్మానించిన ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-బంజారాహిల్స్



బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్యని టీటీడీ, ఎల్ ఏసీ మెంబర్ అనూప్ చక్రవర్తి ఆది వారం అయన నివాసంలో మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీట్ీడీ ఎల్ ఏసీ మెంబర్‌గా ఎన్నికైనం దున అనూప్ చక్రవర్తిని శాలువాతో సన్మా నించి అభిన దించారు. తను చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్న ఆయన మునుముందు కూడా ఈ సేవమార్గాన్ని కొనసాగించాలన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ కార్యాలయంలో వెంగల్‌రావునగర్ డివిజన్ బూత్ వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొని ప్రజలందరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దేదేప్యరావు, విజయ్, నాయకులు అంబటి రామకృష్ణ, డాక్టర్ అఫ్తాబ్, శ్యామ్‌రావు, వెంకటమ్మ,సుజాత, కుమారి, శ్రావణి, స్వరూప, బూత్ సభ్యులు పాల్గొన్నారు.

– నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జన విజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్‌జోన్ ఆధ్వర్యంలో మహాసభ



శాస్త్రీయ దృక్పథంపై అవగాహన సదస్సులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెంగళరావునగర్‌లోని బ్రహ్మం టాలెంట్ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్‌జోన్ మహాసభ ఆదివారం ఎస్.పాపారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో రెండు సంవత్సరాలుగా జెవివి చేసిన కార్యక్రమాలను జూబ్లీహిల్స్ కమిటీ సెక్రటరీ ఎం.రవీంద్రబాబు కార్యదర్శి నివేదిక రూపంలో ప్రవేశపెట్టారు. మెడికల క్యాంపు, సైన్స్‌క్లబ్, చెకుముఖి టాలెంట్ టెస్ట్ నిర్వ హణ, శాస్త్రీయ దృక్పథంపై అవగాహన సదస్సులు, ఆహారంతో ఆరోగ్యం అనే కార్యక్రమాలు, చంద్రయాన్-3 పై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు మాట్లా డుతూ, సమాజంలో మార్పు కోసం శాస్త్రీయ అవగాహన కోసం, సైన్స్‌ని మరింత అభివృద్ధి పర చడం కోసం జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందని, ఆర్థిక సమస్య, పేదరికం నమ్మకాలు ఇలా ఎన్నో సమస్యలు మూలంగా మూఢనమ్మకాల వైపు ఆకర్షితులవుతున్న ప్రజలను వాటి నుండి బయట పడేయటానికి జెవివి కృషి చేస్తుందని, సైన్స్ ఫలాలు సరిగ్గా సమాజానికి దక్కడం లేదని, అవి అందరికీ దక్కిన రోజే ఈ సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.ముఖ్య ఉపన్యాసకులుగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జనం కోసం విజ్ఞానం కోసం జన విజ్ఞాన వేదిక పని చేస్తుందని నమ్మకాలు, మూఢనమ్మకాలు వేరని, మత విశ్వాసాల పేరుతో అశాస్త్రీయ ఆలోచన వ్యాపింప చేస్తున్నారని, దీనివలన శాస్త్రీయ దృక్పథం కుంటుపడుతుం దని, సైన్స్ మాత్రమే సమా జానికి దిక్సూచి అని వివరించారు. విద్యార్థుల కోసం నిరంతరం మంచి కార్యక్రమాలు చేస్తూ సమాజానికి దోహద పడుతున్నారని అలాంటి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హైద రాబాద్ నగర జేవీవీ అధ్యక్షులు సీహెచ్ చంద్ర శేఖర్‌రావు మాట్లాడుతూ, రాజ్యాంగ సూత్రాన్ని కట్టుబడి ప్రతి ఒక్కరూ ప్రశ్నించే హక్కుతత్వం అలవర్చుకోవాలన్నారు. మానవతా వాదాన్ని పెంపొందించే విధంగా ఉండాలని కోరారు. ఇందులో భాగంగా నూతన్ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మొత్తం 15 మందితో నూతన కమిటీ ఎన్నుకోబ డిందని, జనవిజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ జోన్ నూతన కమిటీ అధ్యక్షులుగా రిటైర్డ్ సైంటిస్ట్ బార్క్ ఎస్.రవి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎం.రవీంద్రబాబు ప్రధాన కార్యదర్శిగా ఎన్ను కున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయలు, విద్యా వేత్తలు, సంఘ సంస్కర్తలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ ముగిసింది



- ఆశవహుల్లో మొదలైన టెన్షన్..టెన్షన్
- వస్తాయా? రావో అన్న సందేహాలు మొదలు
- బస్తీల్లో దరఖాస్తుల స్క్రిటినీపై జోరుగా చర్చలు



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన శనివారం సాయ ంత్రంతో ముగిసిన విషయం తెల్సిందే. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో 20సెంటర్స్ ద్వారా ఈ 8 రోజుల్లో 61,870 మంది, ఇతర 21,314 మంది ఆశవహులు దరఖాస్తు చేసుకు న్నారు. గత 8 రోజులుగా సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో అన్ని శాఖాల కార్యాలయాలు పూర్తిస్థాయిలో బోసిపోయి కనిపించగా, దరఖాస్తుల స్వీకరణ సెంటర్స్ వద్ద , సమీ పంలో మినీ జాతర వాతావరణం తలపించేలా కనిపించింది.

ఆశవహుల్లో మొదలైన టెన్షన్..టెన్షన్

ఇక రాష్ట్ర ప్రభుత్వం 5గ్యారెంటీలతో పాటుగా ఇతర అంశాలపై దరఖాస్తులు చేసుకున్న ఆశ వాహుల్లో టెక్షన్ మొదలయింది. దరఖాస్తులు ఎప్పటి నుండి పరిశీలిస్తారో (స్క్రూటినీ), చేస్తారో? అన్నది ఒక అంశం..కాగా ఇక ప్రధానంగా వీరిలో మనం సరిగ్గా దరఖాస్తును నింపామా? అం దులో ఏమైనా పొరపాట్లు చేశామా? అన్న అనుమానాలు, సందేహాలు వ్యక్తం చేస్తున్నారు ఆశవహులు. మరొక వైపు ఐదు గ్యారెంటీలతో పాటుగా రేషన్‌కార్డు అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఏమీ నిబంధనలు పెట్టి దరఖాస్తు వడపోస్తారో అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధా నంగా ఎంతోమంది బస్తీవాసులు, కాలనీ, వాడలు, స్లమ్స్ ఏరియాలకు చెందిన పేదవారితో పాటుగా కొందరు ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా దరఖాస్తులు చేస్తున్నారు. వీరి అందరు స్థానికంగా వారి వారి ఏరియాల్లో ఈ అంశంపై ఆందో ళన, టెన్షన్‌తోఉన్నారు. రానున్నరోజుల్లో ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న 5గ్యారెంటీలకు పొందాలంటే రేషన్ కార్డు లేకదేనిని ప్రధాన క్రైటిరియా చేస్తారో అన్న అనుమానానికి గురవుతున్నారు ఆశవాహులు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఇంకొక వైపు దరఖాస్తుల పరిశీలించటానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది.

పెరికలు ప్రజాస్వామ్య స్ఫూర్తిగా నిదర్శనం



- ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-ఓయూ

పెరికలు ప్రజాస్వామ్య స్ఫూర్తిగా నిదర్శనం అని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం ఓయూలో పెరిక కుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెప్సీ ఒక సంఘంగా ఏర్పడి తమ హక్కులను సాధించుకునే దిశగా కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. పెరికల కుల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాన న్నారు. పెప్సీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంఘని మల్లేశ్వర్ మాట్లా డుతూ తమ కులవృత్తి అయినా గోనె సంచుల తయారీ అంతరించిపోయిందని, జౌళి పరిశ్రమ ఏర్పాటులో భాగస్వామ్యం కల్పించాలని, అందుకు ప్రభుత్వం సహకరించాలన్నారు. కులవృత్తి అంతరించిపోయినందు నవల్ల ఆర్థిక స్వాంతనం ఆర్థిక పరిపుష్టి కోసం పెరికకుల ఫెడరేషన్ ఏర్పాటుకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. తాము తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో కీలక భూ మిక పోషించామని చెప్పారు. పెప్సీ ప్రధాన కార్యదర్శి తిప్పని సిద్దులు మాట్లాడుతూ తొలిదశ మలిదశ ఉద్యమంలో తాను కీలక భూమిక పోషించామని, రాష్ట్ర ఏర్పాటుకు తాము కృషి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెప్సీ రాష్ట్ర సలహాదా రులు చింతం లక్ష్మీనారాయణ, ఉమ్మ డి వరంగల్ జిల్లా అధ్య క్షులు ఆక రాధాకృష్ణ, మెదక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండి శ్రీకాంత్ అదిలాబాద్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సిహెచ్ రాజు ఉ మ్మడి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బిడుద వెం కటయ్య ,ట్రెజరర్ శ్రీరామ్ వీరయ్య, రాష్ట్ర కోశాధికారి అప్పని సతీష్‌కుమార్, కార్యదర్శి లక్కర్స్ నరహరి పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమకారులకు న్యాయం చేయాలి

ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి

ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణ మలి దశ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పి న విధంగా ఇంటి నిర్మాణంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి. తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే తమ జీవితాలు బాగుపడుతాయని అనేక మంది విద్యార్థులు తమ చదువులు, ఆరోగ్యాలను పక్క నపెట్టి ఉద్యమం చేసి తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం అ య్యి తెలంగాణ సాధనలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారన్నారు. కానీ గత బిఆరెస్ ప్రభు త్వం తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను విస్మరించిందని, గత ప్రభుత్వం విద్యార్థి ఉద్యమకారులకు చేసిన మోసం చేసిందని, ఉద్యమకారులు అటు చదువలేక ఇటు జాబ్ రాక,రాజకీయంగా ఎదగలేక ఎటు దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. నేడు కాగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ టానికి కూడా విద్యార్థులు ఉద్యమ కారులు తమ వంతు పాత్ర నిర్వహించారు. ఇప్పటికైన కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్య మకారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి సహాయ పడాలని ప్రభు త్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకుండా చేసిన తప్పులను ఈ ప్రభుత్వం చేయకుండా ప్రజా తెలంగాణలో ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలన్నారు.

న్యాయశాస్త్రంలో జె.లక్ష్మీ చరణ్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-ఓయూ



ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల నుండి పరిశోధక విద్యార్థిని జె.లక్ష్మీచరణ్‌కు ఆచార్య సీతా మాణిక్యం పర్యవేక్షణలో "ఏస్టడీఆన్ ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రేప్ లాస్ ఇన్ ఇండియా విత్ రిఫరెన్స్ టు మెడికల్ అండ్ ఫోరన్సిక్ ఏస్పెక్ట్స్- ఇష్యస్ అండ్ చాలెంజెస్" అనే అంశంపై తన పరిశోధన గ్రంథన్ని పూర్తి చేసి సమర్పిం చారు. దీనితో లక్ష్మీచరణ్‌కు ఆంధ్ర యూని వర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఇన్‌చార్జి వీసీఆచార్య కె.సమత నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను లక్ష్మీచరణ్ స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన పరిశోధనలో భాగంగా జె.లక్ష్మీ చరణ్ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన 100 లైంగిక దాడులకు సంబంధించిన కేసులను అధ్యయనం చేశారని, ప్రాథమిక దశలో సాక్ష్యాలను సేకరిం చడం, వైద్యుల నివేదికలు, ఫోరెన్సిక్ నిపు ణుల నివేదికలు తీర్పులను ప్రభావితం చేసిన విధానాలను ఆమె అధ్య యనం చేశారన్నారు. రేప్ చేసిన వారికి శిక్షలు, వైద్యుల నివేదికలు, ఫోరెన్సిక్ రిపోర్టులు ఎంత ప్రభావ వంతంగా పని చేస్తాయన్నారు. వైద్యులు నివేదికలు ఇచ్చే సమయం లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అనే అంశాలను తన పరిశోధనలో వివరించారు. ఆమెకు విభాగం ప్రొఫె సర్స్, సహ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రాథమిక స్థాయి నుండే వ్యాయమ టీచర్స్ ఉండాలి : సతీష్ గౌడ్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రీడలు అందని మెట్టుగా ఉందని అలా కాకుం డా వ్యాయమము అందుబాటులో ఉండాలని సతీష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల విద్యార్థులు క్రీడలలో ఉత్సాహాన్ని కనపరిచే పరిస్థితి లేదని, అదేవిధంగా ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి ఉన్నత పాఠశాల వరకు వ్యాయామ విద్యా సబ్జెక్టును పెట్టి విద్యార్థులకు ఆరోగ్య అలవాట్లను శుచి, శుభ్రత వంటి జీవన నైపుణ్యాలను క్రమశిక్షణనను అలవర్చుకునే విధంగా తెలంగాణ గవర్నమెంట్ ప్రోత్సహించాలన్నారు. నేటి తరాలను ఆరోగ్య తెలంగాణగా నిర్మించాలి అంటే ప్రాథమిక స్థాయి పాఠశాల నుంచి వ్యాయామ ఉపా ధ్యాయుడు తప్పనిసరి చేయాలని తెలంగాణ క్రీడా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మట్టపల్లి సతీష్ గౌడ్ కోరారు. తెలం గాణలో మెడికల్ కాలేజీలను ఎస్టాబ్లిష్ చేశారు కానీ ఏఒక్క కళాశాలలో కూడా ఫిజికల్ ఎడ్యు కేషన్ డిపా ర్టుమెంట్ లేదని, దీనిపై దృష్టి సారించి ప్రతి ఒక్క కళా శాలలో ఫిజికల్ డైరెక్టర్ నియామకం చేపట్టాలని ఆయన సూచించారు.

త్వరలో టీ.అంజయ్య నగర్ ఫేస్ వన్ అధ్యక్ష ఎన్నికలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

డివిజన్ పరిధిలో టీ.అంజయ్యనగర్ ఫేస్-1 బస్తీ అధ్యక్ష ఎన్నికలను త్వరలో నిర్వహిం చాలని, యూత్ అధ్యక్షులు ఎస్.శివ, బస్తీ నాయకులు, బస్తీ పెద్దలతో ఆదివారం స్థానిక ఎల్లమ్మ, పోచమ్మగుడిలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బస్తీనాయకులు, పెద్దలు వారి సూచనల ప్రకారం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు యూత్ అధ్యక్షులు తెలిపారు. వారి సలహాలు, సూచనలు తప్పకుండా తీసుకుంటామని, బస్తీ అభివృద్ధికి తోడ్పడే వ్యక్తిని ఎన్నుకుంటామని వారు తెలిపారు.

ఘనంగా ఓసీఎం పాఠశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోయిన్‌పల్లి ఓసీఎం పాఠశాల వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వ హించారు. చిన్నారుల ఆటపాటల, నృత్యాలుతో పాఠశాల ప్రాంగణమంతా హోరెత్తింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుల్లితెర రచయిత కె.వి.ప్రదీప్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పాఠశాల చైర్మెన్ సీఎం.ప్రకాశ్‌రావు, ప్రిన్సిపల్ శ్రీరామశర్మ వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యాభివృద్ధి ఇవ్వాలని కోరారు. అనంతరం పాఠశాల చైర్మెన్ ప్రిన్సిపల్ పాఠ శాల నివేదిక వాటి ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలను అతిధిలతో పాటు తల్లితండ్రులు ఆసక్తిగా తిలకరించారు.

సీఎం సార్ హామీ నిలబెట్టుకోండి




జి.ఓ.317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం

నవతెలంగాణ-బంజారాహిల్స్

గత ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో 317ను రద్దుచేసి తమకు ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని త్రీవన్ సెవెన్ బైత ఉద్యోగ ఉపా ధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసింది. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు విజయ్ కుమార్, రత్నమాల మాట్లాడుతూ చీకటి జీవో317 వల్ల స్థానికత కోల్పోయిన తమను మళ్ళీ వెలుగులలోకి తీసుకెళ్ళే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి హర్షవర్ధన్‌పై ఉందని వారికి న్యాయం చేయాలని కోరారు. జీవోసంవ త్సరాలు గడిచిన 7జనవరిన చీకటి రోజుగా భావిస్తున్నామన్నారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండరినాథ్, మల్లేష్, నాగేశ్వరరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చర్మ సంరక్షణకే ప్రాధాన్యత : నిఖిల్ సిద్దార్థ





నవతెలంగాణ-బంజారా హిల్స్

ఆదివారం బంజారాహిల్స్ రోడ్ నంబర్ 11 లో నూతనంగా ఏర్పాటు చేసిన డెర్మ్ ఆరా స్కిన్ అండ్ హేర్ క్లినిక్‌ను ప్రముఖ టాలీవుడ్ సినీ హీరో నిఖిల్ సిద్దార్థ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో గ్లామర్ రంగంలో ఉండే వాళ్ళు ప్రతీ సినిమాకు విభిన్నంగా,అందంగా కనిపించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారని ఆ సమయంలో మాకు అనుభవజ్ఞులైన డాక్టర్లు ఎంతో సహకరిస్తుంటారన్నారు. ప్రస్తుతం సినీ, టీవీ ప్రముఖుల కంటే సోషల్ మీడియాలో లక్షలాదిమంది ఫేమస్ అవుతున్నారని, వారు కూడా ఇప్పుడు స్కిన్, హెయిర్ కాపాడుకోవడానికి, మెరుగులు దిద్దుకోవడానికి పరుగులు తీస్తున్నారని, అలాంటి వారికి ఇటు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్న డెర్మటాలజీ క్లినిక్‌లు ఉపయోగ పడతాయన్నారు. ఆస్పత్రి వైద్యురాలు సుమ దివ్య మాట్లాడుతూ నగరంలోని తాము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు యూఎస్ఎఫ్‌డీ అప్రూవ్డ్ సాంకేతిక యంత్రపరికరాలు వాడుతున్నామని, అంతర్జా తీయ స్థాయిలో శిక్షణ పొందిన వైద్యులతో, సిబ్బందితో తాము సేవలు అందించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త పింకీరెడ్డితో పాటు పలు వురు వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.



ఇబ్రహీంఖాన్ ఇంట్లో ఆతిథ్యం స్వీకరించిన కేటీఆర్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ స్థానికుడు ఇబ్రహీంఖాన్ ఇంట్లో అతిథ్యం స్వీకరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కి తన ట్వీటర్ ద్వారా గత 2వ తేదీన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇబ్రహీంఖాన్ ఇంటికి వస్తానని కేటీఆర్ ఇచ్చిన మాట మేరకు ఆదివారం బోరబండలోని ఇబ్రహీం ఖాన్ ఇంటికి వెళ్లారు. కేటీఆర్‌కు ఇబ్రహీం ఖాన్ సాదరంగా కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఇబ్రహీం ఖాన్ కుటుంబ సభ్యులతో కలిసి (బికలిసి నం(ర్యానీ) భోజనం చేశారు) చేసి. దివ్యాంగులైన తన పిల్లలకు ఆసరా పెన్షన్ అందించాల్సిందిగా ట్విట్టర్లో విజ్ఞప్తి చేస్తే వెంటనే కేటీఆర్ కార్యాలయం స్పందించి ఫించన్ మంజూరు చేయి ంచారని తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీం ఖాన్ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కేటీఆర్ తనకు ఆతిథ్యం ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇబ్రహీంఖాన్ పిల్లలకు ఉన్న మూగ చెవుడు కోసం అవసరమైన చికిత్స అందించేం దుకు కేటీఆర్ ముందుకు వచ్చినట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ వెంట స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి : చనగాని దయాకర్

నవతెలంగాణ-ఓయూ



ప్రజా పాలనకు కేసీఆర్ పాలనకు చాలా తేడా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముప్పై రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. దయాకర్ అధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కేక్ కట్ చేసి విద్యార్థులు, నిరుద్యోగులు సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ బాలలక్ష్మి, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రామేశ్వర్ రావు, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నాయ కుడు మేడ శ్రీను, అర్ఎస్ పీజానకి రాములు, కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాపాలన కార్యక్రమం 30 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకు, ఎమ్మె ల్యేలకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజ లకు ఒక స్వేచ్ఛా, సమానత్వం, స్వయంపాలన ఒక కాంగ్రె స్‌తోనే సాధ్యం అనేది ఈ ముప్పై రోజుల్లోనే నిరూపిం చు కున్నారు. గత ప్రభుత్వం పోరాడే హక్కును కాలరాసిందని, ఈ ముప్పై రోజులు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చ డంలో ముఖ్యమంత్రి, మంత్రులు అహర్నిశలు కృషి చేస్తు న్నారు. ఇంకా ముందు ముందు కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన కొనసాగిస్తుందని దయాకర్ తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డిలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మక్తగూడెంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

ప్రారంభించిన సర్పంచ్ కాట్నా రాజు



నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని మక్త గూడ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆదివారం సర్పంచ్ కాట్నా రాజు ప్రారంభించారు. ఉపాధి హామీ నిధులు 20 లక్షల రూపాయలతో భవనాన్ని నిర్మించినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన భవన ఏర్పాటుకు పంచాయతీ పాలన సౌలభ్యం సులభతరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నమ్మ వార్డు సభ్యులు శీను, నరేష్, ఎలగని వరలక్ష్మి రాములు గౌడ్, సౌజన్య సుధాకర్ గౌడ్, దేశ్య నాయక్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పేదరికాన్ని జయించాలి





- చదువును ఆయుధంగా చేసుకోవాలి
- ఐఐటీ,నీట్‌లో మెరిసిన ఆణిముత్యాలు
- నార్సింగి గురుకుల విద్యార్థినులకు చేయూత
- ల్యాప్ ట్యాప్‌లు, రూ.50 వేల నగదు అందజేత
- విద్యల్లో రాణించినందుకు సర్కారు సాయం
- జిల్లా కో ఆర్డీనేటర్ శారదాకు అభినందనలు
- నార్సింగి గురుకుల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శారదా



నవతెలంగాణ-గండిపేట్

విద్యతో పేదరికాన్ని జయించేందుకు చదువును ఆ యుధంగా చేసుకోవాలని నార్సింగి గురుకుల పాఠశాల, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శారదా అన్నారు. ఆదివారం ఆమె నార్సింగి గురుకుల పాఠశాల విద్యనందుకున్ని ఐఐటీ, నీట్‌ల్లో రాణించిన విద్యార్థినులకు ప్రభుత్వ పరంగా లాప్ ట్యాపులు, నగదును అందజేసినట్టు తెలిపారు. ఐఐటీల్లో రాణించి నందుకు 50 వేలు, నీట్‌ల్లో రాణించిన విద్యార్థినులకు 40 వేలు నగదు అందజేసి ప్రభుత్వ పరంగా చేయుతనిచ్చి నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1984వ సంవత్సరంలో సాధారణ గురుకులాలల్లో ఒకటిగా నార్సింగి గురుకుల బాలికల పాఠశాలగా వేలసిందన్నారు. నాలుగు దశాబ్దాలను పూర్తి చేసుకుంటూ ఎంతో ముఖ్యమైన సీఓఇగా ఆవిర్భవించినట్లు తెలిపారు. అప్పటి నుండి ప్రతి ఏడాది 6 వందల మందికి పై విద్యార్థునులు విద్యను అభ్యాసిస్తున్నారని తెలిపారు. చక్కటి వాతవారణమైన పాఠశాల ప్రాంగణం, విద్యార్థునులకు కావాలిసిన వసతులు హంగులను కలిగి ఉందన్నారు.

మా పాఠశాల అధ్యాప కులు ఉన్నత విలువలను కలిసి అహర్నిశలు పేద విద్యార్థునుల కోసం నిత్యం శ్రమిస్తారని తెలిపారు. ప్రతి ఏడాది మా పాఠశాల, కళాశాల తరుపున జాతీయా పండుగలను పురష్కరి ంచుకున్ని ఉత్తమ ఉపాద్యాయులకు సన్మానించారు. ఈ సారి కూడా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గణిత దినోత్సవాన్ని పురష్కరించుకున్ని ఉత్తమ ఉపాధ్యాయులను అవార్డులతో పాటు సత్కారించినట్టు తెలిపారు. కోవిడ్ సమయంలో మా ఉపాధ్యాయులు ఓ అడుగు ముందుకేసి గురుకుల పాఠశాల, కళాశాల ఉన్నత అధికారుల ప్రోద్భలంతో ఆన్‌లైన్ క్లాసులను తీసుకున్నట్టు తెలిపారు. మా స్కూల్లో విద్యనే కాకుండ క్రీడలు, సంగీతం, కంప్యూటర్స్ విద్యనందిస్తా మన్నారు. రాష్ట్ర స్థాయిల్లో వస్‌డే గణిత సెమినార్‌ల్లో మా స్కూల్ ఉపాధ్యాయురాలు పి.లీలా వతి పాల్గొన్ని గణిత శాస్త్రం యొక్క పాత్ర ప్రధాన అంశాలతో కూడిన ఉప అంశాలను ఇచ్చారన్నారు. మా ఉపాధ్యాయు రాలు రాసిన పరిశోధన అనే గణిత శీర్షిక పత్రం రాష్ట్ర స్థాయి గణిత సెమినార్‌ల్లో ఎంపిక అయ్యి ద్వారా ముద్రించబడిన పుస్తకంల్లో చొటు దక్కించుకోవడం మా పాఠశాలకు గర్వంగా ఉందన్నారు. ప్రతి ఏడాది పేదింటి వి ద్యార్థు నులను ఆణిముత్యాలుగా తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఐఐటీ, నీట్‌ల్లో రాణించినందుకు గురుకులాల విద్య సంస్థల రాష్ట్ర కార్యదర్శి నవీన్ నికోలాస్, రంగారెడ్డి జిల్లా కో ఆర్డీనేటర్ డాక్టర్ శారదా వేంకటేష్, పాఠశాల యాజ మాన్యం తోటిఉపాధ్యాయులు, విద్యార్థులు సగర్వంగా అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నవతెలంగాణ గళం వినిపించాలి





- డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్

ప్రజా సమస్యలపై నవతెలంగాణ నిత్యం గళం వినిపించాలని డిప్యూటీ మేయర్ పూల పల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ల్లో డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లతో కలిసి 2024 నూతన నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిత్యం వెలికి తీసి పరిష్కరించే మా ర్గలను అన్వేషించాలన్నారు. అవినీతి, అక్రమాలను వెలికి తీయడంతో నవతెలంగాణ ముందు వరుసల్లో ఉందన్నారు. ప్రజల కోసం నిత్యం పని చేయాలన్నారు. కథనాలు, వార్తలు, నిత్యం ప్రజలకు చేరవేయడంలో యాజమాన్యం ఎంతో కృషి చేస్తుందని తెలి పారు. హిమాయత్‌సాగర్‌ల్లో మాజీ సర్పంచ్ వి. అంజనేయులు, కార్పొరేటర్ ముద్దం రాము, బండ్లగూడ కాంగ్రెస్ యువ నాయకులు మాజీ వార్డు సభ్యులు అజయ్‌బాబు, మాజీ ఎంపీటీసీ బోగాల శ్రీనివాస్,, కార్పొరేటర్ తలారి చంద్రశే ఖర్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆవిష్క రించారు. కార్యక్రమంల్లో గచ్చిబౌలి డివిజన్



పీసీ ఇన్‌చార్జి ప్రభాకర్, కార్పొరేటర్లు షా పూరం శ్రీనాథ్‌రెడ్డి, తలారి చంద్రశేఖర్, క్యాతం పద్మావతిపా పయ్యయాదవ్, మంద రవీం దం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తలారి ప్రేంకు మా ర్, నార్సింగి మార్కెట్ డైరెక్టర్ కాట సాయిబాబ, నాయకులు పాల్గొన్నారు.

పూర్వ ఉపాధ్యాయ, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుట్ల 1994 పదవ తరగతి పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుట్లలో 1994లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం తులిప్స్ హెూ టల్ తుర్కయాంజల్‌లో జరిగింది. పూర్వ విద్యార్థులు మా ట్లా డుతూ..30ఏండ్లతరువాత కలుసుకుని మళ్ళీ ఒకరి కొకరం పరిచయం చేసుకో వడం, గత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడంతో ఆనందంగా ఉంద న్నారు. తమకు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిం చారు. పూర్వ ఉపాధ్యాయులు రంగారావు, శ్రీనివాస్‌గౌడ్, యాదయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, నర్సిం గ్‌రావులు, పూర్వవిద్యార్థులు మాదగొని జంగయ్య గౌడ్, మేకల శ్రీనివాస్, పాండాల జంగయ్య గౌడ్, జీ. మోహన్ రెడ్డి, పోలేపల్లి నాగ రాజు శర్మ, పంబల శివకుమార్, హను మంతుల అశోక్‌గౌడ్, మద్దెలరాజుగౌడ్, ఎండి. అనిస్, బూర అచ్చయ్య, తాండ్ర అశోక్, లచ్చుగారి కృష్ణ రెడ్డి, కొల్లో జు సత్యం చారి, కృష్ణ వేణి, అరుణ, యాదమ్మ, సర స్వతి, సునంద, సరిత, స్వరూప, రాని, మాదవి, రాధిక, కల్పన, వరలక్ష్మి, శ్రీలత, కరుణశ్రీ తదితరులున్నారు.



ఉపాధ్యాయులు సమసమాజ నిర్మాతలు



- పీఆర్టీయూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
- బీయన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-యాచారం

సమాజంలో ఉపాధ్యాయులు నిరంతరం నవసమాజ నిర్మాతలుగా పనిచేస్తారని బీయన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పీఆర్టీయూ మండల నూతన క్యాలెండర్‌ను డీసీసీబీ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి నేటి రోజుల్లో చాలా సవాళ్లతో కూడుకున్నదన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. సమాజాభివృద్ధికి పాటుపడే వారికి తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షులు అండెం ప్రతాప్ రెడ్డి, మండలాధ్యక్షులు మర్రిపల్లి మహేశ్ యా దవ్, గౌరవ అధ్యక్షులు కలకొండ బోజయ్య, ప్రధాన కార్యదర్శి చాట్ల యా దగిరి, జిల్లా బాధ్యులు సీహెచ్ సురేష్, పందిరి వెంకట్ రెడ్డి, యుగేందర్, పెరికేటి రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.2185 of 2018

Between:
Canara Bank, Ameerpet Branch, Hyderabad ...Plaintiff
And
Sri.S.Srinivasulu ...Defendant

To
Sri.S.Srinivasulu S/o.S.Venkata Swamy, aged about 38 years, R/o. H.No.4-38-98/4, Deenabandhu Colony, Jagadgirigutta, Balanagar Hyderabad-500072.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.2,70,104/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court In person **on the 31st January, 2024, at 10:30 am.** In default of your Appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//**By Order of the Court**//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot.no.2/P,Road.No: 4,SRL,Colony, Kothapet Hyd

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.4185 of 2023

Between:
Canara Bank, Ameerpet Branch, Hyderabad ...Plaintiff
And
Sri.N.Srinivas and another ...Defendant-2

To,
1.Sri Gunnala Datta Prabhu, aged about 54 years, Occ: Business, R/o.13-3-1085/A/9/1, Suleman Maqbara, Hyderabad-500006

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.51,285/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person **on the 24th January, 2024, at 10.30.a.m.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//**By Order of the Court**//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot.no.2/P,Road.No: 4,SRL,Colony, Kothapet Hyd

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
I.A.No. 640 of 2022
IN
O.S.No.2809 of 2019

Between:
Syndicate Bank, Afzalgunj Branch, Hyderabad ...Petitioner/Plaintiff
And
Sri.K.Ramesh and another ...Respondents/Defendants

To,
1.Sri.K.Ramesh S/o Late K.Hanumaiah, aged about 61 yrs, Occ: Business, R/o.H.No.15-9-19 7, Maharaj Gunj, Gowliguda, Hyderabad. PH NO: 9346814910.
2.Sri.K.Abhishek S/o.K.Ramesh, aged about 37 yrs, Occ: Senior Executive, R/o.H.No.15-9-197 Maharaj Gunj, Gowliguda, Hydera bad. PH NO: 9246387009.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.78,396/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **22nd January, 2024, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//**By Order of the Court**//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot.no.2/P,Road.No: 4,SRL,Colony, Kothapet Hyd

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No.129 OF 2020

Between:
State Bank of India RACPC-L.B., Hyderabad ... Plaintiff
And
Mrs.Kalya Yamini and another ...Defendants

To
1.Mrs.Kalya Yamini W/o Kalya Shravan Kumar
2.Kalya Shravan Kumar S/o.Nariah
3.A.Laxmaiah S/o A.Laiaha
All are residing at: Plot No.22, Swathi Garden. South End Park, Masoorabad, L.B.Nagar, Hyderabad - 500 068.

Please take notice that you are evading to receive summons sent by this you by Hon'ble Court. The above mentioned Hon'ble Court was Pleased to order notice to you by way publication in this daily You are hereby directed to **12-01-2024** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court

SMT. RAPAKA ARUNA,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-500 060. Cell: 9030617991

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM- XIV ADDITIONAL, METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHANAGAR
O.S.NO. 969 OF 2023

BETWEEN:
KUKUNURU ANUSURYA
And others ... PLAINTIFFS
AND
THE TAHSILDAR
Hayathnagar Mandal
And another ... DEFENDANTS
To
All Concerned

NOTICE

The Plaintiffs herein had filed the above suit for Declaration, declaring the Plaintiffs as the LEGAL HEIRS of deceased Kukunuru Satyanarayana Reddy. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said suit and the matter is posted on 29.01.2024 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
B.SUDHAKAR REDDY,
Advocate,
H.No.1-8-732/9, 1st Floor, Above Moon Café, Vegetable Market Road, Nallakunta, Hyderabad.

PUBLIC NOTICE

The public is here by informed that **SRI. BUREY RAJAIAH S/O B.SAYAIAH**,has lost the property documents **on 02-01-2024 at 12.30 pm** while travelling from Gandipet to Narsingi, whereas, the lost original sale deed documents whose schedule of property shows that Open Plots bearing No.214 admeasuring 300 sq.yards or equivalent to 330sq.meters of Survey Nos. 260/9, 260/1, 260/5, 257/2, 257/6 ,251/4 ,254/2 ,262/5 ,260/2, 261/2,262/3,265/8,257/4,260/6 261,262/7and257/3,261/7.Situated at Bowrampet Village, Dundigal-Gandimaissama Mandal, Medchal-Malkajgiri District, Telangana State. The Registered Sale Deed Document No.663/1985, Dated: **21/01/1985,** Registered at S.R.O. Medchal. Which was purchased from its absolute owners. If any person or person(s) who found the Original Sale Deed Documents please to be hand-over to the undersigned or to my client.

sd-
M.S LEGAL ASSOCIATES
ADVOCATE
G.VENKAT RAM REDDY
MOHAMMED RAHMAN
Flat No: 20 Soni Commercial Complex Kukatpally Hyderabad-500072,Cell: 9963278477

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
O.S.NO.40 OF 2023

Between:
1.Goteti Sai Lakshmi
2.Goteti Sudhamayee ...Plaintiffs
AND
Mandal Revenue Officer, Malkajgiri Mandal and another ...Defendants

TO,
1.The Mandal Revenue Office, Malkajgiri Mandal, FGMP + HH 7, Defence Colony Road Saptagiri Colony, Defence Colony, Neredmet, Secunderabad-500 056
2.All Concerned. ...Defendants.

It is hereby informed that the plaintiffs above named have filed O.S.No.40 of 2024 declaring them i.e., **Goleti Sa Lakshmi and Goleti Sudhamayee** are the legal heirs of late **Goteti Venkatadri Sailesh** who expired **on 31.10.2020** in Vivekanandapuram, Sainikpuri, Malkajgiri, Hyderabad, and for other reliefs.

Any person or persons, having any objection may cause their appearance before the Hon'ble I Additional Junior Civil Judge, Medchal-Malkajgiri District: at Kushaiguda, **on 08.02.2024 at 10.30 a.m.** failing which the Hon'ble Court may pass appropriate orders.

RASHEEDA THABASSUM
Advocate
flat No. 102, Narven's Vaishno Sudham 6-3-1089 & 1089/A, Gulmohar Avenue Somajiguda, Hyderabad-500 082, Mobile No.:9391317675 email id: rasheedathabassum@gmail.com

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
I.A.No.564 of 2022
IN
O.S.No. 2317 of 2019

Between:
Syndicate Bank, Pathergatty Branch, Hyderabad ...Petitioner/Plaintiff
And
M/s.Mittal Agencies and others ...Respondents/Defendants

To,
1.M/s.Mittal Agencies, a partnership firm registered under the provisions of the Indian Partnership Act, 1932, with office at 5-3-862, Malakunta Road, Opp. Imax International Hotel, Charminar, Hyderabad, represented by its partners GirverPershad Gupta and Sitabai.
2.Sri.GirverPershad Gupta S/o Late.Dhanna Ram Gupta, aged about 79 years, Occ: Business, R/o 5-3-862, Malakunta Road, Opp. Imax International Hotel, Charmi nar, Hyderabad.PH.NO: 939137 4742.
3.Smt.Sitabai W/o.GirverPershad Gupta, aged about 71 years, Occ: Business, R/o.5-3-862, Malakunta Road, Opp. Imax. International Hotel, Charminar, Hyderabad. PH NO: 9391374742.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.2,58,807/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person **on the January, 2024, at 10.30 am.** In default of your appearance on 24th the day aforementioned, the suit will be heard and determined in your absence.

//**By Order of the Court**//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot.no.2/P,Road.No: 4,SRL,Colony, Kothapet Hyd

PUBLIC NOTICE

The public is here by informed that **Sri.MOHAMMED RIZWAN ABBAS S/O.KHAJA NAYEEM AHMED** have offered to sale the property Open plot no:33 admeasuring 305 Sq Yards or 255.01 sq. Meters in Survey Nos.78 & 79 Situated at Pedda Toopra village, Grampanchayath, and Shamshabad Mandal, Rangareddy District, Telangana State. Having same purchased from the A.Satyanarayana s/o Late A. Achaiah through registered sale deed vide Document no: 7706/ 2008, Dated:**19/12/2008** at S.R.O. Shamshabad. My Client MR. **MOHAMMED DASTAGEER PASHA S/O MOHAMMED KHAJA MOHIUDDIN** having interest in purchasing the said property and entered in agreement of sale with the above owner. If any person /persons have any claim or interest (including relatives and family members) over the said property he/she may notify the same to the undersigned with supporting documents within seven days of publication of this notice failing which my client will proceed with the Registration as if there are no claims of whatsoever nature over the said property.

sd-
M.S LEGAL ASSOCIATES
ADVOCATE
MOHD RAHMAN
Flat No: 20 Soni Commercial Complex Kukatpally Hyderabad - 500072,Cell: 9963278477

IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
I.P.No. 28 of 2019

Between:
T.Ritesh Singh ...Petitioner
And
Challa Prabhakar Reddy & others ...Respondents

To,
R-2.P.Hanumanth Rao, S/o.Not known to the petitioner R/o.18-8-2 78/18/A, Backside of Shivalayam Temple, Uppuduga New Raksha puram colony, Kanchanbagh, Hyderabad, T.S-500053.
R-4.C.Bal Reddy, S/o.Not Known to the petitioner R/o.H.No.7-3-1, Beside Sri Kakatiya's, Bala Siddha rata High School, Sri Prabhu Homes Almasguda Road Badagpet, Hyderabad-500058.
R-5.Deepak Agarwal, S/o.Not known to the petitioner C/o.Shyam R/o.Trading Company, Plot No.2 Near Hanuman Temple, Sai Nagar Colony, Balapur X Road, Balapur Mandal, R.R. District -500005
R-6.A.Krishna Goud, S/o.Not known, R/o.H.No.355-288, Street No.5, Sri Vidya Town Ship, Bada ngpet, Balapur Mandal, R.R. District-500058, T.S.
R-8.Gadam Suresh Yadav, S/o. late Gangadar Yadav, R/o.H.No. 15-3-406, Near Old Bus depot Kaman, Gowli Guda, Hyderabad 500012,T.S. C/o. Shiridi Lodge.
R-14.Bharat Agro Oils, Rep.by its Manager Aashish R/o.S.No.309 Sri krupa Market, Malakpet, Hyderabad-500036

Take notice that the petitioner herein has filed the above I.P. for adjudging him as Insolvent against you and others. The above case is posted **to 22-01-2024** for your appearance. Hence you are hereby directed to appear before this Hon'ble Court **on 22-01-2024 at 10.30 a.m.** personally or through an advocate, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/.MUKESH KUMAR DUBEY,
DEVULAPALLY SANTHOSH KUMAR,
Advocates,
Hyderabad,Counsel for the Petitioner

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No.961 of 2023

Between:
Chevvu Ammani & 4 others ....Plaintiffs Nos.1 to 5
And
All Concerned ...Defendants
To:
All Concerned ... Defendants

Please take notice that the above named plaintiffs **Chevvu Ammani & 4 others** has filed the above said suit for Declaration of Legal Heirs and Successors of Late **Chevvu Venkat Reddy S/o.Chevvu Darma Reddy,** in respect of the following Schedule A to D of Properties:

SCHEDULE "A" PROPERTY

All that the piece and parcel of the open land bearing Plot No.407, admeasuring 200 sq. yards equivalent to 167.23 sq.metres, in Survey No.255, situated at PARADISE VALLEY of Pedda Amberpet Village, Erstwhile Hayathnagar Revenue Mandal, now Abdulla hpurmet Mandal, Ranga Reddy District, under Pedda Amberpet Grampanchayath, under Regist ration and Sub District Pedda Amberpet and bounded by: **NORTH**:Plot No.408;**SOUTH**:Plot No.406;**EAST** :33ft.wide road **WEST** :Plot No.404;

SCHEDULE "B" PROPERTY

All that the piece and parcel of the open land bearing Plot No.463, admeasuring 200 sq. yards equivalent to 167.23 sq.metres, in Survey No.255, situated at PARADISE VALLEY of Pedda Amberpet Village, Erstwhile Hayathnagar Revenue Mandal, now Abdullah purmet Mandal, Ranga Reddy District, under Pedda Amberpet Grampanchayath, under Regist ration and Sub District Pedda Amberpet and bounded by: **NORTH** : Plot No.446 **SOUTH** : 33 ft.wide road **EAST**:Plot No.464 **WEST** : Plot No.462

SCHEDULE "C" PROPERTY

All that the piece and parcel of the open land bearing Plot.No.900, admeasuring 200 sq. yards equivalent to 167.23 sq.metres, in Survey No.252, situated at PARADISE VALLEY of Pedda Amberpet Village, Erstwhile Hayathnagar Revenue Mandal, now Abdulla hpurmet Mandal, Ranga Reddy District, under Pedda Amberpet Grampanchayath, under Regis tration and Sub District Pedda Amberpet and bounded by: **NORTH**: Plot No.903, **SOUTH** : 33 ft. wide road,**EAST**: Plot.No.899 **WEST** : Plot No.901

SCHEDULE "D" PROPERTY

All that the piece and parcel of the open land bearing Plot No.914, admeasuring 400 sq. yards equivalent to 167.23 sq.metres, in Survey No.252, situated at PARADISE VALLEY of Pedda Amberpet Village, Erstwhile Hayathnagar Revenue Mandal, now Abdullah purmet Mandal, Ranga Reddy District, under Pedda Amberpet Grampanchayath, under Regis tration and Sub District Pedda Amberpet and bounded by: **NORTH** : 33 ft wide Road, **SOUTH** : Plot No.890,**EAST** : 33 ft wide Road, **WEST** : Plot No.901

That the above case is posted to **25/01/2024**, before the above Hon'ble court and if anybody is having any claim over the relief claimed in the suit, they may appear on the above mentioned date, before the above mentioned court **at 10:30 A.M,** either in person or through counsel and in the absence of any such objection, the Hon'ble court shall proceed further, as per law.

(By Order of the Court)
Sd/-
E.VENUGOPAL
Advocate to Plaintiffs,
Vanasthalipuram, Hyderabad-70.

ముగ్గుల పోటీలలో గెలిచిన మహిళలకు బహుమతుల ప్రదానం

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ రహమత్ నగర్ డివిజన్ ఇందిరా నగర్ ఫేజ్ 2లో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన మహిళలకు మాగంటి గోపీనాథ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నజీర్, ఇందిరా నగర్ సంక్షేమ సంఘం కాలనీ బి.రమేష్ ముదిరాజ్, రామకృష్ణ పంతులు, కె.వెంకన్న, టి.అంజయ్య, కె.శ్రీనివాస్, జి.నాగరాజు, ఇ.రాజు, ఎ.గుర్వి రెడ్డి, వై.వెంకటేష్, రమేష్ రెడ్డి, సిహెచ్.రాము,ఎం. .శ్రీను, ఇ.లింగరాజు, పెద్దింటి కుమార్ ,జబ్బార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో ఉచిత వైద్య శిబిరం

కంటి పరీక్షలు చేసిన శంకర కంటి ఆస్పత్రి నిర్వాహకులు



నవతెలంగాణ-యాచారం

యాచారం గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం శంకర కంటి ఆస్పత్రి నానక్ రామ్ గూడ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. ఈ శిబిరం ద్వారా వచ్చిన రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆస్పత్రి నిర్వాహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు, మాజీ సర్పంచి రాయి కంటి విజయ్ కుమార్, కొంగళ్ల జోగిరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, లక్ష్మణ్, కోఆర్డినేటర్ బాలరాజ్ పాల్గొన్నారు.

'ఖేలో ఇండియా మహిళా కిక్ బాక్సింగ్ లీగ్'



- తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బాలికల ఆత్మ రక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన 'ఖేలో ఇండియా మహిళా కిక్ బాక్సింగ్ లీగ్-2024' పోటీలు ఈ నెల 20, 21వ తేదీల్లో తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్ తెలిపారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామాంజనేయులు మాట్లాడుతూ ఈ కిక్ బాక్సింగ్ పోటీలు నాలుగు కేటగిరీలో 10 ఏళ్ల వయస్సు నుంచి 45 ఏళ్ల వయస్సు కలిగిన అమ్మాయిలు, మహిళలు పాల్గొనేందుకు అర్హులని వారు తెలిపారు. ఈ పోటీల్లో ముఖ్యంగా వయస్సు, బరువును బట్టి ప్రత్యర్థులను నిర్ధారించి పోటీలు నిర్వహిస్తారన్నారు. కిక్ బాక్సింగ్ శిక్షణ పొందిన ప్రతి మహిళా అర్హులన్నారు. రాష్ట్రంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనవచ్చునని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా క్రీడాకారులు పాల్గొననున్నారని తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సాధారణ రూ.200 రుసుమును చెల్లించాలని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శేఖర్, నర్సింగ్ రావు, పోచయ్య, తిరుపతి, పూర్ణ చందర్, రవికుమార్, ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పునర్నిర్మాణం విద్యతోనే సాధ్యం

- సమాజంలో మార్పుకు మూల స్తంభాలు అధ్యాపకులు
- మాజీ టీఎస్పీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి



నవతెలంగాణ-ముషీరాబాద్

సమాజంలో మార్పు రావాలంటే దానికి అధ్యాపకులే మూల స్తంభాలని తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా కూడా ముడిపడి ఉందని, ఇందుకు ఉపాధ్యాయులందరూ ఈ రంగం అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ మాజీ చైర్మన్ ప్రొ. ఘంటా చక్రపాణి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ధర్మ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ సభ యూనియన్ ప్రతినిధి ఆశన్న అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా ప్రొ. ఘంటా చక్రపాణి, ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఆయా అంశాలపై సామాజిక స్పృహతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జ్ఞానానికి ప్రతినిధులుగా ఉపాధ్యాయులు ఉండాలని, కానీ ప్రస్తుతం సామాజిక స్పృహ, చైతన్యం నేడు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం విద్య అనేది పూర్తిగా నిర్వీర్యం చేయబడిందని, కే జీ నుండి పీజీ వరకు నిర్బంధ విద్య అందని ద్రాక్ష మాదిరిగా తయారైందని, ప్రస్తుతం నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్య పట్ల శ్రద్ధ తీసుకుంటుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు నిరంతరం మనుషుల జీవితాల్లో ప్రయాణం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యా విధానాలపై ఏ ఒక్కరు ప్రశ్నించడం లేదన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థుల పరి స్థితి దారుణంగా ఉందని వారిపై చదువుల ఒత్తిడి జరుగుతుందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలు చాలా సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాయని కేవలం చదువుపై మక్కువ ఉన్న విద్యార్థులు పేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ బడులకు వెళ్తున్నారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం అవ్వాలంటే విద్య పునర్నిర్మాణం తోనే సాధ్యమవుతుందన్నారు. ధర్మ టీచర్స్ యూనియన్ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమలి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళి మనోహర్, ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొ.తిరుమలి, ప్రొ.మురళీ మనోహర్, డా, విశారదన్ మహారాజ్, , ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రామయ్య యాదవ్, సౌద అరుణ, లింగమయ్య యాదవ్, 10ఉమ్మడి జిల్లాల ఇంచార్జిలు దామెర ఉపేందర్, నాగరాణి, ఎస్ రమేష్, పి. అశోక్, కె. రాజు, రవిచంద్రన్, బీ. రవి, సుధాకర్, జనార్దన్, 33 జిల్లాల డీటీయూ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

సగర కులాన్ని బీసీ ఏలో చేర్చే వరకూ ఉద్యమిస్తాం

నవతెలంగాణ-గండిపేట్

ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించేందుకు సగర కులాన్ని బీసీ ఏలో చేర్చే వరకూ ఉద్యమిస్తామని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీల్లో రంగారెడ్డి జిల్లా సగర సంఘం 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ, మణికొండ నూతన సగన సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ఏలో చేర్చి ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించి అర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. బీసీ డీలో ఉండటంతో ఉద్యోగ అవకాశం లేకుండ పోయిందని , దీంతో నిరుద్యోగులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సగర సంఘం కులాస్తులకు న్యాయం చేయాలన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంల్లో మణికొండ సగర సంఘం అధ్యక్షులు దేవేందర్, మాజీ అధ్యక్షులు బండారు నరసింహసగర, ఉపాధ్యక్షులు రాంచంద్రయ్య, ఎర్రం శేటి సీతారాం, గౌరవాధ్యక్షులు మహదేవ సగర, వేంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బాలాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగం మరింత అభివృద్ధి చెందాలి

- హెూమ్ వ్యవస్థాపకులు డాక్టర్ రామకృష్ణ
- ముగిసిన హెూమ్ 22వ సదస్సు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా వైద్యరంగం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని హెూమ్ వ్యవస్థాపకులు, ఉస్మానియా ఆర్థోపెడిక్ విభాగం పూర్వ హెచ్ఓడి డాక్టర్ రామకృష్ణ అన్నారు. గత మూడు రోజులుగా కోఠి లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో కొనసాగుతున్న (హెూమ్ -2024) 22వ సదస్సు ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. వైద్యరంగంలో విప్లవాత్మకకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇటువంటి సదస్సులతో నేటి యువ పీజీలకు తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు దోహదం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన హెూమ్ సదస్సు చైర్మెన్ డాక్టర్ వై.తిమ్మారెడ్డి లతో కలిసి సదస్సులో పాల్గొన్న పీజీ వైద్య విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెూమ్ సదస్సు చైర్మన్ డాక్టర్ వై.తిమ్మారెడ్డి, సమన్వయ కర్తలు డాక్టర్ జి రమేష్, డాక్టర్ ఏ కృష్ణారెడ్డి, డాక్టర్ రవి కిరణ్, డాక్టర్ బి.సుధీర్ డా.శివరాం నాయక్, డా.శేఖర్, డా.సతీష్ చంద్ర దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 300 మంది పీజీ వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

'గోవధను పూర్తిగా నిషేధించాలి'

- దేవాలయాలు, మఠాలపై ప్రభుత్వాలు నియంత్రణ విధించాలి
- ఏకం సనాతన్ భారత్ దళ్ పార్టీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో గోవధను పూర్తిగా నిషేధించాలని ఏకం సనాతన్ భారత్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాజీవ్ శాహ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ కుమార్ చతుర్వేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన పీఠాధిపతులకు గతంలో దేశాన్ని పాలించిన ముస్లిం రాజులు, బ్రిటిష్ వారు అనేక హిందూ దేవాలయాలను కూల్చివేశారని, 2014లో మోడీ ప్రధాని అయిన తర్వాత అంతకంటే ఎక్కువగా హిందూ దేవాలయాలు కూల్చివేశారని ఆరోపించారు. పవిత్ర గోవు, గంగామాత, శ్రీరామ సేతులను జాతీయ వారసత్వంగా గుర్తించాలని కోరారు. అన్ని పార్టీల రాజకీయ నాయకులు రకరకాల కుట్రలతో హైందవ సమాజాన్ని చిన్నాభిన్నం చేస్తూ మన దేవాలయాల ఆస్తులను రాబడి దోపిడీ చేస్తూ, ఇతర మతాల అభివృద్ధికి దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. దేవాలయాలు, మఠాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రణ విధించాలని డిమాండ్ చేశారు. కశ్మీర్‌లోని పురాతన సూర్య దేవాలయం, మార్తాండ్ ఆలయం, మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి, కాశీ వారణాసిలోని జ్ఞానవాపి తీర్థ క్షేత్రాన్ని వెంటనే పున:స్థాపన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 60 స్థానాలలో తమ పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. సనాతన హిందూ దేశమైన భారతదేశంలో హిందువులకు గతంలో కాంగ్రెస్, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వాలలో న్యాయం జరగలేదని, బీజేపీ కేవలం హిందువులమని ప్రగల్భాలు పలుకుతూ మైనార్టిలకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలకు అన్ని సంక్షేమ పథకాలతో పాటు, రాజకీయ పదవులను కట్టబెట్టిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వంద శాతం సచార్ కమిటీ నివేదిక అమలుతో పాటు బీఫ్ ఉత్పత్తి కేంద్రాలకు అధికంగా అను మతులు ఇచ్చిందని విమర్శించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణ పూజా కార్యక్రమం సనాతన హిందు వుల పద్ధతి ప్రకారం జరగలేదని వారు ఆరోపించారు.

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో కార్మికులకు ఆకలి గోసలు మిగిల్చింది
- బీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్
- ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర ఆటో కార్మికుల మహాధర్నా



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. ఆటో కార్మికులకు ఉపాధి కోల్పోయి వాళ్ల ఉసురుతీస్తూ ఆకలిగోసలు మిగులుతుందని బీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన ఆటో డ్రైవర్ సతీష్ గౌడ్ మృతి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆటో డ్రైవర్ల ఆరాటం ఆకలికేకల పోరాటం నినాదం తో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు యాదవ్, వేముల మారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల పేరుతో తీసుకొచ్చిన పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇది ఆటో కార్మికులకు ఉపాధి కోల్పోయి వాళ్లకు ఉరితాలుగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరి వలన ఆటో డ్రైవర్ సతీష్ గౌడ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఇది తీవ్ర విచారకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు అయోమయంలో ఏమి తోచని స్థితిలో ఉన్నారని వారి సమస్య ను సత్వరమే పరిష్కరించాలని కాలయాపన చేయకూడదని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది కార్మికులు ఆటో డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికులు దాదాపు 80% ఉపాధి కోల్పోయారని ఒక్కసారిగా వారి బతుకులు తారుమారయన్నారు. ఈ అమ్మాయిలు కుటుంబ పోషణ పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక దీనస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రకరకాల ఆందోళనలు చేపట్టినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపారు. ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయం చూపాలన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నెలకు రూ.15000 వేల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వారికి ఆర్టీసీ డ్రైవర్లుగా హెల్పర్లుగా తీసుకోవాలని కోరారు. ఆటోల సేవలను ప్రభుత్వ సంస్థల్లో ఉపయోగించుకోవాలన్నారు. ఆటో మోటార్ రవాణా కార్మికులకు ఈఎస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మహాధర్నాలో ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

'అర్హులకు ఆరు గ్యారంటీ పథకాలు అందించాలి'



సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

అర్హులైన పేదలకు మాత్రమే ఆరు గ్యారంటీ పథకాలను అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ పీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం కోరారు. ఆదివారం నారాయణగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పురుషోత్తం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేయడమే తమ పార్టీ ఏకైక లక్ష్యమన్నారు. ఆరు గ్యారంటీల కంటే ఉచిత విద్య, వైద్యం, మహిళలకు ఉచిత ప్రయాణం మేలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని ప్రశ్నించారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావివ్వకుండా ప్రజలకు నేరుగా అందేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, డివిజన్, వార్డులలో మౌలిక వసతుల కల్పన విషయంలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదని, అంకిత భావంతో అధికారులందరూ పని చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తి చేసి పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.ఝాన్సీ, బి.సుజాత, బి. భాను ప్రసాద్, ఆర్.రామచందర్, ఎస్.కె.ఆదామ్, ఎం. పాండు నాయక్, ఎం.గోవింద నాయక్, సంధ్యా రాణి, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రావణి ఆస్పత్రి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన క్యాంపెయిన్‌కు ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో శ్రావణి ఆస్పత్రి పేరు నమోదు అయింది. శ్రావణి ఆస్పత్రి అందరికీ అందుబాటులో ఉండడం కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌ను మాజీ ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. యాప్‌ను శ్రావణి హాస్పిటల్ ప్రారంభించి సంవత్సరం పూర యిన సందర్భంగా యాప్‌ను విడుదల చేయడం అభినందనీయమని శ్రావణి హాస్పిటల్ యజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కమిషనర్ శ్రీలీల, ఎస్బీ ఇంటెలిజెన్స్ శిరీష రాఘవేంద్రరావు హాజరయ్యారు. అనంతరం ఆసుపత్రి మేనేజ్మెంట్ సభ్యులు శ్రావణి చెట్టుపల్లి, డాక్టర్ నవీన్ చెట్టుపల్లి, ప్రసాద్ నీలంలు మాట్లాడుతూ గత సంవత్సర కాలం పాటు నుంచి ఆసుపత్రి తరుపున ఎన్నో ఉచిత వైద్యుత్ శిబిరాలు నిర్వహించామని, ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించమని వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన క్యాంపెయిన్‌కు ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు అయినట్లు వారు తెలిపారు.

ఘనంగా ఎఫ్ఎల్ఓ హైదరాబాద్ బిజినెస్ అవార్డ్స్ ప్రదానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మహిళలకు అవకాశం దొరికితే ఆకాశమే హద్దుగా మహిళలు రాణిస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం కోఠి మహిళ విశ్వవిద్యాలయం లోని దర్బార్ హాల్ వద్ద ఎఫ్ఐసిసిఐలేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ) యంగ్ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (వైఎఫ్ఎల్ఓ) ఆధ్వర్యంలో అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంటర్‌ప్రైజ్/ దాతృ త్వం, సుస్థిరత, విద్య, తయారీ, ఆరోగ్య సంర క్షణ, వెల్‌నెస్, సౌందర్యం, అందం, ఆవిష్కరణ, సాంకేతికత, కళ, సంస్కృతి, సేవా పరిశ్రమ వంటి విభాగాలలో ప్రతిభావంతులైన మహిళా మణులకు మంత్రి సీతక్క, నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ ఎల్ వో నేషనల్ ప్రెసిడెంట్ పింకీ రెడ్డిలతో కలిసి ప్రతిభావంతు లైన మహిళా మణులకు అవార్డులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. మహిళలను ఇప్పటికి చిన్న చూపు చూస్తున్నరన్నారు. అత్యుత్తమ ప్రతిభకు అవార్డులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతా యన్నారు. ఎఫ్ఎల్ఓ, వైఎఫ్ఎల్ఓలను అభినం దించారు. నగరపోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఎఫ్ఎల్ఓ బాగా పనిచేస్తోం దని, ఈ ప్రవాహాన్ని (ఫ్లో అంటే ప్రవాహం) కొనసాగించాలన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ కమిష నర్ దేవసేన, ఐపీఎస్ అభిశా, మహిళా విశ్వ విద్యాలయం ఇన్ చార్జి వైస్ ఛాన్సలర్ వైస్ విజ్జులత, పెద్ద వివిధ రంగాల్లోని మహిళలు తదితరులు పాల్గొన్నారు. ముజఫర్ అలీ రూపొందించిన హుమా అనే బ్యాలెట్‌ను ప్రదర్శించారు. పురాణ పక్షి హుమా పై ఆధారపడిన హ్యూమా బ్యాలెట్ కవిత్వం, సంగీతం, నృత్యం, దుస్తులు వేదిక అలంకరణల చక్కటి సమ్మేళనం. 'హుమా' అనేది కోరికలను నెరవేర్చే శక్తి కలిగిన ఖగోళ పక్షి గురించిన అరబిక్ జానపద కథ చెప్పారు. ఆది ల్ హుస్సేనీ అనే సూఫీ నృత్యాన్ని ప్రదర్శించారు.

'ఓదెల మల్లన్న ఆలయ సమస్యలు పరిష్కరించాలి'



కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి గ్రామ ప్రజల వినతి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పెద్దపల్లి జిల్లా, మండలం, గ్రామం ఓదెల లోని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున దేవస్థానం సమస్యలు, అదే విధంగా ఓదెల రైల్వే స్టేషన్‌లో తొలగించబడిన రైళ్ల హాల్టింగ్, కంప్యూటరైజెడ్ టికెట్స్ రిజర్వేషన్, గ్రామ అభివృద్ధి వంటి తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఓదెల గ్రామ ప్రజలు, పలువురు బీజేపీ సీనియర్ నాయకులు తాటికొండ వెంకటేశ్వర్లు, తాటికొండ కృష్ణమాచారి, రామినేని రాజేంద్రప్రసాద్ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసి వేడుకున్నారు. ఈ మేరకు ఆదివారం కాచిగూడలోని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి నివాసంలో వారు ఓదెల గ్రామ సమస్యలపై వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో మరో శ్రీశైలంగా పిలవబడే ఓదెల మల్లన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి రైళ్ల ద్వారా దైవ దర్శనానికి వస్తుంటారని, అదే విధంగా రైలు ప్రయాణం ద్వారా మూడు మండలాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు, టీచర్లు, ఉద్యోగులు, మహిళలు నిరంతరం ప్రయాణిస్తుంటారని చెప్పారు. ఇలాంటి వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఓదెల మండల కేంద్రమైన రైల్వే స్టేషన్‌లో ఎలాంటి మౌలిక సౌకర్యాలు లేకపో వడంతో భక్తులు, ప్రయాణికులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఓదెల రైల్వే స్టేషన్ కు కంప్యూటరైజెడ్ టికెట్స్ రిజర్వేషన్ సౌకర్యం, ప్లాట్ ఫారంపై షెడ్లు, లూప్ లైన్స్ సిగ్నల్ ఆపరేటింగ్ సిస్టం, రైళ్ల అనౌన్స్ మెంట్ సౌకర్యం, మౌలిక సదుపాయాలు టాయిలెట్స్, మంచినీరు, గేట్ పై నుంచి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, స్టేషన్ ను 150 మీటర్ల పొడవు, 30 మీటర్ల వెడల్పుతో కొత్త స్టేషన్ నిర్మాణం, భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం విశ్రాంతి భవనాలు, ఓదెల రైల్వే స్టేషన్ కు రెండు వైపులా ప్లాట్ ఫారమ్స్ కు సీసీ రోడ్లు వేసి, బస్సులు, రైలు లింకు సౌకర్యం మెరుగు పరచడం, తిరుపతికి వెళ్లేందుకు కరీంనగర్ టు తిరుపతి, జీటీ ఎక్స్‌ప్రెస్, పెద్దపల్లి టు విజయ వాడ ప్యాసింజర్ రైళ్ల హాల్టింగ్ వంటి తదితర సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని వారు ఆయనను కోరారు. ఈ మేరకు జి.కిషన్ రెడ్డి తాము వివరించిన సమస్యలపై సాను కూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేయను న్నట్లు హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

మా అమ్మ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ పోలీసులకు కుమారుడు ఫిర్యాదు మా అమ్మ మృతికి కారణమైన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతిరాలి కుమారుడు ముషీరాబాద్ పోలీస్ స్టేష న్‌లో ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారుడు చాణక్య తెలిపిన వివరాల ప్రకారం.. నేను మా అమ్మ కమల (48) తో కలిసి రాం నగర్ జెమినికాలనీలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. తమ అక్క మౌనిక విదేశాలలో ఉంటుందని తెలిపారు. తమ తండ్రి బిక్షపతి కొద్దికాలం క్రితం చనిపోయారని తెలిపారు. తమ తండ్రి కొన్ని సంవత్సరాలం క్రితం వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన గార్డెన్ ప్రాంతంలో ఓపెన్ ప్లాటు ఉంచామని తెలిపారు. ఆ ప్లాటు పక్కన నివాసం ఉంటున్న సందీప్, ఉదయ్‌లు ఆ ప్లాట్‌ను కబ్జాచేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకుని గత డిసెంబర్ 14న అడ్డగా వారు తనను మా అమ్మను చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. వారాసిగూడ పిఎస్‌లో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారి బెదిరింపులతో మా అమ్మ మానసిక ఒత్తిడికి గురవుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఇటీవల ఒత్తిడికి గురై స్పృహతప్పి ఇంట్లో ఈనెల 31న ఇంట్లో రాత్రి పడిపోగా ఆమెను నగరం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా ఆమె చికిత్స పొందుతూ ఈనెల 4న మృతిచెందిందని తెలిపారు. సోదరి విదేశాల నుంచి రావడం కోసం ప్రస్తుతం మృతదేహాన్ని పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. మృతికి కారణమైన సందీప్, ఉదయ్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని చాణక్య కోరా రు. వారి నుంచి తనకు ప్రాణ భయం ఉందని వారినుంచి రక్షణ కల్పించాలని తెలిపారు. సిఐ వెంకట్ రెడ్డి వివరణ ఇస్తూ చాణక్య ఇచ్చిన ఫిర్యాదును విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



కుటుంబాన్ని చక్క దిద్దుకునే విషయంలో స్త్రీ చేసే శ్రమకు హద్దులు లేవు. తన పిల్లలను పోషించడానికి, వారికి మంచి భవిష్యత్ ఇచ్చేందుకు తన శక్తి మేరకు శ్రమిస్తుంది. 47 ఏండ్ల రుక్మణి దేవి జీవితం కూడా అలాంటిదే. ఆమె ఒక రైతును వివాహం చేసుకున్న తర్వాత గుమ్లా జిల్లాలోని అలంకేరా గ్రామంలో నివసించడానికి వచ్చింది. ఆ తర్వాత ఆమె జీవితంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయో తెలుసుకుందాం...

మౌనాన్ని వీడి శక్తిగా మారి...



చిన్న వయసులోనే పెండ్లయిన రుక్మణి తన జీవితంలో ఎన్నో కష్టాలు చవిచూసింది. ముగ్గురు కూతుర్లు, ఒక కొడుక్కి జన్మనిచ్చింది. కుటుంబాన్ని పోషించాల్సిన భర్త మద్యానికి బానిసయ్యాడు. దాంతో పూట గడవడటమే కష్టమయింది. అతని వ్యసనాల ఫలితంగా ఆ కుటుంబానికి జీవనోపాధి కల్పించే మహువా చెట్లను సాగుచేసే వ్యవసాయ భూమిని కోల్పోయారు. చివరకు ఇంట్లో ఉన్న సామాన్లు కూడా అమ్ముకుని తాగేవాడు.

మద్యానికి బానిసైన భర్త

ఇటువంటి పరిస్థితుల్లో ఎక్కడికి వెళ్లాలో, ఎవరి సాయం పొందాలో అర్థం కాలేదు. అలాగే కుటుంబాన్ని నెట్టుకొచ్చేది. మద్యానికి బానిసైన భర్త ఆరోగ్యం పూర్తిగా క్షీణించి చివరికి అతను చనిపోయాడు. అప్పటి నుండి రుక్మణి ఒంటరి పోరాటం మొదలుపెట్టింది. పిల్లల కడుపు నింపడం కోసం ఇండ్లల్లో పని చేసింది. అలాగే కూలీ పనులకు కూడా వెళ్ళేది. ఒక భయంకరమైన స్థితి కారణంగా తన చిన్న కుమార్తెను పని కోసం రాంచీ నగరానికి పంపించి. ఆ వచ్చే ఆదాయం కుటుంబానికి సహకరిస్తుందని ఆమె ఈ కఠినమైన నిర్ణయం తీసుకుంది.

అహర్నిశలూ శ్రమించింది

అప్పట్లో రుక్మణి తనలోని బాధను ఎవరితో చెప్పుకోలేకపోయేది. ఇతరులను సహాయం అడగలేక మౌనంగా రోధించేది. ఇన్ని కష్టాల్లో కూడా సొంత నిర్ణయాలు తీసుకుంటూ ధైర్యంగా కుటుంబాన్ని పోషించేది. ఎక్కడా వెనకడుగు వేయలేదు. తన బాధ్యతలను ఎప్పుడూ విస్మరించలేదు. పిల్లలను పెంచడం, వారికి మంచి భవిష్యత్తును అందించడం కోసమే అహర్నిశలూ శ్రమించేది. అటువంటి సమయంలోనే సంక్షేమ ప్రాజెక్ట్ రూపంలో ఆమెకు ఒక అవకాశం వచ్చింది. సామాజిక సంస్థ ప్రధాన్, ఎస్‌ఆర్‌ఎల్‌ఎం (జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమ)కి జాతీయ మద్దతు సంస్థ, ప్రభుత్వ ప్రధాన గ్రామీణాభివృద్ధి కార్యక్రమం మొదలు పెట్టింది. ఆమె దుస్థితిని గుర్తించిన ప్రధాన్ సభ్యులు గ్రామసభ, పంచాయతీ ముందు ఆమె ఆవేదనను వినిపించారు. ఈ సంస్థల సంయుక్త ప్రయత్నాలతో వితంతు పింఛన్‌తో సహా సంక్షేమ పథకాలలో ఆమె పేరు నమోదు చేయబడింది.

నాలో విశ్వాసాన్ని నింపాయి

ఆమె గుర్తింపు కోసం తదుపరి దశ కీలకమైనదిగా నిరూపించబడింది. రేషన్ కార్డును ఆమె పేరు మీద బదిలీ చేయడంతో స్వతంత్ర, సామర్థ్యం గల మహిళగా ఆమె తయారయింది. 'ప్రధాన్ మార్గదర్శకత్వంతో నేను రేషన్ కార్డును విజయవంతంగా పొందాను. అంటే నా కుటుంబానికి అవసరమైన నిత్యావసర వస్తువులను పొందగలుగుతున్నాను. ఇది నా తక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా నన్ను నన్నుగా తీర్చిదిద్ది ఈ సమాజంలో బతికే విశ్వాసాన్ని నాకు కల్పించింది' అని ఆమె చెప్పింది. క్రమంగా ఆమె మహిళా సమిష్టితో అనుబంధం పొందింది. సానుకూల సామాజిక పరివర్తనను సృష్టించడం ద్వారా తన విశ్వాసాన్ని పెంచుకుంది. గ్రామ సంస్థ, స్వయం సహాయక బృందం (ఎస్‌హెచ్‌జీ) మహిళల బలంతో రుక్మణి తన భూమిని లాక్కున వ్యక్తులను ఎదుర్కొంది. గ్రామంలో తనకు తిరుగులేని మద్దతు లభించడంతో గుమ్లాలోని పాల్‌కోట్ పోలీస్ స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు చేయగలిగింది. ఆమె దృఢత్వం, స్థానిక అధికారుల జోక్యం ఫలితంగా ఆమె కోల్పోయిన భూమిని మళ్ళీ దక్కించుకుంది.

వ్యవసాయం అభివృద్ధి చేసుకుంటూ...

గృహనిర్మాణ పథకం కింద, పంచాయితీ, గ్రామసభల మద్దతుతో తన పిల్లలను శిథిలావస్థలో ఉన్న నివాసం నుండి పక్కా ఇంటికి మార్చుకోగలిగింది. ఆ గ్రామంలో సోలార్ లిఫ్ట్‌ను ఏర్పాటు చేయడంతో 2022 ఓ మలుపు తిరిగింది. ఇది అక్కడి ప్రజలకు పెద్దఎత్తున తాగునీరు, నీటిపారుదలని అందిస్తుంది. ఈ నీటి సౌకర్యాన్ని ఉపయోగించుకుని తన బంజరు భూము లను ఏడాది పొడవునా పంటలతో వర్ధిల్లేలా తీర్చిదిద్దుకుంది. కష్టపడే వ్యక్తి నుండి ఆత్మవిశ్వాసంతో కూడిన రైతుగా రుక్మణి దేవి రూపాంతరం చెందడం ఆమె పట్టుదలకు నిదర్శనం.

స్థిరమైన జీవనోపాధి

తన వ్యవసాయ భూమిని అభివృద్ధి చేసుకుని చుట్టూ సరిహద్దును నిర్మించింది. ఇప్పుడు ఆమె మహువా మొక్కల పెంపకంతో పాటు కూరగాయల సాగులో నిమగ్నమై ఉంది. క్రమంగా ఓ స్థిరమైన జీవనోపాధిని ఏర్పరుచుకుంది. ఇప్పుడు ఆమె వార్షిక సంపాదన సుమారు రూ. 50,000. తన పిల్లలను చదివించేందుకు ధైర్యంగా అడుగులు వేసింది. ఆమె కొడుకు ఒకప్పుడు పాఠశాలకు వెళ్ళలేని స్థితిలో మధ్యలోనే మానేశాడు. ఇప్పుడు తిరిగి పాఠశాలకు వెళుతున్నాడు. ఆడపిల్లలు ఎక్కడో దూరప్రాంతానికి పనికి పోకుండా తల్లికి వ్యవసాయంలో సహాయం చేస్తున్నారు.

అవసరమైన వనరులు పొందితే...

రుక్మణి క్రమంగా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీఓ)లో భాగమయ్యింది. జిల్లా కన్వర్జెన్స్ ప్రోగ్రామ్ నుండి ప్రయోజనం పొందుతూ తన ప్రయాణం కొనసాగిస్తుంది. ప్రస్తుతం ఆమె చేనేత పనులు కూడా నేర్చుకుంది. తన ఆదాయాన్ని మరింత పెంచుకుంది. పేదలకు ఉపయోగపడే పథకాలు, స్వయం సహాయక బృందాల సహాయం, నీటిపారుదల వంటి అవసరమైన వనరులను అందిస్తే సామాన్యుల జీవితాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయో చెప్పేందుకు రుక్మణి జీవితం ఒక చక్కటి ఉదాహరణ.



ఇలా చేసి చూడండి...

మనకు ప్రకృతిపరంగా లభించే వాటితో కొన్ని ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు. అలాంటి కొన్ని ఆరోగ్య చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం.

- అరికాళ్లు విపరీతంగా మంట పుడుతుంటే గోరింటాకు గానీ నెయ్యి గానీ సొరకాయ గుజ్జు గానీ పూస్తే ఉపశమనం కలుగుతుంది.
- ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు మూడు వెల్లుల్లి రేకులు తింటే రక్తపోటు, కడుపులో మంట, నులిపురుగులు తగ్గుతాయి.
- పంటినొప్పిగా ఉంటే లవంగం చప్పరించడం వల్ల కొంత తగ్గుతుంది.
- చిటికెడు పసుపు గ్లాసు పాలల్లో వేసి కాచి ప్రతిరోజు ఉదయాన్నే తాగుతుంటే జలుబు, దగ్గు, ఆయాసం తగ్గుతుంది.
- తులసి ఆకుల రసంలో ఒక స్పూను తేనె కలిపి చప్పరిస్తే జలుబు, గొంతునొప్పి, దగ్గు వెంటనే తగ్గుతాయి.
- కాలిన గాయాలకు టూత్ పేస్టును రాయడం వల్ల మంట తగ్గడమే కాకుండా గాయం తొందరగా తగ్గిపోతుంది.
- క్యారెట్ రసాన్ని, నిమ్మ రసాన్ని సమపాళ్లల్లో తీసుకుని భోజనానికి ఒక గంట ముందు తీసుకోవడం వల్ల ముక్కు సంబంధిత బాధల నుండి ఉపశమనం పొందవచ్చు.



ఇట్ల చేద్దాం

అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేసేపుడు.. అల్లం పొట్టు పడేయకుండా శుభ్రంగా కడిగి డబ్బాలో వేసుకుని ఫ్రిజ్‌లో నిల్వ ఉంచుకుంటే.. అల్లం టీ తయారు చేసుకోవాలి అనుకున్నపుడు ఉపయోగించుకోవచ్చు.



అసమానతల భారతం

(మొదటిపేజీ తరువాయి)

చేరారు. దేశం కోవిడ్ దెబ్బ నుండి కోలుకోలేదని చెప్పడానికి ఇది నాలుగో కోణం. 2021లో మరో 70 లక్షల మంది ఈ రంగంలో ఉపాధి పొందారు. 2022లో కూడా వీరి సంఖ్య తగ్గలేదు. అయితే అదే సమయంలో ఉత్పాదక రంగంలో ఉపాధి అవకాశాలు పెరగలేదు. అవి స్థిరంగా ఉన్నాయి. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే 2004-2014 మధ్య సంవత్సరానికి 8% వృద్ధి నమోదు చేసిన ఆర్థిక రంగం ఆ తర్వాత దానిని కొనసాగించలేకపోయింది. ఆర్థిక వృద్ధి పెరగకపోగా అది వెనకపట్టు పట్టింది.

మూలిగే నక్కపై...

నిరుద్యోగం పెరగడంతో వినియోగ డిమాండ్ పడిపోయింది. 2022-23లో సగటు తలసరి ఆదాయం స్వల్పంగా పెరిగి 2019 స్థాయికి చేరింది. ఆదాయాలు స్థిరంగా ఉండడంతో ఇటీవలి సంవత్సరాలలో జీడీపీలో కుటుంబ పొదుపు తగ్గిపోయింది. అయితే ఇక్కడ ఓ విషయాన్ని గ్రహించాల్సి ఉంది. ఎగువ మధ్య తరగతి ప్రజలు, సంపన్నులు కోవిడ్ సమయంలో కూడబెట్టిన సొమ్మును విలాసవంతమైన వస్తువుల కొనుగోలుకు వెచ్చిస్తున్నారు. అదే సమయంలో జనాభాలో అత్యధికులు కోవిడ్ సమయంలో ఉపాధి కోల్పోయి ఇప్పటికీ అష్టకష్టాలు పడుతున్నారు. అధిక ద్రవ్యోల్బణం, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై ప్రభుత్వ పన్నుల కారణంగా వారి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా మారింది. విలాసాల మాట దేవుడెరుగు...కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో విలవిలలాడుతున్నారు.

ఢిల్లీ చుట్టూ సీఎం రేవంత్ చక్కర్లు

- సమీక్షల పేరిట సమయం వృధా చేస్తున్నారు
- మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలనను గాలికొదిలేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎంపీ బీబీ పాటిల్‌తో కలిసి ఆయన విలేఖర్లతో మాట్లాడారు. నెల రోజుల కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ బస్సు లో మహిళల ఉచిత ప్రయాణం తప్ప మరే హామీ అమలు కాలేదని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను రద్దు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. గృహలక్ష్మి పథకం రద్దుతో నష్ట పోయిన లబ్ధిదారులను ఇందిరమ్మ పథకంలో చేర్చి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బంధు ఇంకా ఎవరికీ అందలేదనీ, రుణమాఫీ, వరికి బోనస్ ఊసే లేదని అన్నారు. రాష్ట్రంలో మళ్ళీ యూరియా కొరత మొదలైందనీ, చెప్పులు లైన్లో పెట్టి బస్తాలు తీసుకునే పాలన రానుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన నిరుద్యోగ భృతిపై భట్టి అసెంబ్లీలో అబద్దాలు చెప్పారని విమర్శించారు. ప్రజాపాలనలో కోటి 25 లక్షల దరఖాస్తులు వచ్చాయనీ, కాలయాపన కోసమే వాటిని తీసుకున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే తాము అడుగుతున్నామని ఆయన చెప్పారు. సమీక్షల పేరిట సమయాన్ని వృధా చేయడం ఆపి హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు.

అజ్మీర్ దర్గాకు కేసీఆర్ చాదర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉర్స్ షరీఫ్ సందర్భంగా అజ్మీర్ దర్గాకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చాదర్ పంపించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, బీఆర్ఎస్ నాయకులు ఆజమ్ అలీ తదితర ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

చాంద్రాయణగుట్ట కేంద్రంగా ఎయిర్‌పోర్టు మెట్రో

(మొదటిపేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో రెండో దశ, మూడవ దశ విస్తరణపై ఇటీవల మెట్రో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో అత్యధిక మంది ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా మెట్రోరైలు ప్రాజెక్టును తీర్చిదిద్దాలని సూచించడంతో పాటు హెచ్‌ఎండీఏ కమిషనర్‌తో సమన్వయం చేసుకుంటూ కొత్త ప్రతిపాదనలు తయారు చేయాలని మెట్రోరైలు ఎండీని సీఎం ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం బేగంపేట్‌లోని మెట్రో రైల్ భవన్‌లో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 సవరణ రూట్ ప్రతిపాదనలపై మెట్రో ఎండీ ఇంజనీరింగ్ నిపుణులు, మెట్రో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగోల్-ఎల్‌బీనగర్-మైలార్‌దేవ్‌పల్లి-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఏ భాగం అనే అంశంపై ప్రధానంగా చర్చించారు. నాగోల్-ఎల్‌బీనగర్-మైలార్‌దేవ్‌పల్లి-ఎయిర్‌పోర్ట్ లైన్‌లో ఉన్న చాంద్రాయణగుట్ట వరకు ఎంజీబీఎస్-ఫలక్‌నుమాను మరో ఒకటిన్నర కి.మీ పొడిగించడం, ఓల్డ్ సిటీ టూ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ కోసం ఇంటర్‌ఛేంజ్ స్టేషన్‌గా చాంద్రాయణగుట్టను అభివృద్ధి చేయడంపై చర్చించారు. అయితే చాంద్రాయణగుట్టలో ఇరుకైన రహదారి వెడల్పు, అక్కడ ఫ్లైఓవర్ ఉనికిని దృష్టిలో పెట్టుకొని రైలు రివర్సల్, స్టేబ్లింగ్ లైన్ల ఏర్పాటులో ఉన్న సంక్లిష్టతలు, సాధ్యమయ్యే సాంకేతిక పరిష్కారాలపై కూడా అధికారులు ఆలోచనలు చేశారు.

దేశంలో అందుబాటులో ఉన్న ఇతర సిగ్నలింగ్ టెక్నాలజీలు, కోచ్‌ల స్వీకరణకు వ్యతిరేకంగా ఒకే విధమైన సిగ్నలింగ్, రైలు నియంత్రణ వ్యవస్థ, కోచ్‌లను అనుసరించడం వల్ల కలిగే లాభాల నష్టాలపై సుదీర్ఘంగా చర్చించారు. అదే విధంగా, కొత్త డిపోల స్థానం, కొత్త ఆపరేషనల్ కంట్రోల్ సెంటర్లు(ఓసీసీ), మైలార్‌దేవ్‌పల్లి-ఎయిర్‌పోర్ట్ రోడ్‌లో కొంత విస్తీర్ణంలో "ఎట్ గ్రేడ్" మెట్రోను ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలు, పరిష్కారాలతో పాటు ముఖ్యంగా ఫేజ్-2లో ఖర్చు తగ్గింపును సాధించడానికి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు తక్కువ ఖర్చుతో మెట్రో నిర్మాణానికి చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

కొత్త రూట్లలో మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలు, రైడర్‌షిప్‌ను పెంచడం కోసం వివిధ మెట్రోల ఉత్తమ పద్ధతులు, ఫేజ్-1 అభ్యాసాలను అధ్యయనం చేయాలని ఎన్వీఎస్ రెడ్డి సీనియర్ ఇంజనీర్లు, కన్సల్టెంట్‌లను ఆదేశించారు. కొత్త మెట్రో స్టేషన్లలో తగిన పార్కింగ్ సౌకర్యాలు, చివరి మైలు కనెక్టివిటీ, పాదచారుల సౌకర్యాలు, లగేజీ కోసం స్థలం మొదలైన వాటికి డీపీఆర్‌లను సిద్ధం చేసేటప్పుడు ప్రాధాన్యత ఇవ్వాలని మెట్రో ఎండీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ డీవీఎస్ రాజు, చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజినీర్ ఎస్.కె. దాస్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద్ మోహన్, జనరల్ మేనేజర్లు ఎం.విష్ణువర్ధన్ రెడ్డి, బీఎస్ రాజేశ్వర్, కన్సల్టెన్సీ సంస్థకు చెందిన మెట్రో రైలు నిపుణులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం పట్టని బీజేపీ సర్కార్

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాలు కొంత మేర అదనపు వ్యాక్సిన్లను అందిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో న్యూమకోకల్ వ్యాక్సిన్‌ను అందిస్తున్నాయి. గవద బిళ్లల (మమ్స్)కు వ్యాక్సిన్ ఇవ్వాలనే డిమాండ్ చాలా కాలం నుంచి ఉన్నప్పటికీ కేంద్రం ఆమోదించకపోవడంతో పేద పిల్లలు దానికీ నోచుకోలేదు. క్యాన్సర్‌తో మరణిస్తున్న వారిలో గర్భాశయ క్యాన్సర్‌తో మరణిస్తున్న వారు రెండో స్థానంలో ఉన్నారు. ఇది రాకుండా తొమ్మిదేండ్ల నుంచి 14 ఏండ్లలోపు బాలికలకు రెండు డోసులు హెచ్‌పీవీ టీకా ఇవ్వాలని క్యాన్సర్ నిపుణులు, పీడియాట్రిషియన్లు కోరుతున్నా పట్టించుకోవడం లేదు. దీంతో దేశంలో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒకరు గర్భాశయ క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. మెనింగోకోకల్ వ్యాక్సిన్ వేసుకోకుంటే తీవ్రమైన జ్వరం, ఫిట్స్ వచ్చి కోమాలోకి వెళ్లి ప్రాణాంతక స్థితి ఏర్పడుతుంది. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధిని కూడా వ్యాక్సిన్ తో నివారించే అవకాశముంది.

వీటికి తోడు తరచూ సీజనల్ వ్యాధులుగా చెప్పే టైఫాయిడ్, ఫ్లూ, చికెన్ ఫాక్స్ (ఆటలమ్మ), హెపటైటీస్ ఏ (కామెర్లు) తదితర వ్యాధులను కూడా వ్యాక్సిన్‌తో నివారించే అవకాశముంది. అవగాహన కలిగిన ధనవంతుల పిల్లలు ప్రయివేటులో అన్ని వ్యాక్సిన్లను వేసుకుంటున్నా.... దేశంలో మెజార్టీగా ఉన్న పేదలకు మాత్రం అవి అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. ఇప్పటికే ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిషియన్ (ఐఏపీ)తో పాటు ఆంకాలజిస్టులు కేంద్రానికి పలుమార్లు వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతను చెప్పినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. వ్యాధుల తీవ్రత, మరణాలకు సంబంధించిన పూర్తి స్థాయి డేటా కూడా లేకపోవడం కేంద్రం నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నది. బడ్జెట్ లేదంటూ సాకులు చెపుతూ పేదల ఆరోగ్యంతో కేంద్రం చెలగాటమాడుతున్నది. అమెరికా, ఆస్ట్రేలియా, వియత్నాం లాంటి దేశాల్లో నేషనల్ ఇమ్యూనైజేషన్‌లో ఎక్కువ వ్యాక్సిన్లను వేయడం ద్వారా ఆయా రోగాలు, మరణాలు తగ్గినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం దేశాలు జాతీయ ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని విస్తతం చేయాలని సూచిస్తున్నది. ఇప్పటికైనా పేదలకు అన్ని రకాల వ్యాక్సిన్లను ఇమ్యూనైజేషన్‌లో భాగంగా వేయాలని ఐఏపీ నాయకులు కోరుతున్నారు.

పేదలే ఎక్కువ :డాక్టర్ కె.పవన్ కుమార్

గవద బిళ్లలు తదితర వ్యాధులతో వచ్చే వారిలో పేద పిల్లలే ఎక్కువగా ఉంటున్నారని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిషిన్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె.పవన్ కుమార్ తెలిపారు. జాతీయ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో ఇలాంటి వాటికి వ్యాక్సిన్ లేకపోవడం దీనికి కారణమన్నారు. ఇప్పటికే తమ జాతీయ నాయకత్వం కేంద్రానికి విన్నవించిందని తెలిపారు. రాష్ట్రంలో పరిస్థితిపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్టు తెలిపారు.

ప్రధాని పీఠం మళ్లీ షేక్ హసీనాకే

(మొదటిపేజీ తరువాయి)

మద్దతుదారుల మధ్య ఘర్షణలు, కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ ప్రారంభం కావటానికి ముందు కొందరు 14 పోలింగ్ స్టేషన్లు, రెండు స్కూళ్లకు నిప్పంటించారు. పోలింగ్ ప్రారంభమైన తర్వాత ఢాకాలోని ఒక పోలింగ్ కేంద్రంలో ప్రధాని షేక్ హసీనా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడు కేంద్రాల్లో పోలింగ్‌ను మొత్తానికే రద్దు చేయటం గమనార్హం. ఛత్తోగ్రామ్, జమాల్‌పూర్, ఢాకాతో పాటు పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారు. ఢాకాలోని హజారీబాగ్‌లో ఒక పోలింగ్ స్టేషన్ సమీపంలో రెండు పెట్రోల్ బాంబులు పేలాయి. ఈ ఘటనలో ఒక చిన్నారి సహా నలుగురు గాయపడ్డారు.అధికార అవామీ లీగ్ పార్టీ ఉద్దేశపూర్వకంగా డమ్మీ క్యాండిడేట్లను నిలిపిందనీ, షేక్ హసీనా ఉండగా ఎన్నికలు సాఫీగా జరగబోవని బిఎన్‌పి చీఫ్, మాజీ ప్రధాని ఖలేదా జియా ఆరోపించారు. అవామీ లీగ్ బంగ్లాదేశ్‌లో ఇప్పటి వరకు ఐదు సార్లు అధికారాన్ని దక్కించుకున్న పార్టీగా నిలిచింది.

జ్ఞానవాపి మసీదు నివేదిక వెల్లడిపై 24న నిర్ణయం

వారణాసి : జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో భారత పురావస్తు శాఖ (ఎఎస్‌ఐ) నిర్వహించిన సర్వే నివేదికను బహిర్గతం చేయాలా? వద్దా? అన్న విషయాన్ని ఈ నెల 24న వారణాసి జిల్లా కోర్టు నిర్ణయించనుందని హిందువుల తరపు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ తెలిపారు. శనివారం జరిగిన విచారణలో న్యాయమూర్తి ఎ.కె.విశ్వేష్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు గతేడాది జులై 21న మసీదు ప్రాంగణంలో ఎఎస్‌ఐ శాస్త్రీయ సర్వే నిర్వహించి సీల్డు కవర్‌లో నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ నివేదికను కనీసం నాలుగు వారాలపాటు బహిర్గతం చేయొద్దని బుధవారం ఎఎస్‌ఐ జిల్లా న్యాయస్థానాన్ని కోరింది. అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు మరోసారి సర్వేకు ఆదేశించవచ్చంటూ అలహాబాద్ హైకోర్టు డిసెంబరు 19న ఉత్తర్వులు ఇచ్చినందున ఈ నివేదిక బహిర్గతం చేయరాదని ఎఎస్‌ఐ తన వాదనల్లో పేర్కొంది. ఈ కేసు ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఈ నెల 19న విచారణకు రానున్న నేపథ్యంలో ఆ తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా న్యాయమూర్తి పేర్కొన్నారు.

ప్రజలకు దగ్గరయ్యాం

- నెలరోజుల పాలనపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజాపాలన ద్వారా నెలరోజుల్లో ప్రజలకు మరింత దగ్గరయ్యామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారంనాడొక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. గత పదేండ్ల పాలనకు భిన్నంగా తన శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచామని చెప్పారు. ప్రజాపాలన ఎలా ఉండాలో ఈ నెల రోజుల్లో చేసి చూపించామనీ, తెలంగాణలో నియంత పాలన అంతమై, కొత్తగా స్వాతంత్ర్యం వచ్చినట్టు ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ప్రజలకు పాలకులు, అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటున్నారన్నారు. నెలరోజుల్లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్, మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడం వంటి అంశాలపై సమీక్షలు చేసి, న్యాయవిచారణకు సిట్టింగ్ జడ్జిని నియమించాలని కోరామని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి వెళ్లి కేంద్ర జలశక్తి మంత్రికి విజ్ఞప్తి చేసామన్నారు. పౌరసరఫరాల శాఖలో రూ.58 వేల కోట్ల అప్పులు పేరుకు పోయాయనీ, రేషన్ షాపుల ద్వారా కిలో బియ్యంపై రూ.38 ఖర్చు చేస్తూ పేదలకు ఇస్తున్నా, ఉపయోగం లేకుండా పోతున్నదనీ, దీన్ని సరిచేసే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

హుజూర్‌నగర్‌పై...

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించారు. ఐడీసీ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిర్ణీత గడువులోపు అన్ని పనులు పూర్తి చేయాలనీ, ఈ సందర్భంగా ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

జమిలి ఎన్నికలు అప్రజాస్వామికం

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకుంటారు. ఆ ప్రతినిధులు ప్రజలకు, కార్యనిర్వాహక వ్యవస్థ లేదా ప్రభుత్వానికి జవాబుదారీగా ఉంటారు. ఆ ప్రభుత్వం చట్టసభకు జవాబుదారీగా ఉంటుంది. రాజ్యాంగంలోని ఈ కోణాలన్నింటినీ సర్దుబాటు చేయలేము. వాటిని నీరుకార్చలేము' అని సీపీఐ(ఎం) ఆ లేఖలో వివరించింది. జమిలి ఎన్నికల ప్రతిపాదన అప్రజాస్వామికమైనదని, ఫెడరలిజం సూత్రాలను ఉల్లంఘిస్తోందని ఉన్నత స్థాయి కమిటీకి రాసిన లేఖలో సీపీఐ(ఎం) తెలియజేసింది.

'సీతారామ' కాల్వలు పూర్తిచేయండి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ కాల్వల పనుల్ని మే నెలాఖరు నాటికి పూర్తిచేయాలని మంత్రులు అధికారుల్ని ఆదేశించారు. దానితోపాటే సత్తుపల్లి, పాలేరు టన్నెల్ పనులు కూడా పూర్తయితే ఈ ఏడాదిలోనే లక్షన్నర ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చని చెప్పారు. ఆదివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌పై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తయితే ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకా సాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షన్నర ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ.7,500 కోట్లు ఖర్చు చేశారనీ, మూడు పంప్‌హౌజ్‌లు పూర్తయ్యాయనీ, ఏన్కూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. దీనికి కేవలం రూ.70 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసి చెప్పారు. రూ.12 కోట్ల వ్యయంతో యాతాలకుంట భూసేకరణ పూర్తిచేస్తే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్‌కు ఈ సీజన్‌లోనే సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. సమావేశంలో ఈఎన్సీ మురళీధర్‌తో పాటు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మతతత్వ బీజేపీ, అవినీతి టీఎంసీలను ఓడించాలి

బీజేపీ హటావో దేశ్ బచావో

- టీఎంసీ హటావో బెంగాల్ బచావో
- అసలు ఆట ఇప్పుడు మొదలైంది
- పోరాటం ఆగదు...వెనక్కి తగ్గేదిలేదు
- దేశంలో నిరుద్యోగం, అవినీతి తీవ్రమైనవి
- కోల్‌కతాలో డీవైఎఫ్‌ఐ చారిత్రాత్మక ప్రజా బ్రిగేడ్ ర్యాలీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జీవనోపాధి సమస్యలను కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, టీఎంసీలు విస్మరించాయని డీవైఎఫ్‌ఐ అఖిల భారత మాజీ అధ్యక్షుడు మహమ్మద్ సలీం విమర్శించారు. మత రాజకీయాలు, అవినీతి పద్ధతులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రంలో మతపరమైన సెంటిమెంట్లను రెచ్చగొట్టేందుకు కాషాయ క్యాంపుతో టీఎంసీ జతకట్టిందన్నారు. మతతత్వ బీజేపీ, అవినీతి టీఎంసీకి వ్యతిరేకంగా డీవైఎఫ్‌ఐ 50 రోజుల ఇన్సాఫ్ యాత్ర (న్యాయం కోసం మార్చ్) ముగింపు సభ (పీపుల్స్ బ్రిగేడ్) కలకత్తాలోని చారిత్రాత్మకంగా బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగింది. వేలాది మంది యువత, ప్రజలతో నగరంలోని ఏడు ప్రాంతాల నుంచి ప్రదర్శనలు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్నాయి. బ్రిగ్ వద్ద 'ఇన్సాఫ్' ర్యాలీ భారీ జనసంద్రంతో కలకత్తా పుర వీధుల్లో యువత కదం తొక్కారు. 'బీజేపీ హటావో.. దేశ్ బచావో, టీఎంసీ హటావో బెంగాల్ బచావో' అంటూ నినాదాలు చేశారు. 'పని హక్కు, విద్య హక్కు అమలు కావాలి, అవినీతి, అల్లర్లను తరిమికొట్టాలి, దేశాన్ని, బెంగాల్‌ను కాపాడాలి' అని నినదించారు. అంతకుముందు కళాకారులు గీతాలు, సంగీత నృత్యాలతో ప్రజలను ఆలోచింపచేశారు.

ఈ సందర్భంగా మహ్మద్ సలీం మాట్లాడుతూ రాష్ట్రంలోని టీఎంసీకి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టంచేశారు. 'ఒకప్పుడు పాకిస్తాన్, పుల్వామా దాడుల పేరుతో జాతీయవాద భావాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నించిన వారు (2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు) ఇప్పుడు కులం, మతాల ఆధారంగా ప్రజల మధ్య విభేదాలను సృష్టిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల జీవనోపాధిని పణంగా పెట్టి కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే ప్రాధాన్యత ఇస్తుంది' అని ఆయన విమర్శించారు. కేంద్ర దర్యాప్తు సంస్థల నుండి తమ నాయకులను రక్షించడానికి 'బీజేపీతో టీఎంసీ అంతర్గత అవగాహన' కలిగి ఉందని విమర్శించారు.





'బీజేపీని అవినీతిలో ఉన్న టీఎంసీ ఎన్నటికీ ఎదుర్కోలేదు. సీబీఐ, ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు నుంచి తమ నాయకులను రక్షించడానికి బీజేపీతో రహస్య అవగాహన కలిగి ఉంది. బీజేపీతో టీఎంసీ దానితో పొత్తు పెట్టుకుంది. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రంలో మతపరమైన భావాలను రెచ్చగొట్టేందుకే కాషాయ శిబిరం ఏర్పాటు చేశారు" అని ధ్వజమెత్తారు.

బీజేపీ, టీఎంసీ రెండింటినీ వ్యతిరేకించడానికి పార్టీ నిబద్ధతను పునరుద్ఘాటించిన సలీం, వామపక్షాలు మాత్రమే ప్రజల హక్కులను సమర్థవంతంగా సమర్థించగలవని ఉద్ఘాటించారు. 'ఉపాధి హామీ బకాయిలను నిలిపివేయడంపై బీజేపీ, టీఎంసీ మధ్య ఒక నకిలీ సంఘర్షణ ముగుస్తుంది. అయితే, వామపక్షాల ఆలోచనతో ఉపాధి హామీ వచ్చిందన్నారు.

అసలు ఆట ఇప్పుడు మొదలైంది : మీనాక్షి ముఖర్జీ



డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి మీనాక్షి ముఖర్జీ మాట్లాడుతూ బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లోని ఈ మైదానంలో డీవైఎఫ్‌ఐ యాత్ర ముగిసిందని, అయితే తమ అసలు పోరాటం ఇక్కడి నుంచే ప్రారంభమైందని అన్నారు. 'ఇప్పుడు బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్ నుండే అసలు ఆట మొదలైంది. ఇప్పుడు మనం ఆడాల్సింది 'టెస్టు మ్యాచ్‌లు' తప్ప 'టి-20లు' కాదు. మొత్తం వ్యవస్థను మార్చేందుకు పోరాడాలి. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి చెందిన ప్రజలు, యువత కోసం పోరాడాల్సిన అవసరం ఉంది' అని అన్నారు. బీజేపీ, టీఎంసీ విధానాలకు తేడా లేదని విమర్శించారు.

దేశంలో నిరుద్యోగం, అవినీతి తీవ్రమైన సమస్యలు: రహీం, హిమఘ్నరాజ్ భట్టాచార్య



డీవైఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎఎ రహీం, హిమఘ్నరాజ్ భట్టాచార్య మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం, అవినీతి, యవతకు ద్రోహం వంటి వాటి వల్ల యువత కలలు పూర్తి కాలేదని అన్నారు. దేశంలో 23.5 శాతం మంది యువత ఉద్యోగం లేక నిరుద్యోగులుగా ఉన్నారని, అందులో మీ కుటుంబ సభ్యులు, మీ స్నేహితులు, మీ పక్కింటి వారు ఉన్నారని గుర్తు చేశారు. దేశంలో నిరుద్యోగం, అవినీతి తీవ్రమైన సమస్యలని అన్నారు. 'మోడీ పకోడీలు వేసుకోమంటున్నారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దిండ్లు చేసుకోమంటున్నారు' అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి అవాస్ రాయ్ చౌదరి, డీవైఎఫ్‌ఐ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అధ్యక్షుడు ధవజ్యోతి సాహా, ఎస్ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి సృజన్ భట్టాచార్య తదితరులు ప్రసంగించారు.

నవచిత్రం


మత్స్యకారుడి ప్రేమకథతో తండేల్



నాగ చైతన్య

అక్కినేని నాగచైతన్య నటిస్తున్న 'తండేల్' చిత్రానికి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. తాజాగా ఈ చిత్ర సారాంశాన్ని ఆవిష్కరించేలా వీడియో రూపంలో విజువల్ ట్రీట్‌ను అందించారు మేకర్స్.
జాలరిగా నాగ చైతన్య పాత్రను పరిచయం చేయడంతో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. చైతూతోపాటు కొంతమంది జాలర్లను పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించినప్పుడు, పోలీసులు బంధించి హింసించడం, జైలర్ జాతీయవాదాన్ని ప్రశ్నించినప్పుడు, హీరో ఇచ్చిన తగిన సమాధానం, రాజు ప్రేమికురాలిగా సాయి పల్లవి పోషించిన బుజ్జి తల్లి పాత్రని పరిచయం చేయడంతో గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. ఇది పాకిస్తాన్ తీర రక్షక దళానికి అనుకోకుండా పట్టుబడిన ఓ మత్స్యకారుని గురించి, అతని ప్రేమకథ గురించి సినిమా అని గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది.
గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం కర్ణాటకలో శరవేగంగా జరుగుతోంది.

వేటాడే బ్రహ్మ రాక్షసుడు వచ్చాడ్రా..



గోపీచంద్

గోపీచంద్ నటిస్తున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా'. లేటెస్ట్‌గా మేకర్స్ టీజర్‌ని విడుదల చేసి ప్రమోషన్స్‌ని స్టార్ట్ చేశారు. కన్నడ దర్శకుడు ఎ.హర్ష తెలుగులో డెబ్యూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కెకె రాధామోహన్ నిర్మిస్తునారు.
'యదా యదా హి ధర్మస్య..' అంటూ భగవద్గీత శ్లోకాల పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. 'ఈ రాక్షసుల్ని వేటాడే బ్రహ్మ రాక్షసుడు వచ్చాడ్రా' అని బ్యాక్‌గ్రౌండ్‌లో వాయిస్ వినిపిస్తుంది. ఆ తర్వాత ఎద్దుపై కూర్చొని మ్యాసివ్, వైల్డ్ అవతారంలో పరిచయమయ్యారు గోపీచంద్. టీజర్ ఓపెనింగ్ ఆధ్యాత్మిక కంటెంట్‌తో మునులు, దుష్ట శక్తులు కనిపిస్తాయి. తర్వాత గోపీచంద్ పవర్ ఫుల్ ఎంట్రీ అద్భుతంగా ఆకట్టుకుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆధ్యాత్మిక అంశాలతో కూడిన లార్జర్ దెన్ లైఫ్ కథగా ఉంటుందని ఈ గ్లింప్స్ చెప్పకనే చెప్పింది.
గోపీచంద్ పోలీసు అవతార్‌లో మాచోగా కనిపించారు. ఖాకీలో పవర్-ప్యాక్డ్ లుక్‌లో గోపీచంద్‌ని చూడటం ఆయన అభిమానులకు, మాస్‌కి పండుగ. టీజర్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. హర్ష తన అద్భుతమైన టేకింగ్‌తో ఆకట్టుకున్నారు. స్వామి జె గౌడ కెమెరా పనితనం అత్యద్భుతంగా ఉంది. 'సలార్' ఫేమ్ సంగీత దర్శకుడు రవి బస్రూర్ తన సెన్సేషనల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో అదనపు ఎనర్జీని జోడించారు. ప్రొడక్షన్ డిజైన్ టాప్ క్లాస్‌లో ఉంది. టీజర్ సినిమాకి హైప్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 16నని సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని టీజర్ వీడియో ద్వారా అనౌన్స్ చేశారు మేకర్స్. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ ఈ సినిమాలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.

ఈ తరం శ్రీరంగనీతులు



సుహాస్, కార్తీక్‌రత్నం, రుహానిశర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం 'శ్రీరంగనీతులు'. ప్రవీణ్ కుమార్ వీఎస్ఎస్ దర్శకుడు. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి. సరిగ్గా అలాంటి సినిమానే ఇది అని టీజర్ చూసిన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఫీల్ కలుగుతుంది.
టీజర్ విడుదల నేపథ్యంలో దర్శకుడు మాట్లాడుతూ, 'ఈతరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్‌ను ఏ విధంగా ఉంటున్నాయి అనేది ఈ చిత్రంలో ఉండే పాత్రల ద్వారా చూపిస్తున్నాం. సినిమాలో ఉండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తూనే మనసుకు హత్తుకుంటాయి. కొత్త దనంతో పాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందించిన చిత్రమిది అన్నారు. నేటి యువత ఆలోచనలు, కుటుంబ బంధాలు.. ఎంటర్‌టైన్ మెంట్‌తో దర్శకుడు ఈ చిత్రాన్ని అందర్ని అలరించే విధంగా తెరకెక్కించాడు. తప్పకుండా ఈ చిత్రం అందరి ఆదరణ పొందు తుందనే నమ్మకం ఉంది' అని నిర్మాత అన్నారు. దీనికి డీఓపీ: టీజో టామీ, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అరసాడ, ఎడిటింగ్: శశాంక్ ఉప్పటూరి.

ఊహించని విజయమిది



చంద్రశేఖర్, సోనాలి

'కాలింగ్ బెల్, రాక్షసి' వంటి హర్రర్ మూవీస్‌ని డైరెక్ట్ చేసిన పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణలో డి.ఎం. యూనివర్సల్ స్టూడియోస్ పతాకంపై నిర్మించిన చిత్రం 'ప్లాంట్ మాన్'. చంద్రశేఖర్, సోనాలి జంటగా కె.సంతోష్‌బాబు దర్శకత్వంలో రూపొందిన సైంటిఫిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విశేష ప్రేక్షకాదరణ పొందుతూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది.
ఈ నేపథ్యంలో తమ చిత్రానికి మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకు చిత్ర యూనిట్ సక్సెస్‌మీట్‌ని నిర్వహించింది.
ఈ మీట్‌లో చంద్రశేఖర్, సోనాలి, నిర్మాత పన్నా రాయల్, దర్శకుడు కె.సంతోష్‌బాబు, బేబి ప్రేక్షిత, అక్కం బాలరాజు, అశోక్‌వర్ధన్, రచయిత సాయికృష్ణ, తడివేలు, బాలరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.
నిర్మాత పన్నా రాయల్ మాట్లాడుతూ, 'ఈరోజు మా గురువు బి.ఎ.రాజు జయంతి. ఆయన ఎక్కడ ఉన్నా ఆయన ఆశీస్సులు ఉంటాయి. డైరెక్టర్‌గా నేను అందరికీ పరిచయమే. నిర్మాతగా నేను చేసిన మొదటి సినిమా ఇది. ఒక చిన్న సినిమాగా స్టార్ట్ చేశాం. కానీ, రిజల్ట్ మాత్రం అల్టిమేట్‌గా ఉంది. ఇంత పెద్ద సక్సెస్ నేను ఊహించలేదు. ఇలాంటి రెస్పాన్స్ వస్తే సంవత్సరానికి రెండు చిన్న సినిమాలు చేసి కొత్త వారిని ఇంట్రడ్యూస్ చేయాలని ఉంది' అని అన్నారు. 'మా ఈ చిన్న సినిమాకి ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు థ్యాంక్స్. ఈ సినిమా చేయడానికి నిర్మాత పన్నా రాయలే కారణం' అని దర్శకుడు కె.సంతోష్‌బాబు చెప్పారు. హీరో చంద్రశేఖర్ మాట్లాడుతూ, 'పన్నా కొత్తవారిని ఎంకరేజ్ చేయడంలో ఎప్పుడూ ముందుంటారు. ఈ సంక్రాంతికి కుటుంబ సమేతంగా చూసి చూడదగ్గ సినిమా ఇది' అని చెప్పారు. మంచి సినిమాలో నేను కూడా భాగమైనందుకు సంతోషంగా ఉంది. సినిమా థియేటర్లలో రన్ అవుతోంది. తప్పకుండా చూడండి' అని సోనాలి అన్నారు.

ఐ హేట్ యు రిలీజ్‌కి రెడీ



కార్తీక్ రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ హీరో, హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'ఐ హేట్ యు'. బి.లోకనాథం సమర్పణలో శ్రీ గాయత్రి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగరాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజి రామ్ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ చిత్రం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది.
ఈ సందర్భంగా నిర్మాత నాగరాజ్ మాట్లాడుతూ, "మా చిత్రం సైకలాజికల్ చిత్రంగా ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది. డిఫరెంట్ సబ్జెక్ట్‌తో డైరెక్టర్ అంజిరామ్ సినిమాను చక్కగా తెరకెక్కించారు. కార్తీక్ రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ సహా అందరూ నటీనటులు, టెక్నీషియన్లు చక్కటి సహకారాన్ని అందించటంతో అనుకున్న ప్లానింగ్ ప్రకారం మూవీని పూర్తి చేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేమలో కొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తాం' అని అన్నారు.
ఈ చిత్రానికి అసోసియేట్ ప్రొడ్యూసర్ - అనూష, కో ప్రొడ్యూసర్ - విష్ణు తేజ సర్విశెట్టి, నిర్మల్ కుమార్ రాజు, సినిమాటోగ్రఫీ - ఎస్.మురళీ మోహన్ రెడ్డి, మ్యూజిక్ - సాకార్, ఒరిజినల్ స్టోరి, డైలాగ్స్ - ప్రభోద్, ఎడిటర్ - జె.ప్రతాప్ కుమార్, స్టంట్స్ - రామకృష్ణ, కొరియోగ్రాఫర్ - అనీష్.



మాల్వి మల్హోత్రా, రాజ్ తరుణ్

తిరగబడర సామీ.. షూటింగ్ పూర్తి

రాజ్ తరుణ్ హీరోగా, ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సింహభాగం తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్‌లోని సరికొత్త లోకేషన్స్‌లో చిత్రీకరణ జరుపుకుని, షూటింగ్ పూర్తి చేసుకుంది. యువతని ఆకట్టుకునే రొమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఫిబ్రవరి మొదటి వారంలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.
హిందీ బిగ్ బాస్‌తో అలరిస్తున్న మన్నరా చోప్రా ఈ చిత్రంలో ఓ విభిన్న పాత్రతో పాటు ప్రత్యేక గీతంతో అలరించనుంది. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘు బాబు, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సంగీతం: జెబి, డీవోపీ: జవహర్ రెడ్డి యం. ఎన్, ఎడిటర్: బస్వా పైడిరెడ్డి, ఆర్ట్: రవికుమార్ గుర్రం, ఫైట్స్ - పృధ్వీ, కార్తీక్, లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ, శ్రీమణి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

ప్రజా ప్రభుత్వంలోనైనా

పాఠశాల విద్య బాగుపడుతుందా?

- డా. ఏరుకొండ నరసింహుడు,
9701007666

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. పాత ప్రభుత్వం పనితీరును సమీక్షించడం శుభపరిమాణం. సమీక్షించాల్సిన అతి ముఖ్యమైన అంశాల్లో పాఠశాల విద్యాశాఖ ఒకటి. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం అత్యంత నిర్లక్ష్యానికి గురై 50శాతం పాఠశాలలు మూసివేత అంచున నిలబడి ఉన్నాయి. బడిబాట, బడి పిలుస్తోంది రా, జయశంకర్ బడిబాట వంటి వాటి ద్వారా పిల్లలను బడులలో చేర్పించే కార్యక్రమాలు అదేం విచిత్రమోగాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కావచ్చు లేదా నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కావచ్చు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పడిపోవడం ప్రారంభమైంది. పైకి చూడడానికి గత ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్యను భారీగా పెంచినట్టు కనబడడం మంచిదే అయినా వాటిలో చేరిన విద్యార్థులలో 90శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నవారే కావడం గమనర్హం. ఒక ప్రభుత్వ వ్యవస్థను కుప్పకూల్చి మరొక ప్రభుత్వ వ్యవస్థను నిర్మించడం నిర్మాణాత్మక అభివృద్ధి ఎలా అవుతుంది? ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యారంగంలో పనిచేస్తున్న మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి రెసిడెన్షియల్స్‌గా మార్చాలని డిమాండ్ చేస్తే దానికి బదులుగా కొత్త వ్యవస్థను తీసుకొచ్చి ఉన్న వ్యవస్థను నాశనం చేసారు. అలా కాకుండా ప్రభుత్వ పాఠశాలలనే రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి ఆ ఖర్చుంతా వీటి వసతుల కల్పనకు పెట్టిఉంటే ప్రతి మండలంలోని బడులన్ని బాగుపడేవి, భూమితో పాటు, బోలెడంత డబ్బు ఆదా అయ్యేది. ముప్పై ఏళ్ళ క్రితమే ప్రయివేటులో నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జి లాంటి ప్రీ ప్రైమరీ విద్యకు అనుమతిని ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీని ప్రారంభించకుండా గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తప్పుచేస్తే, కె.జి టు పి.జి అనే అందమైన అబద్ధపు నినాదాన్ని ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం కె.జిని ప్రారంభించలేదు సరికదా పి.జిని సంస్కరించకుండానే ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతిని ఇచ్చి అదే తప్పుచేసారు. ముప్పై ఏళ్ళ క్రితమే అడ్మిషన్ వయస్సును ప్రయివేటులో మూడేండ్లకు తగ్గించిన విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో నేటికి ఐదేండ్లకు పైగా కొనసాగిస్తున్నది. నర్సరీలో ప్రయివేటుకు వెళ్లినవాడు ఒకటో తరగతికి ప్రభుత్వ పాఠశాలకు ఎలా వస్తాడు? ఐ.ఐ.టి, మెడికల్ లాంటి ఎంట్రెన్స్ పరీక్షలను ఎదుర్కొనే విధంగా ఇ-టెక్నో, కాన్సెప్ట్, ఒలంపియాడ్ స్కూల్స్, కళాశాలలు ప్రభుత్వ రంగంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నా నేటికి ఎందుకు ప్రారంభం కాలేదు? ఒకవేళ ఇవన్ని జరిగి ఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఈ దుర్భర స్థితికి వచ్చి ఉండేవి కావు. కొత్త ఉద్యోగాలు సృష్టించబడి చాలామంది నిరుద్యోగులకు అతిపెద్ద ఉపాధి కేంద్రంగా విద్యా వ్యవస్థ ఉండేది.

పాఠ్యపుస్తకాలలో, బోధనలో ఎటువంటి ప్రయోగాలు లేకుండా ప్రయివేటు పాఠశాలలు అద్భుతంగా పరిఢవిల్లుతుంటే, మెరుగైన ఫలితాలు సాధిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాల పాడు కాలం ఎందుకు నడుస్తున్నది? ఎపెప్, డిపెప్, క్యూబిపి, ఎల్.ఇ.పి, నిరంతర సమగ్ర మూల్యాంకనం (సి.సి.ఇ), నిష్ఠ లాంటి ప్రయోగాలన్ని కూడా ప్రపంచ బ్యాంక్ కుట్రలో పావులుగా మారిన కొంత మంది వాళ్ళ పదవులు, డిప్యూటేషన్లు పదికాలాలపాటు కాపాడుకునే సూడో మేధావుల సృష్టి. సంవత్సరానికో ప్రయోగం. ఏ ప్రయోగం ఏం ఫలితం సాధించిందో ఇప్పటికి బహిరంగపరచలేదు! వీటి వల్ల ప్రజల్లో పాఠశాల విద్యావ్యవస్థ పట్ల ఉండే విశ్వాసం దెబ్బతినడమే కాదు విద్యార్థుల సంఖ్య దారుణంగా పడిపోయింది. ఈ మధ్య కాలంలో జరిగిన సర్వేలన్ని పిల్లలకు చదవడం, రాయడం రావడం లేదని చెబుతుంటే ఎ.సి గదుల్లో కూర్చొన్న మేధావులు మాత్రం ఉపాధ్యాయుడు పాఠాలు ఎలా బోధించాలో శిక్షణల పేరుతో శిక్ష విధిస్తూ ఎఫ్.ఎల్.ఎన్, ఉన్నతి లాంటి కొత్త ప్రయోగాలను వద్దో మొర్రో అని మొత్తుకున్న, మమ్మల్ని పాఠాలు చెప్పనివ్వండని అరిచి గీపెట్టిన బలవంతంగా రుద్దుతున్నారు. ఏకోపాధ్యాయుడు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు ఎఫ్.ఎల్.ఎన్‌ను ప్రాథమిక స్థాయిలో 5 తరగతులకు ఎలా అమలు చేయగలరు? ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధించాల్సిన సోపానాలను బట్టి పట్టాలి. వాటిని అడగటానికి, వాటి ప్రకారం బోధిస్తున్నారా లేదా పరిశీలించడానికి వందల మంది ఉపాధ్యాయులను వాళ్ళు పనిచేసే బడులను నాశనంచేసి డిప్యూటేషన్లు పెట్టి, తనిఖీ బృందాలను ఏర్పరిచి వారి సమాన క్యాడర్‌కు చెందిన సహచర ఉపాధ్యాయుల తరగతి గదుల్లో కూర్చొని పరిశీలించమనడం ఎంత సిగ్గుచేటు! ఎం.ఇ.ఓ, డిప్యూటీ ఇ.ఓ లాంటి పర్యవేక్షక పోస్టులు ఎందుకు నింపరు? విద్యార్థే అన్ని అర్థం చేసుకోవాలి, నేర్చుకోవాలి, ఉపాధ్యాయుడు ఏం



మన ఊరు, మన బడి మంచి పథకమే అయినా చెరువులో నీళ్ళు చెరువెనుకబడ్డ తర్వాత ప్రారంభించబడిందనే అపవాదుతో పాటు కొన్ని పాఠశాలల్లోనే అది ప్రారంభమైంది. వేల కోట్ల రూపాయలతో పాఠశాలల్లో కంప్యూటర్లతో గదులను నెలకొల్పి, ఉన్న బోధకున్ని తీసేసి వాటిని మూలకుబడేసి విద్యార్థులను గ్లోబల్‌సిటిజన్ తయారు చేయాలనే పీడకల కంటున్న అధికారులు, ప్రభుత్వం ఉన్నకాలం ఇది! ప్రయివేటులో కంప్యూటర్లపై పిల్లలు ఆటలాడుతుంటే మన ఘనత వహించిన విద్యాశాఖ పనికిమాలిన శిక్షణలు ఇస్తూ పరువు తీసుకుంటుంది. సమావేశాలపై సమావేశాలు, నివేదికలపై నివేదికలు, రిపోర్టులపై రిపోర్టులు కంప్యూటర్ యుగంలో కూడా అడిగిన వాటినే అడుగటం లాంటివన్ని కేవలం ఉపాధ్యాయున్ని తరగతి గదికి దూరంచేసే కుట్రలో భాగమే!

బోధించకూడదట! అక్షరాల నుండి పదాలు, వాక్యాలు నేర్చుకోవడానికి బదులుగా వాక్యాల నుండే అక్షరాలు నేర్చుకోవాలని పుస్తక రచయితలుగా అవతారమెత్తిన ఉపాధ్యాయులు సెలవిచ్చి ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలు రాయడం వల్ల ప్రభుత్వ విద్యార్థులు చదువు రాకుండా అయితే, అసర్‌తో అధ్యయనం చేయించి విద్యార్థికి చదువు రావడం లేదని ఉపాధ్యాయుడిని దోషిగా చూపి ప్రభుత్వ పాఠశాలలను బదనాం చేసి మూసివేత కుట్రకు తెరలేపి ప్రయివేటుకు దారులు వేయడం ఎంత పెద్దకళో కదా! మార్చిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థిని జూన్‌లో పైతరగతి ప్రమోట్ చేయడం ఏవిధంగా కరెక్ట్! కనీస స్థాయికి చేరుకోనివారిని డిటెన్షన్ ఎందుకు చేయరు? సి.సి.ఇని ప్రవేశపెట్టిన సి.బి.ఎస్.ఇ, 21 రాష్ట్రాలు దాని దుష్ఫలితాలను సమీక్షించుకొని, వెంటనే రద్దు చేసుకొని పాత పద్ధతిని ప్రవేశ పెట్టుకుంటే, మన రాష్ట్రంలో మాత్రం ఇది తప్పుడు విధానమని ఉపాధ్యాయులు, సంఘాలు, తల్లిదండ్రులు చెప్పి రద్దుచేయాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం పెడచెవినపెట్టింది. విద్యార్థికైతే రోజు పరీక్షలే! పరీక్షలేని రోజంటు ఉండదు. విద్యార్థులపై పెరిగిన పరీక్షల భారాన్ని తగ్గించి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి బోధనకు, చదవడానికి, రాయడానికి విద్యార్థికి అధిక సమయం కేటాయించడానికి చర్యలు తీసుకోవడానికి బదులుగా విద్యాశాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టిలో రిటైరైనా మేధావులు దానిని వదిలి పెట్టడకుండా కేవలం తమ పదవులను కాపాడుకోవడానికి తిష్టవేసుకొని గబ్బిలాల్ల వేలాడుతూ శిక్షణల మంత్రాగాన్ని నడుపుతూ విద్యావ్యవస్థను పగబట్టి సర్వనాశనం చేసి పతనం అంచుకు తీసుకువచ్చారు.

మన ఊరు, మన బడి మంచి పథకమే అయినా చెరువులో నీళ్ళు చెరువెనుకబడ్డ తర్వాత ప్రారంభించబడిందనే అపవాదుతో పాటు కొన్ని పాఠశాలల్లోనే అది ప్రారంభమైంది. వేల కోట్ల రూపాయలతో పాఠశాలల్లో కంప్యూటర్లతో గదులను నెలకొల్పి, ఉన్న బోధకున్ని తీసేసి వాటిని మూలకుబడేసి విద్యార్థులను గ్లోబల్‌సిటిజన్ తయారు చేయాలనే పీడకల కంటున్న అధికారులు, ప్రభుత్వం ఉన్నకాలం ఇది! ప్రయివేటులో కంప్యూటర్లపై పిల్లలు ఆటలాడుతుంటే మన ఘనత వహించిన విద్యాశాఖ పనికిమాలిన శిక్షణలు ఇస్తూ పరువు తీసుకుంటుంది. సమావేశాలపై సమావేశాలు, నివేదికలపై నివేదికలు, రిపోర్టులపై రిపోర్టులు కంప్యూటర్ యుగంలో కూడా అడిగిన వాటినే అడగటం లాంటివన్ని కేవలం ఉపాధ్యాయున్ని తరగతి గదికి దూరంచేసే కుట్రలో భాగమే! 98శాతం పాఠశాలలు అటెండర్, స్వీపర్, స్కావేంజర్, క్లర్క్ లేకుండా ఉపాధ్యాయులే ఆ విధులు నిర్వహిస్తూ కాలం వెళ్లదీస్తూంటే తనిఖీల పేరుతో అధికారులు, నాయకులు మరుగుదొడ్లు, మధ్యాహ్నభోజనం బాగాలేవని సస్పెండ్ చేయడం ఎంత దౌర్భాగ్యం! రైతులకు, పేదలకు ఉచిత కరెంట్ ఇచ్చే పాలకులకు బడులకు ఉచిత కరెంట్ ఇవ్వాలని ఎందుకు గుర్తుకురాదో అర్థంకాదు! పాఠశాలలకు ఇచ్చే నిధులు విద్యుత్ బిల్లుకే సరిపోవు. లైబ్రరీలు, ల్యాబ్‌లు అటుంచి 50 శాతం పాఠశాలల్లో నేటికీ టాయిలెట్ లాంటి కనీస మౌలిక వసతుల కల్పన కూడా జరుగపోవడం చాలా దురదృష్టకరం.

గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మిషన్ వయస్సు మూడేండ్లకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి, యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్స్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి, అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దు చేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒక యూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు నెలకొల్పాలి. తరగతి గదికో ఉపాధ్యాయున్ని నియమించాలి. మండల విద్యాధికారి కార్యాలయాలతో పాటు ప్రతి పాఠశాలకు స్కావెంజర్, అటెండర్, క్లర్క్‌ను నియమించాలి. ఇంచార్జ్‌ల వ్యవస్థను రద్దు చేసి అన్ని స్థాయిల్లో పర్యవేక్షక పోస్టులను నింపాలి. డిప్యూటేషన్లను రద్దు చేసి, విద్యా శాఖను భ్రష్టు పట్టిస్తున్న రిటైర్డ్ మేధావులను తొలగించాలి. ఇకనైన ఉపాధ్యాయులు, మేధావులు, ప్రజలు, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు కళ్ళు తెరిచి గ్లోబలైజేషన్ విసిరిన సవాల్‌కు తగ్గట్టుగా పాఠశా లలను సంస్కరించాలనే డిమాండ్‌ను ప్రభుత్వాల ముందు ఉంచాలి. అందుకు తగ్గట్టుగా పౌరులను తయారు చేస్తామని హామీ ఇస్తే తప్ప ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు విశ్వసించరు. గత ప్రభుత్వం విస్మరించినపై అంశాలన్నింటిపై సమీక్షించి పతనం అంచున నిలబడి ఉన్న ప్రభుత్వ పాఠశాలలన్నింటిని ప్రజా ప్రభుత్వం కాపాడుకోవడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉన్నది.

తెలంగాణ దశ మారేనా ?



వేముల క్రాంతికుమార్
9676717377

ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ఆర్థిక పురోగతిపై చర్చించి నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాల్సి ఉంది. ఇందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉంది. గతంలోనూ కేసీఆర్ ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీని కలిసి పునర్విభజన హామీలపై చర్చించి దాదాపు 16 అంశాలు ప్రస్తావించారని సమాచారం. ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాల కోసం, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనకు, ప్రతిపాదిత, పెడింగ్ రైల్వే ప్రాజెక్టు పనుల పూర్తికి నిధులు చెల్లించాలని నివేదించినట్టు సమాచారం. అయినా ఏ ఒక్కటీ సాధించిన పరిస్థితి లేదు. ఇప్పటికైనా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీని కలవడం శుభపరిణామమే. అయితే ఏ మేరకు పునర్విభజన హామీలు అమలయ్యేలా చూస్తారోననే ప్రశ్న తలెత్తుతోంది.

ఎంతోమంది తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం జూన్ 2-2014న ఆవిర్భవించిన విషయం అందరికి తెలిసిందే. ముఖ్యంగా నీళ్ల, నిధులు, నియామకాల నినాదంతో రాష్ట్ర ఏర్పాటు జరిగింది. అంతకుముందు 2004లో టీఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకోవడంతో తెలంగాణ అంశం జాతీయ ఎజెండాగా మారడం... 2009లో కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించడం.. యావత్ తెలంగాణ సమాజం మద్దతు తెలపడం... డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నామని కేంద్ర హోం మంత్రి చిదంబరం ప్రకటించడం.. కేసీఆర్ దీక్ష విరమించడం.. ఇలా అనేక ఒడిదుడుకుల అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైంది.అయితే ఉద్యమనేత కేసీఆర్ సీఎం అవ్వడంతో ఇక తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి తెలంగాణ దశ మారుతుందని ప్రజానీకం ఆశించింది. కాళేశ్వరం ప్రాజెక్టు తోపాటు మల్లన్నసాగర్, రంగనాయ కసగర్, గౌరవెల్లి, తపాస్‌పల్లి.. తది దర వాటితోపాటు ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజీల నిర్మాణాలతో తెలంగాణ పురోగతి సాధిస్తుందని సంబర పడ్డారు. ఈక్రమంలోనే రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు, కంటి వెలుగు, షాదీ ముబారక్ తదితర పథకాలు అమలు చేశారు. ఐటీ, పారిశ్రామిక అభివృద్ధి, పరిశ్రమలకు రాయితీలు.. సింగిల్‌విండో విధానం ద్వారా అనుమతులు, పరిశ్రమలకు రాయితీలతో పాటు సింగిల్‌విండో విధానం ద్వారా అనుమతుల కోసం టీఎస్‌ఐపాస్ విధానాలు, హైదరాబాద్‌లో అధిక పెట్టుబడులు తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పదేండ్ల పాటు బీఆర్‌ఎస్ నేత కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర పాలన సాగింది. కానీ, అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని ఉందన్న మాదిరిగా బీఆర్‌ఎస్ పాలన గాడి తప్పడం.. చాపకింద నీరులా ప్రజల్లో వ్యతిరేకత అధికంగా రావడం.. లాంటివి అన్నీ జరిగిపోయాయి.

గత పదేండ్లుగా బీఆర్‌ఎస్ పాలనలో పునర్విభజన హామీలు అమలుపై కేంద్ర ప్రభుత్వంపై గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒత్తిడి తేలేకపోయింది. టీఆర్‌ఎస్ పార్టీని బీఆర్‌ఎస్ గా మార్చి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు కేసీఆర్ చేసిన ఎత్తుగడలు విఫలమై అసలుకే ఎసరొచ్చి గద్దె దిగాల్సిన దుస్థితి నెలకొంది. తిన డానికి తిండి లేదు కానీ... మీసాలకు సంపెంగ నూనె అన్న చందంగా కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించారు. దీనికి తోడు ఐటీఆర్ ప్రాజెక్టుకు నిధులు మంజూరు, వరంగల్ విమానాశ్రయం పునరుద్ధరణ, టెక్స్‌టైల్ పార్కుకు సాయం అదించడంలో, మంజూరైన అన్ని జాతీయ రహదారులకు నిధులు విడుదల, నీటి పంకాలు ఇలా అన్ని విషయాల్లోనూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ముండి వైఖరి చూపింది. ఈ క్రమంలోనే కేసీఆర్ బీజేపీ వ్యతిరేక నినాదం లేవనెత్తడం.. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలు తలెత్తడం, లిక్కర్ స్కామ్‌లో కేసీఆర్ కూతురు కవితక్క పేరు వెలుగులోకి రావడం.. పేపర్ లీకులు కావడం... ఇలా అనేక అవకతవకలు, అవినీతి చేసిందనే ఆరోపణలు బీఆర్‌ఎస్ పై రావడంతో రాజకీయాలు శరవేగంగా మారాయి. ఫలితంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023లో బీఆర్‌ఎస్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇక స్వరాష్ట్రంలో రెండు దఫాలు కేసీఆర్ సారధ్యంలో బీఆర్‌ఎస్ పగ్గాలు చేపట్టగా అనూహ్య రీతిలో మూడోసారి కాంగ్రెస్ గెలిచి అధికార పగాలు చేజిక్కించుకుంది. ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలను ఆకర్షించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే పనిలో నిమగ్నమైంది. అయితే రాష్ట్ర విభజన హామీల విషయమై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ప్రధాని మోడీని ఇటీవల కలిసి సమావేశమయ్యారు. విభజన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, తదితర అంశాలపై చర్చించినట్టు తెలిసింది. అయితే దశాబ్ద కాలంపాటు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్... రాష్ట్ర విభజన హామీలు అయిన మహబూబాబాద్ జిల్లా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచింగ్, సాగునీటీ ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకు రావడంలో విఫలమైంది.



ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ఆర్థిక పురోగతి పై చర్చించి నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత ప్రాజెక్టుకు జాతీ యహోదా కల్పించాల్సి ఉంది. ఇందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉంది. గతంలోనూ కేసీఆర్ ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీని కలిసి పునర్విభజన హామీలపై చర్చించి దాదాపు 16 అంశాలు ప్రస్తావించారని సమాచారం. ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాల కోసం, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనకు, ప్రతిపాదిత, పెడింగ్ రైల్వే ప్రాజెక్టు పనుల పూర్తికి నిధులు చెల్లించా లని నివేదించినట్టు సమాచారం. అయినా ఏ ఒక్కటీ సాధించిన పరిస్థితి లేదు. ఇప్పటికైనా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీని కలవడం శుభపరిణామమే. అయితే ఏ మేరకు పునర్విభజన హామీలు అమలయ్యేలా చూస్తారోననే ప్రశ్న తలెత్తుతోంది. గత ప్రభుత్వం మాదిరిగానే మోడీతో చేతులు కలిపి చివరికి చేతులెత్తేస్తే మాత్రం బీఆర్‌ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టడం తథ్యం.

ఉపప్రధానిగా పనిచేసి ప్రధాని అయిన తొలివారు?

దీపిక

డాక్టర్ అలీ సార్,
9494228002
భారత రాజ్యాంగ నిపుణులు



1. ఈ క్రింది వారిలో భారతరత్న అవార్డులను పొందిన ప్రధాన మంత్రులను గుర్తించండి.
ఎ. గుల్జారిలాల్ నందా   బి. రాజీవ్ గాంధీ
సి. చరణ్ సింగ్   డి. లాల్ బహదూర్ శాస్త్రి
1. ఎ, బి, డి   2. ఎ, డి
3. ఎ, బి, సి, డి   4. బి, సి

2. భారత రాజ్యాంగంలో ఏ అధికరణ ప్రధాని మరియు మంత్రి మండలి ప్రభుత్వ పాలనలో రాష్ట్రపతికి సలహా సహకారము అందిస్తే ఆ అంశాన్ని ఏ కోర్టులోను సవాలు చేయరాదని పేర్కొంటుంది.
1. 74(2)   2.75(2)
3.75(1)   4. 74(1)

3. ప్రధాని మరియు మంత్రిమండలి తొలగింపునకు సంబంధించి క్రింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.
ఎ. లోక్‌సభ బడ్జెట్‌ను ఆమోదించినపుడు
బి. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం వీగిపోయినపుడు
సి. లోక్‌సభలో విశ్వాస తీర్మానం వీగిపోయినపుడు
డి. ప్రభుత్వ బిల్లు పార్లమెంట్ లో ఓడిపోయినపుడు
1. ఎ, బి   2. సి, డి
3. ఎ, సి, డి   4. ఎ, బి, సి, డి

4. "భారత ప్రధానమంత్రిని అమెరికా అధ్యక్షునితో పోలిస్తే ప్రధాన మంత్రినే సరైన పోలిక వుంది కాని రాష్ట్రపతి కాదు"అని అభివర్ణించినవారు?
1. ఐవర్ జెన్నింగ్స్   2. రామ్‌సేమ్యూర్
3. లార్డ్‌మార్లే   4. బిఆర్ అంబేద్కర్

5. కేంద్రంలో మంత్రిమండలి సంఖ్య ప్రధానమంత్రితో కలిపి లోక్‌సభ సభ్యుల మొత్తం సంఖ్యలో ఎంత శాతం మించరాదు.
1. 10%   2. 20%   3. 12%   4. 15%

6. క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి.
1. రాష్ట్రపతి ప్రధాని మరియు మంత్రి మండలి చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయిస్తారు- ఆర్టికల్ 75(4)
2. ప్రధాని & మంత్రిమండలి వ్యక్తిగతంగా రాష్ట్రపతికి బాధ్యత వహిస్తారు- 75(1A)
3. ప్రధాని మరియు మంత్రి మండలి సమిష్టిగా లోక్‌సభకు బాధ్యత వహిస్తారు-ఆర్టికల్ 75(3)   4. పైవన్నీ

7. క్యాబినెట్ అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో చేర్చారు?
1. 42వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 44వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 52వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 32వ రాజ్యాంగ సవరణ చట్టం

8. ప్రధానమంత్రి అధికార రీత్యా క్రింది ఏ సంస్థలకు అధ్యక్షులుగా ఉంటారు?
ఎ. రాష్ట్ర నైపుణ్యత అభివృద్ధి మండలి
బి. మానవ హక్కుల కమిషన్
సి. జాతీయ సమగ్రత మండలి
డి. జాతీయ భద్రత మండలి
1. ఎ, బి   2. ఎ, సి, డి
3. బి, సి, డి   4. సి, డి

9. కేంద్రమంత్రిగా పనిచేసి ప్రధానమంత్రి అయినవారు?
1. నెహ్రూ   2. ఇందిరాగాంధీ
3. రాజీవ్ గాంధీ   4. లాల్‌బహదూర్ శాస్త్రి

10. రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాని పదవిని చేపట్టినవారు తొలివారు ఇందిరాగాంధీ కాగా రెండవ వారు ఎవరు?
1. వాజ్‌పేయి   2. చరణ్‌సింగ్
3. హెచ్.డి. దేవేగౌడ   3. రాజీవ్ గాంధీ

11. జతపరుచుము
ఎ. లాల్ బహదూర్ శాస్త్రి   i) భికారీ హఠావో
బి. రాజీవ్ గాంధీ   ii) జైజవాన్-జైకిసాన్
సి. అటల్‌బిహారీ వాజ్‌పేయి   iii) గరీబీ హఠావో
డి. ఇందిరాగాంధీ   iv) జైజవాన్-జైకిసాన్-జై విజ్ఞాన్
1. a-i, b-ii, c-iv, d-iii   2. a-i, b-i, c-iii, d-iv
3. a-ii, b-iii, c-i, d-iv   4. a-ii, b-i, c-iv, d-iii

12. క్రింది వారిలో ఉత్తమ పార్లమెంటీరియన్ అవార్డు పొందిన ప్రధానులను గుర్తించండి.
ఎ. దేవెగౌడ   బి. చరణ్ సింగ్
సి. వాజ్‌పేయి   డి. చంద్రశేఖర్
1.ఎ,బి   2. సి,డి
3. డి మాత్రమే   4. బి,సి

13. ప్రధాని సూర్యుడు, మంత్రులందరూ అతని చుట్టూ పరిభ్రమించే గ్రహాలలాంటివారు అని అభివర్ణించినవారు?
1. రామ్ సెమ్యూర్   2. జె.లాస్కి
3. లార్డ్‌మార్లే   4. ఐవర్‌జెన్నింగ్స్

14. క్రింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.



ఎ. భారత రాజ్యాంగంలో మంత్రి మండలి వర్గీకరణ గురించి పేర్కొనలేదు.
బి. ఉపప్రధాని పదవి గురించి ఆర్టికల్ 75లో పేర్కొనబడింది
1. ఎ, బి   2. ఎ మాత్రమే
3. బి మాత్రమే   4. ఏదీకాదు

15. నెహ్రూ ప్రభుత్వం మంత్రిమండలి వర్గీకరణ కోసం ఎవరి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది.
1. పట్టాభి సీతారామయ్య   2. గోపాల స్వామి అయ్యంగార్
3. టి.టి. కృష్ణమాచారి   4. అనంతశయనం అయ్యంగార్

16. ఏ ప్రకరణ ప్రకారం కేంద్రమంత్రిమండలి సభ్యులకు శాఖల కేటాయింపు అనేది ప్రధానమంత్రి సలహా మేరకు రాష్ట్రపతి కేటాయిస్తారు?
1. 77(2)   2. 77(3)   3. 78(1)   4. 77(1)

17. మంత్రి మండలి సలహాకు అనుగుణంగానే రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించాలని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది.
1. షంషేర్ సింగ్ ఎం పంజాబ్   2. రావ్ ఎం ఇందిరా
3. రామ్ జవాయ్ ఎం పంజాబ్   4. పై అన్నీ

18. మంత్రి మండలి గరిష్ఠ సభ్యుల సంఖ్య 15 శాతం అనేది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో చేర్చారు.
1. 42వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 91వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 44వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 95వ రాజ్యాంగ సవరణ చట్టం

19. పరిపాలన సంస్కరణల సంఘం సిఫార్సుల మేరకు మొత్తం మంత్రిమండలి సభ్యుల సంఖ్య లోక్‌సభ సభ్యుల సంఖ్యలో ఎంతకు మించరాదు?
1. 10%   2. 15%   3. 20%   4. 12%

20. ప్రధానమంత్రి తన అధికార నిర్వహణ ప్రక్రియలో వారి సమీప బంధువులు, కుటుంబ సభ్యులు కొంత ప్రభావాన్ని చూపుతారు. ఆ వ్యక్తుల సమూహాన్నే ఈవిధంగా పిలుస్తారు?
1. అంతరంగిక క్యాబినెట్   2. షాడో క్యాబినెట్
3. కిచెన్ క్యాబినెట్   4. సూపర్ క్యాబినెట్

21. "ప్రధాని ప్రభుత్వమనే ఓడ చక్రాన్ని తిప్పే సారంగు లాంటివాడు"అని అభివర్ణించినవారు.
1. పీటర్ జి. రిచర్డ్స్   2. వెర్నార్ హార్‌కోర్ట్
3. రామ్ సేమ్యూర్   4. హెరాల్డ్ జె.లాస్కి

22. ఆపరేషన్ బ్లూస్టార్ నిర్వహించిన ప్రధాని?
1. చరణ్‌సింగ్   2. మొరార్జీ దేశాయ్
3. రాజీవ్ గాంధీ   4. ఇందిరాగాంధీ

23. ఉపప్రధానిగా పనిచేసి ప్రధాని అయిన తొలివారు?
1. చంద్రశేఖర్   2. చరణ్ సింగ్
3. గుల్జారిలాల్ నందా   4. మొరార్జీ దేశాయ్

24. విశ్వాస తీర్మానంలో ఓటమి చెందిన తొలి ప్రధానమంత్రి?
1. చంద్రశేఖర్   2. దేవేగౌడ
3. వి.పి.సింగ్   4.పి.వి. నరసంహారావు

25. జతపరుచుము

ప్రధాని	సమాధుల పేర్లు
a. చంద్రశేఖర్	i. అభయ్‌ఘాట్
b. మొరార్జీ దేశాయ్	ii. కిసాన్ ఘాట్
c. చరణ్‌సింగ్	iii. శాంతి వన్
d. నెహ్రూ	iv. స్మృతి స్థల్

1. a-i, b-ii, c-iii, d-iv   2. a-iv, b-i, c-ii, d-iii
3. a-ii, b-i, c-iv, d-iii   4. a-iv, b-ii, c-i, d-iii

26. ఈ క్రింది వారిలో ముఖ్యమంత్రులుగా పనిచేసి ప్రధానమంత్రులైన వారిని గుర్తించండి.
ఎ. చరణ్‌సింగ్   బి. చంద్రశేఖర్
సి. దేవెగౌడ   డి. ఎ.బి. వాజ్ పేయి
1. ఎ, డి   2. ఎ, సి, డి
3, ఎ, సి   4. బి, సి, డి

27. ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏ లోక్‌సభకు ఎన్నికయ్యారు.
1. అస్సాం   2. గుజరాత్
3. వారణాసి   4.బలరాంపూర్

28. జతపరుచుము.
a. బాలల హక్కు చట్టం   i. 2007
b. లోక్‌పాల్ వ్యవస్థ ఏర్పాటు   ii. 2009
c. వృద్ధుల రక్షణా చట్టం   iii.2013
d. పూంచీ కమీషన్   iv. 2005
1.a-iii, b-ii, c-i, d-iv   2. a-iv, b-iii, c-ii, d-i
3. a-iv, b-iii, c-i, d-ii   4. a-i, b-ii, c-iii, d-iv

29. అత్యధిక ప్రధానమంత్రులను అందించిన రాష్ట్రం ఏది?
1. బీహార్   2. ఉత్తరప్రదేశ్
3. గుజరాత్   4. మహారాష్ట్ర

30. "బోన్సి బాబా"గా పేరు పొందిన ప్రధానమంత్రి.
1. చరణ్ సింగ్   2. వి.పి. సింగ్
3. చంద్రశేఖర్   3. దేవెగౌడా

31. అతి తక్కువ రోజులు ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించినవారు?
1. లాల్ బహదూర్ శాస్త్రి   2. చంద్రశేఖర్
3. పి.వి. నరసింహరావు   4. చరణ్‌సింగ్

32. అంతరాష్ట్ర మండలి ఏ ప్రధానమంత్రి కాలంలో ఏర్పాటు చేశారు?
1. పి.వి. నరసింహరావు   2. రాజీవ్ గాంధీ
3.వి.పి. సింగ్   4. చంద్రశేఖర్

33. "ప్రధాని అనే అక్షాంశము చుట్టు మొత్తం ప్రభుత్వం పరిభ్రమిస్తుంది" అని అభివర్ణించినవారు?
1. జి.ఎస్. దగ్దేల్   2. హెరాల్డ్ జె.లాస్కి
3. వెర్నార్ హార్ కోర్ట్   4. లార్డ్ మార్లే

34. ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన మొదటి ప్రధాని?
1. వాజ్‌పేయి   2. పి.వి. నరసింహారావు
3. అబ్దుల్ కలాం   4. వి.పి. సింగ్

35. దేశ్ బచావో-దేశ్ బనావో అనే నినాదాన్ని ఇచ్చినది?
1. అటల్ బిహారీ వాజ్ పేయి   2. పి.వి. నరసింహారావు
3. దేవెగౌడ   4. మొరార్జీదేశాయ్

36. పార్లమెంట్ సమావేశాలకు ఒక్కసారి కూడా హాజరవ్వని ప్రధాని?
1. చరణ్‌సింగ్   2. ఐకె గుజ్రాల్
3. చంద్రశేఖర్   4. దేవెగౌడ

సమాధానాలు

1.1	2.1	3.2	4.4	5.4
6.2	7.2	8.4	9.4	10.3
11.4	12.2	13.4	14.2	15.2
16.2	17.4	18.2	19.1	20.3
21.3	22.4	23.4	24.3	25.2
26.3	27.3	28.2	29.2	30.3
31.4	32.3	33.2	34.1	35.2
36.1				